**విలేకరులు కావలెను**

కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం: 97003 70499

సీనియర్ జర్నలిస్ట్, ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు



# విజయ సారథి

RNI / APTEL/2015/64956

తెలుగు దినపత్రిక



**టీవీ రిపోర్టర్లు కావలెను**

A.P VISION TV

రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్న వారు వెంటనే సం॥ సెల్ నెం: 97003 70499

యండి. పి.వెంకటేశ్వర్లు



చీఫ్ఎడిటర్ : పేరపోగు వెంకటేశ్వర్లు  శనివారం  27-09-2025  సంపుటి : 11  సంచిక : 228  పేజీలు : 8  వెల : రూ 3-00

కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.


# కార్గో రవాణాలో గుజరాత్ తర్వాత మనమే


**నాలుగు కొత్త పోర్టుల వల్ల కార్గో రవాణా పెరుగుతుంది**
**నాణ్యమైన లాజిస్టిక్స్ ఏపీకి వచ్చేలా ప్రణాళికలు**
**లాజిస్టిక్స్‌లో ప్రస్తుతం 3లక్షల మంది పని**
**వైకాపా హయాంలో దెబ్బతిన్న రాష్ట్రం ఇమేజ్**
**త్వరలోనే ఐటీ హబ్‌గా విశాఖపట్టణం**
**అసెంబ్లీలో సిఎం చంద్రబాబునాయుడు**

అమరావతి,సెప్టెంబర్26: కార్గో రవాణాలో గుజరాత్ తర్వాత మనమే ఉన్నాం అని సిఎం చంద్రబాబు అన్నారు. కొత్తగా వచ్చే నాలుగు పోర్టుల వల్ల కార్గో రవాణా పెరుగుతుందన్నారు. పోర్టుల నిర్మాణంలో టార్గెట్‌లు పెట్టుకుని పనిచేస్తున్నాం. ఫిషింగ్ హార్బర్లు, ఫిష్ ల్యాండింగ్ సెంటర్లు కూడా వస్తున్నాయి. రవాణాకు ఇన్‌లాండ్ మార్గాలు ఉపయోగించుకుంటాయి. ప్రపంచంలో నాణ్యమైన లాజిస్టిక్స్ ఏపీకి వచ్చేలా ప్రణాళికలు రూపొందిస్తున్నాం. లాజిస్టిక్స్‌లో ప్రస్తుతం 3లక్షల మంది పనిచేస్తున్నారు. ఆ రంగంలో యువతకు నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ ఇస్తాం అని వివరించారు. లాజిస్టిక్స్, పరిశ్రమలు, ఉపాధి, ఉద్యోగ అవకాశాల అంశంపై ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రసంగించారు. వైకాపా పాలనలో పరిశ్రమల యజమానులను బెదిరించి పంపించేశారు. దాంతో పెట్టుబడి దారులకు మన రాష్ట్రంపై నమ్మకం పోయింది. వైకాపా హయాంలో రాష్ట్రం ఇమేజ్‌ను బాగా దెబ్బతీశారు. పెట్టుబడిదారుల్లో నమ్మకం కలిగించేందుకు అనేక చర్యలు చేపట్టాం. అన్ని రకాలుగా అండగా ఉంటామని పెట్టుబడి దారులకు నమ్మకం కల్పించాం. త్వరలోనే విశాఖ ఐటీ హబ్‌గా మారుతుంది. విశాఖకు గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్, యాక్సంచర్ వస్తున్నాయి. 2026 ఆగస్టు నాటికి భోగాపురం ఎయిర్‌పోర్టు నిర్మాణం పూర్తి చేస్తాం. డిమాండ్ మేరకు టెర్మినళ్లు, రన్‌వేలు విస్తరిస్తాం. దసరా ఉత్సవాల్లో కోల్‌కతా, మైసూర్ సరసన విజయవాడను చేర్చాం అని చంద్రబాబు వివరించారు. వస్తు రవాణా, ప్రయాణికుల రవాణా లాంటి మాధ్యమాలను మరింత అభివృద్ధి చేయాల్సి ఉందని తెలిపారు. పోర్టులు, ఎయిర్ పోర్టులు, రహదారి మార్గాలు, రైల్వే ఇలా వేర్వేరు రంగాలను విస్తృతం చేయాలని సూచించారు. భారత్‌లో లాజిస్టిక్స్ వ్యయం రూ.24.01 లక్షల కోట్లుగా ఉందని చెప్పుకొచ్చారు. జీడీపీలో లాజిస్టిక్స్ వాటా 7.97 శాతంగా ఉందని వివరించారు. రవాణా రంగంలో రోడ్ల ద్వారా జరిగే రవాణా 41 శాతం మేర వాటా కలిగి ఉందని తెలిపారు. లాజిస్టిక్స్‌కు అయ్యే వ్యయాన్ని తగ్గించగలిగితే ఉత్పత్తి వ్యయమూ తగ్గుతుందని వెల్లడించారు. ఇది ఉత్పత్తిదారులు, వినియోగదారులతోపాటు- అందరికీ ప్రయోజనం చేకూరుస్తుందని పేర్కొన్నారు. లాజిస్టిక్స్ మేనేజ్‌మెంట్ ఎకో సిస్టమ్‌లో రైలు, రోడ్డు, జల రవాణాతోపాటు- పైప్‌లైన్ మార్గం కూడా కీలకంగా మారిందని చెప్పుకొచ్చారు. పైప్‌లైన్ ద్వారా గ్యాస్, నీరు, స్లర్రీ లాంటివి రవాణా చేసేందుకు ఆస్కారం ఉందని వెల్లడించారు. మల్టీమోడల్ ట్రాన్స్‌పోర్టు సిస్టమ్ ద్వారా హైయ్యర్ కార్గో రవాణా చేస్తే వ్యయం తక్కువ అవుతుందని వివరించారు. ఏపీకి ప్రస్తుతం డ్రై పోర్టుల ప్రాజెక్టులు పెద్దఎత్తున వస్తున్నాయని పేర్కొన్నారు. లాజిస్టిక్స్ ఎకో సిస్టమ్ లో మౌలిక సదుపాయాలే ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని ఉద్ఘాటించారు. దీని కోసం ఓ బ్లూ ప్రింట్ తయారు చేసి వ్యయం తగ్గించటమే లక్ష్యంగా పనిచేస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు. భారతదేశ లాజిస్టిక్స్ కాస్ట్ రూ.24 లక్షల కోట్లు-. పాత్ హోల్స్ ఫ్రీ రోడ్లు చేయడానికి అన్ని ప్రయత్నాలు చేశాం. ఇంకా చాలా చేయాల్సి ఉంది. డబ్బులు ఎంతైనా ఫర్వాలేదు.. అయితే పాత్ హోల్ ఉంటే వదిలిపెట్టనని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిని ఆదేశించాను. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో బ్లాక్ సాయిల్ అవ్వడంతో వెంటనే రోడ్లు దెబ్బతింటున్నాయి. రాయలసీమలో ఆ ఇబ్బంది ఉండదు. మొదట్లో గుంతల మూలంగా కోల్‌కత్తా నుంచి చెన్నైకి వెళ్లాలంటే నాలుగైదు రోజులు పట్టేది. అప్పటి ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పాయితో మాట్లాడి స్వర్ణ చతుర్భుజికి శ్రీకారం చుట్టాం. రోడ్లు నాగరికతకు చిహ్నం. 4,739 కిలోమీటర్లు జాతీయ రహదారులు ఏపీలో ఉన్నాయి. వెయ్యి స్కేర్ కిలోమీటర్లకు 53 కిలోమీటర్ల మేర జాతీయ రహదారులు ఉన్నాయి. ఇప్పుడున్నవి కాకుండా రెండు లైన్లు, నాలుగు రైల్వే లైన్లు చేస్తామని కేంద్ర ప్రభుత్వం చెప్పింది. అలాగే హైస్పీడ్ రైల్వే కారిడార్‌కూ కేంద్రం అంగీకరించింది' అని సీఎం చంద్రబాబు గుర్తుచేశారు. హైదరాబాద్- బెంగళూరు కారిడార్, హైదరాబాద్- చెన్నై కారిడార్ నాలుగు లైన్ల రైల్వే లైన్లు రాబోతున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే విశాఖపట్నంలో రైల్వేజోన్‌ను ఏర్పాటు- చేశాం. ఆంధ్రప్రదేశ్ నుంచి హైస్పీడ్ రైళ్లు కూడా వెళ్లనున్నాయి. 1053 కిలోమీటర్ల సముద్రతీర ప్రాంతం ఏపీకి ఉంది. గుజరాత్ తర్వాత 320 మిలియన్ టన్నుల కెపాసిటీ-తో మనం హ్యాండిల్ చేయొచ్చు. అయితే 12 మిలియన్ టన్నులను మాత్రమే..



ఇప్పుడు హ్యాండిల్ చేయగలిగే రెండో స్థానంలో ఏపీ ఉంది. రామాయపట్నం ఏప్రిల్ 26వ తేదీకి, మచిలీపట్నం డిసెంబర్ 26వ తేదీకి పూర్తిచేయాలని టార్గెట్‌గా పెట్టుకున్నాం. ఫిషింగ్ హార్బర్‌లు అన్ని పూర్తయితే మత్స్యకారులకు ఉపాధి లభిస్తోందన్నారు. అమరావతి నుంచి కృష్ణా నదిలో ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ కనెక్ట్ చేశాం. ఏపీలో ఆరు ఎయిర్‌పోర్టుల ఆపరేషన్ జరుగుతున్నాయి.. ఇంకొక్కటి విశాఖపట్నం ఎయిర్ పోర్టు నడుస్తోంది. విశాఖపట్నంలో రానున్న ఆగస్టు కల్లా మరో ఎయిర్ పోర్టు ఆపరేషన్‌కు వస్తుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్యాసింజర్ ట్రాఫిక్ పెరిగిందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## మళ్లీ భారీ వర్షాలు.. పోర్టుల్లో ప్రమాద హెచ్చరికలు జారీ



విశాఖపట్నం, సెప్టెంబర్ 26: వాయవ్య, మధ్య బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం కొనసాగుతోందని వాతావరణ కేంద్రం ఇవాళ (శుక్రవారం) వెల్లడించింది. ఇది పశ్చిమ దిశగా కదులుతూ బలపడి మరికొన్ని గంటల్లో పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా మారే అవకాశం ఉందని తెలిపింది. అనంతరం పశ్చిమ దిశగా కదులుతూ శనివారానికి దక్షిణ ఒడిశా, ఉత్తరాంధ్ర మధ్య తీరాన్ని తాకే అవకాశం ఉందని స్పష్టం చేసింది. దీని ప్రభావంతో రాగల ఐదు రోజులపాటు ఏపీలో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురుస్తాయని వివరించింది. అయితే రానున్న 24 గంటలలో మాత్రం కోస్తా జిల్లాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తాయని చెప్పింది.ఇక ఈరోజు.. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖ, అనకాపల్లి, ఏలూరు, ఎన్టీఆర్, ప్రకాశం జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది వాతావరణ శాఖ.అలాగే కాకినాడ, పశ్చిమగోదావరి, కోనసీమ, కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప జిల్లాలకు ఎల్లో అలర్ట్ ఇచ్చింది.శనివారం నాడు శ్రీకాకుళం, పార్వతీపురం, అల్లూరి, ఏలూరు, పశ్చిమగోదావరి, ఎన్టీఆర్, పల్నాడు, ప్రకాశం, నంద్యాల, కర్నూలు, అనంతపురం జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసినట్లు తెలిపింది.

## మహిళల అకౌంట్లలోకి రూ.7,500 కోట్లు..

**ముఖ్యమంత్రి మహిళా యోజన షురూ**



న్యూఢిల్లీ: అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధమవుతున్న బిహార్ లో ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన పథకాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం నాడు ప్రారంభించారు. ఈ పథకం కింద ఒక్కో మహిళకు రూ.10,000 చొప్పున రూ.7,500 కోట్ల మొత్తాన్ని వాళ్ల ఖాతాలోని నేరుగా బదిలీ చేశారు. బిహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్, ఇతర మంత్రుల సమక్షంలో వర్చువల్ తరహాలో న్యూఢిల్లీ నుంచి మోదీ ఈ పథకాన్ని ప్రారంభించారు.'నవరాత్రి ఉత్సవాల తరుణంలో బిహార్ మహిళల సంతోషంలో భాగస్వామ్యం అవుతున్నా. లక్షలాది మంది మహిళల ఆశీస్సులే మాకు కొండంత బలం. వారికి నా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నా' అని మోదీ వర్చువల్ మీట్‌లో పేర్కొన్నారు. ఈరోజు ముఖ్యమంత్రి మహిళా యోజన పథకాన్ని ప్రారంభమిస్తున్నామని, ఈ పథకంలో ఇంతవరకూ 75 లక్షల మంది మహిళలు చేరారని, వీరందరికీ రూ.10,000 చొప్పున వారివారి అకౌంట్లలో జమ చేశామని చెప్పారు.ముఖ్యమంత్రి నితీష్ కుమార్ మాట్లాడుతూ.. మహిళలకు ఎంతో చేశామని, ప్రధాని సైతం మహిళల అభివృద్ధి కోసం పనిచేస్తున్నారని చెప్పుకొచ్చారు. గత ప్రభుత్వం ఎన్నడూ మహిళలను పట్టించుకోలేదన్నారు. లాలూను తొలగించినప్పుడు ఆయన తన భార్యను ముఖ్యమంత్రిని చేశారని, తన కుటుంబం గురించే లాలూ ఆలోచన చేశారని మండిపడ్డారు. తాము అలా కాదని, బిహార్ అభివృద్ధికి కృతనిశ్చయంతో ఉన్నామని తెలిపారు.బిహార్‌లోని అధికార ఎన్డీయే ప్రభుత్వం చొరవతో ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన పథకం ప్రారంభమైంది. స్వయం ఉపాధి అవకాశాలను కల్పించేందుకు ఈ పథకాన్ని ఉద్దేశించారు. ఈ పథకం కింద ప్రతి ఇంటిలోని ఒక మహిళకు జీవనోపాధి కల్పనకు ఆర్థికసాయం అందిస్తారు. తొలి విడతగా రూ.10,000, ఆ తర్వాత దశల వారిగా రూ.2లక్షల వరకూ ఆర్థిక సాయం అందిస్తారు.

## సుప్రీంకోర్టు కీలక తీర్పు..

**ఓటుకు నోటు కేసులో మత్తయ్యకు ఊరట..**

న్యూఢిల్లీ: ఓటుకు నోటు కేసు వ్యవహారంలో జరూసలేం మత్తయ్యకు ఊరట లభించింది. రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ని సుప్రీంకోర్టు కొట్టిపారేసింది. జరూసలేం మత్తయ్యపై దాఖలైన ఎఫ్‌ఐఆర్‌ను తెలంగాణ హైకోర్టు గతంలో క్వాష్ చేసింది. ఈ నేపథ్యంలోనే తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. హైకోర్టు ఉత్తర్వులను సుప్రీంకోర్టులో సవాలు చేసింది. ఈ కేసుపై విచారణ జరిపిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం హైకోర్టు నిర్ణయాన్ని సమర్ధించింది. బీఆర్ఎస్ ప్రభుత్వ పిటిషన్‌ను కొట్టిపారేసింది.ఓటుకు నోటు కేసుకు సంబంధించి జరూసలేం మత్తయ్యపై 2016లో ఎఫ్ఐఆర్ నమోదు అయింది.



ఈ ఎఫ్ఐఆర్‌ను హైకోర్టు కొట్టివేసింది. హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ ఏసీబీ 2016 జులై 6వ తేదీన సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌పై జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం సోమవారం విచారణ జరిపింది. తెలంగాణ ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది మేనకా గురుస్వామి వాదనలు వినిపించారు. ఈ కేసులో ఏ2గా ఉన్న సెబాస్టియన్, ఏ4 మత్తయ్యలు దాదాపుగా ఇరవై సార్లు ఫోన్లలో సంభాషించుకున్నారని కోర్టుకు తెలిపారు.దానిపై దర్యాప్తు జరగాల్సిన అవసరం ఏంతైనా ఉందని అన్నారు. మత్తయ్యను విచారించాల్సిన అవసరాన్ని పరిగణనలోకి తీసుకోకుండా హైకోర్టు కేసును కొట్టివేసిందని చెప్పారు. ఈ వాదనను మత్తయ్య తరపు న్యాయవాది ఖండించారు. ఆయన క్రైం సీన్‌లో లేరని, కేసులో ఇరికించారని చెప్పారు.

## జిఎస్టీ సంస్కరణలతో 8వేలకోట్ల లబ్ది

**శాసనసభలో బిల్లుకు ఆమోదం**

**పలు బిల్లులకు సభ ఆమోదముద్ర**




అమరావతి,సెప్టెంబర్26 నూతనంగా చేపట్టిన జీఎస్టీ సంస్కరణల ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రజలకు రూ.8 వేల కోట్ల లబ్ధి చేకూరనుందని ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. జీఎస్టీ లబ్ధిపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రచార కార్యక్రమం చేపట్టినట్లు- వివరించారు. జీఎస్టీ సవరణ బిల్లును ఆయన శాసనసభలో ప్రవేశపెట్టగా ఆమోదం పొందింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. జీఎస్టీ వంటి విప్లవాత్మక మార్పు ప్రపంచంలోనే ఎక్కడా జరగలేదని తెలిపారు. ఈ ఘనత ప్రధాని నరేంద్ర మోదీకి దక్కుతుందని పేర్కొన్నారు. శాసనసభలో ఆమోదం పొందిన 7 బిల్లులకు మండలి ఆమోదముద్ర వేసింది. సంబంధిత శాఖల మంత్రులు సభలో బిల్లులను ప్రవేశపెట్టి వాటిని ఆమోదించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆక్వాకల్చర్ డెవలప్‌మెంట్ అథారిటీ- సవరణ బిల్లు 2025కు శాసన మండలి ఆమోదం తెలిపింది. ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయం సవరణ బిల్లు 2025, ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనాల సవరణ బిల్లు-2025కు శాసన మండలి ఆమోద ముద్ర వేసింది. ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనాల రెండో సవరణ బిల్లు-2025, ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనాల మూడో సవరణ 2025కు శాసన మండలి ఏకగ్రీవంగా ఆమోద ముద్ర వేసింది.పల్నాడు జిల్లా గుండ్లపల్లికి చెందిన తెదేపా కార్యకర్త తోట చంద్రయ్యను అత్యంత దారుణంగా హత్య చేశారు.

## అనంత వర్సిటీలో అక్రమాలపై కమిటీ

**ఆంధ్రా వర్సిటీ విషయంలో ఆందోళన సరికాదా**

**అసెంబ్లీలో మంత్రి లోకేశ్ వెల్లడి**

అమరావతి,సెప్టెంబర్26: అనంతపురం శ్రీకృష్ణ దేవరాయ యూనివర్సిటీలో 2019-24 నడుమ జరిగిన అక్రమాలపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ శాసనసభలో తెలిపారు. కంప్యూటర్ల కొనుగోలులో దుర్వినియోగం, యూనివర్సిటీ- వాహనాలను వ్యక్తిగత అవసరాలకు వినియోగించడం, నిబంధనలకు విరుద్ధంగా పదోన్నతులు, నియామకాలు, రిక్రూట్‌మెంట్‌లో రూల్స్ ఆఫ్ రిజర్వేషన్ పాటించకపోవడంపై కమిటీ వేస్తామన్నారు. వంద రోజుల్లో నివేదిక తెప్పించి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. ప్రశ్నోత్తరాల సమయంలో శాసనసభ్యులు ఎంఎస్ రాజు, పల్లె సింధూర రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి లోకేశ్ సమాధానమిస్తూ... పారదర్శకంగా విశ్వవిద్యాలయాలు నడిపించాలనే లక్ష్యంతో ప్రజాప్రభుత్వం ఉందని తెలిపారు. గురువారం ఆంధ్రా యూనివర్సిటీలో ఒక విద్యార్థి ఫిట్స్‌తో చనిపోయారని.. దీనిపై కొన్ని విద్యార్థి సంఘాలు ఆందోళన చేయడం సరికాదన్నారు. ప్రభుత్వపరంగా ఎలాంటి తప్పు లేకపోయినా రాజకీయాలు చేయడం సరికాదని చెప్పారు. రాజకీయాలకు అతీతంగా పారదర్శకంగా యూనివర్సిటీ వీసీలను నియమిస్తున్నట్లు- తెలిపారు. ఆంధ్రా యూనివర్సిటీని టాప్ -100 వర్సిటీల్లో ఒకటిగా తీర్చిదిద్దే బాధ్యతను ముఖ్యమంత్రి తనకు అప్పగించారని పేర్కొన్నారు. కొంతమంది వారి స్వార్థం కోసం కావాలని విశ్వవిద్యాలయాల్లో గొడవలు సృష్టించడం బాధాకరమన్నారు.రాష్ట్రంలో భవనాలు లేని పాలిటెక్నిక్ కళాశాలలకు నూతన భవనాల నిర్మాణానికి చర్యలు తీసుకున్నట్లు- మంత్రి నారా లోకేశ్ శాసనసభలో తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రెండు



కళాశాలల భవన నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని చెప్పారు. చోడవరం, పొన్నూరు, బేతంచర్ల, మైదుకూరు, గుంతకల్లు కాలేజీలకు భూములు కేటాయించామని.. మచిలీపట్నం, కేఆర్ పురం, అనపర్తిలో త్వరలో కేటాయిస్తామని వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ఎంపీ లాడ్స్, సీఎస్ఆర్ నిధులను అనుసంధానించి సొంత భవనాల నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు. పాలిటెక్నిక్‌లలో అడ్మిషన్లు 70శాతంగా ఉన్నాయన్నారు. కన్వెన్షనల్ కోర్సులకు ఎవరూ రావడం లేదని..వాటిని రీడిజైన్ చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

# సంపాదకీయం

శనివారం 27-09-2025

## ఇజ్జత్ తీసుకుంటున్న ట్రంప్

2024లో జరిగిన అమెరికా అధ్యక్ష ఎన్నికల తర్వాత డొనాల్డ్ ట్రంప్ మరోసారి అధ్యక్షుడిగా ఎన్నికయ్యాడు. దీంతో అమెరికన్ల పరిస్థితి పెనం పైనుంచి పొయ్యిలో పడినట్లయింది. పాలన పిచ్చోడి చేతిలోకి చేరింది. ఎప్పుడు ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటాడో తెలియడం లేదు. అమెరికా ఫస్ట్ అంటూ వారికి మేలు కన్నా కీడే ఎక్కువ చేస్తున్నాడు. అమెరికన్ల ఉద్యగాలు భారతీయులు కొట్టేస్తున్నారన్న అక్కసుతో మొదట భారతీయులను ఉద్యోగాల్లోకి తీసుకోవద్దని కంపెనీలకు హుకూం జారీ చేశారు. తాజాగా హెచ్?1బీ వీసాల చార్జీలు లక్ష డాలర్లకు పెంచాడు. మరుసటి రోజే ఈ రూల్ కొత్తవారికే అని సవరించాడు. తాజాగా హెచ్?1బీ లాటరీ విధానంలోనూ మార్పు చేయడానికి సన్నాహాలు చేస్తున్నాడు. ఈ కొత్త ప్రతిపాదనలు ఉన్నత నైపుణ్యం ఉన్న విదేశీ నిపుణుల ఎంపికకు ప్రాధాన్యం ఇవ్వడంతోపాటు, స్థానిక అమెరికన్ ఉద్యోగులకు మెరుగైన అవకాశాలు కల్పించే లక్ష్యంతో రూపొందుతున్నాయి. ఈ సంస్కరణలు లాటరీ విధానాన్ని సమూలంగా మార్చడం, వేతన స్థాయి ఆధారంగా దరఖాస్తులను వర్గీకరించడం వంటి కీలక అంశాలను కలిగి ఉన్నాయి.డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ (డీహెచ్ఎస్) ప్రస్తుత లాటరీ విధానాన్ని తొలగించి, ఉన్నత నైపుణ్యం గల విదేశీ నిపుణులను ఆకర్షించేందుకు కొత్త విధానాన్ని ప్రవేశపెట్టాలని యోచిస్తోంది. ఈ కొత్త విధానం కింద దరఖాస్తుదారుల వేతన స్థాయిని ఆధారంగా చేసుకుని నాలుగు వర్గాలుగా (లెవల్?1 నుంచి లెవల్4) విభజించి, ఉన్నత వేతనం పొందే అభ్యర్థులకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు. ఈ చర్య ద్వారా అమెరికన్ ఉద్యోగులకు పోటీని తగ్గించి, అధిక నైపుణ్యం గల విదేశీయులను మాత్రమే ఆకర్షించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.కొత్త నిబంధనలు 2026 ఆర్థిక సంవత్సరం నుంచి అమల్లోకి వస్తే, హెచ్?1బీ ఉద్యోగులకు చెల్లించే వేతన వ్యయాలు గణనీయంగా పెరుగుతాయని డీహెచ్ఎస్ అంచనా వేసింది. 2026లో ఈ వ్యయం 502 మిలియన్ డాలర్లకు చేరుతుందని, ఆ తర్వాత 2027లో 1 బిలియన్ డాలర్లు, 2028లో 1.5 బిలియన్ డాలర్లు, 2029లో 2 బిలియన్ డాలర్లకు పెరిగే అవకాశం ఉందని అంచనా వేసింది. ఈ పెరుగుదల అమెరికా ఆర్థిక వ్యవస్థపై, ముఖ్యంగా టెక్నాలజీ, ఇంజనీరింగ్ రంగాలపై గణనీయమైన ప్రభావం చూపనుంది.ఈ సంస్కరణలను 2026 నుంచి అమలు చేయడానికి ప్రణాళికలు రూపొందుతున్నాయి. అయితే, ఈ మార్పులు అమల్లోకి రావడానికి ముందు ఫెడరల్ రిజిస్ట్రార్ ద్వారా ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరించడం, రాజకీయ, ఆర్థిక సవాళ్లను అధిగమించడం అవసరం. ముఖ్యంగా, ఈ సంస్కరణలు అమెరికన్ కంపెనీలు, విదేశీ నిపుణుల ఆకర్షణపై ఎలాంటి ప్రభావం చూపుతాయనేది కీలక చర్చనీయాంశంగా ఉంది.హెచ్?1బీ వీసా సంస్కరణలు అమెరికా ఆర్థిక వ్యవస్థలో నైపుణ్యం ఆధారిత ఉద్యోగాలను మెరుగుపరచడం, స్థానిక ఉద్యోగులకు ప్రాధాన్యం ఇవ్వడం లక్ష్యంగా కనిపిస్తున్నాయి. అయితే, ఈ మార్పులు అమలు చేయడంలో వేతన వ్యయాల పెరుగుదల, కంపెనీలపై ఆర్థిక భారం, విదేశీ నిపుణుల ఆకర్షణలో సమతుల్యతను కాపాడటం కీలకం. ఈ ప్రతిపాదనలు విజయవంతంగా అమలైతే, అమెరికా శ్రామిక శక్తిలో నైపుణ్యం ఆధారిత మార్పులకు బాటలు వేయవచ్చు. మరో వైపు మెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, సెప్టెంబర్ 19, 2025న హెచ్?1బీ వీసాలకు ఏడాదికి లక్ష డాలర్ల ఫీజు విధించే ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై సంతకం చేశారు. ఇది ముఖ్యంగా టెక్ రంగంలోని భారతీయ ?రఐటీ కంపెనీలపై దెబ్బ తీసింది. అయితే, 24 గంటల్లోనే వైట్ హౌస్ ప్రకటన విడుదల చేసి, ఈ ఫీజు కేవలం కొత్త అప్లికేషన్లకు మాత్రమే వర్తిస్తుందని, ఇప్పటికే ఉన్న వీసాలు లేదా రెన్యూవల్స్‌కు కాదని వివరించింది. తర్వాత ఒక్కసారి చెల్లిస్తే సరిపోతుందని పేర్కొంది. ఈ మార్పు టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) వంటి కంపెనీలు అమెరికాలో ఆధారంగా ఉన్న హెచ్?1బీ ప్రోగ్రామ్‌పై ఆధారపడటం వల్ల వచ్చిందని అంచనా. టీసీఎస్ 2025లో 5 వేలకి పైగా హెచ్?1బీ వీసాలు పొందింది, ఇది అమెరికన్ టెక్ జాయింట్స్‌తో పోటీ పడుతున్నది.ట్రంప్ హెచ్?1బీ వీసా చార్జీల నిర్ణయం తర్వాత, టాటా గ్రూప్‌కు చెందిన ఎయిర్ ఇండియా, 46 బిలియన్ డాలర్ల విలువైన బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్‌ల కొనుగోలు ఒప్పందాన్ని రద్దు చేసింది. ఇది 10 లక్షల మందికి ఉద్యోగాలు సృష్టించేదని అంచనా. రద్దుకు మూడు కారణాలు చూపింది. మొదటిది సేఫ్టీ ? జూన్ 2025లో జరిగిన బోయింగ్ 787 ప్రమాదం (అహ్మదాబాద్‌లో 240 మంది మరణాలు) తర్వాత డ్రైమ్‌లైనర్‌ల సురక్షితతపై సందేహాలు పెరిగాయి. రెండోది క్వాలిటీ ? బోయింగ్‌లో డీఐఈ (డైవర్సిటీ, ఈక్వాలిటీ, ఇంక్లూజన్) పాలసీలు క్వాలిటీని దెబ్బతీస్తున్నాయని టాటా వాదన. మూడోది జియోపాలిటిక్స్ ? ట్రంప్ 50% టారిఫ్‌లు విధించడం, అమెరికా వ్యాపారం భారత్‌కు లాభదాయకం కాదని. ఇది అమెరికాకు పెద్ద దెబ్బ, ఎందుకంటే ఇతర కంపెనీలు కూడా ఇదే కారణాలు చెప్పి ఒప్పందాలు రద్దు చేయవచ్చు.ఇదే సమయంలో అమెరికాలోని అమెజాన్, గూగుల్, ఆపిల్, మైక్రోసాఫ్ట్ వంటి టెక్ దిగ్గజాలు హెచ్?1బీ మార్పుకు వ్యతిరేకంగా స్పందించాయి. అమెజాన్ 10 వేలకుపైగా హెచ్?1బీ వీసాలు పొందిన అగ్రస్థానంలో ఉంది. ఈ కంపెనీలు ఉద్యోగులకు 'సెప్టెంబర్ 21 ముందు అమెరికాకు తిరిగి వచ్చేయండి' అని మెమోలు జారీ చేశాయి, లేకపోతే రీ?ఎంట్రీ డినైల్ అవుతుందని హెచ్చరించాయి. వాటి భారతీయ ఉద్యోగులు దేశం వదిలేసి భారత్‌లోనే జీసీసీ(గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్స్) పెట్టుకుంటామని హానికర పరిణామాలు హెచ్చరించాయి.˙ తప్పలేదు, ఎందుకంటే ఈ కంపెనీలు అమెరికా ఎకానమీకు కీలకంట్రంప్‌లు భారత్‌తో వాణిజ్య సంబంధాలు బలోపేతం చేయాలని ఆహ్వానించినప్పటికీ, పీయూష్ గోయల్‌ను పంపకుండా కేంద్రం అతడినే పంపింది.

# సర్కారు చేతికి మెట్రో...

హైదరాబాద్, సెప్టెంబర్ 26, భారత రాష్ట్ర సమితి కొద్ది రోజులుగా చేస్తున్న ప్రచారమే నిజమైంది. హైదరాబాద్ మెట్రో మొదటి దశ ప్రాజెక్టు నుంచి ఎల్ అండ్ టి సంస్థ తప్పుకుంది. ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించింది. ఎల్ అండ్ టి సంస్థ సిఎండి, ప్రభుత్వ మధ్య అంగీకారం కుదిరింది. తద్వారా మెట్రో మొదటి దశ ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయడానికి రంగం సిద్ధమైంది. ఎల్ అండ్ టి కి ప్రస్తుతం 13 వేల కోట్ల అప్పు ఉంది. ఈ అప్పును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం టేక్ ఓవర్ చేయనుంది. అంతేకాదు ఎల్ అండ్ టి కి తెలంగాణ ప్రభుత్వం ఏకంగా 2,100 కోట్లు నగదు చెల్లించనుంది..హైదరాబాద్ మెట్రో దశను ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో ?22 వేల కోట్లతో నిర్మించారు. మెట్రో నిర్మాణం నేపథ్యంలో ప్రభుత్వం కొన్ని ఆస్తులను ఎల్ అండ్ టి సంస్థకు కేటాయించింది. అయితే మొదటి నుంచి కూడా మెట్రో నిర్వహణ విషయంలో ఎల్ అండ్ టి సంస్థ అసంతృప్తిగా ఉంది. అనుకున్న స్థాయిలో టికెట్ల రేట్లు పెంచడానికి ప్రభుత్వం ఒప్పుకోకపోవడం.. ఇతర ఖర్చులు పెరిగిపోవడంతో ఎల్ అండ్ టీ సంస్థ ప్రారంభం నుంచి కాస్త ఇబ్బందిగానే వ్యవహరించింది. ఇటీవలి కాలంలో మెట్రో రెండో దశను నిర్మించడానికి ప్రభుత్వం నేరుగా ముందుకు రావడంతో ఎల్ అండ్ టీ లో అసహనం మరింత పెరిగిపోయింది. దీంతో మొదటి దశ నుంచి తప్పుకోవడానికి తాము సుముఖంగా ఉన్నట్టు ప్రభుత్వానికి తెలియజేసింది. దీంతో ప్రభుత్వం కూడా ఎల్ అండ్ టీ సంస్థ నిర్ణయానికి అంగీకారం తెలిపింది.ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం కాంగ్రెస్ పార్టీ వర్గాల్లో హర్షాన్ని నింపుతుండగా.. గులాబీ నేతలు మాత్రం మండి పడుతున్నారు. రాజకీయంగా ఈ విమర్శల సంగతి ఎలా ఉన్నప్పటికీ.. మెట్రో ను ప్రభుత్వం శ్రద్ధ చేసుకోవడం పట్ల రకరకాల అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఎందుకంటే మన దేశంలో మెట్రో కొన్ని నగరాలలో మాత్రమే లాభదాయకంగా ఉంది. మిగతా ప్రాంతాలలో నష్టాలలోనే ఉంది. అందువల్లే ప్రభుత్వం దీనిని సొంతం చేసుకోవడం వల్ల రకరకాల అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

. ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం ఆర్థికంగా తీవ్ర ఇబ్బందుల్లో ఉంది. ఇలాంటి స్థితిలో మెట్రోను సొంతం చేసుకోవడం.. ఆ స్థాయిలో డబ్బులు చెల్లించడం సాధ్యమేనా అనే అనుమానాలు కలుగుతున్నాయి. ఎల్ అండ్ టి సంస్థ వల్ల కానప్పుడు.. ప్రభుత్వ మాత్రం ఎలా లాభదాయకంగా మారుతుందనేది చూడాల్సి ఉంది. మరోవైపు ఆస్తుల నిర్వహణ ప్రభుత్వం చేతికి వస్తే పరిస్థితి మారుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఒకవేళ అదే గనుక జరిగితే రేవంత్ తీసుకునే నిర్ణయం గేమ్ చేజర్ అవుతుందని విశ్లేషకులు అంటున్నారు.. ప్రభుత్వం చేతికి మెట్రో వచ్చిన తర్వాత చార్జీలు పెంచుతారా? ఇంకా ఏమైనా అదనపు ఆదాయ మార్గాలు అన్వేషిస్తారా? లేక సొంతం చేసుకున్న ఆస్తులను విక్రయిస్తారా? ఈ ప్రశ్నలకు త్వరలోనే సమాధానం లభించనుంది.. మరోవైపు మెట్రో రెండవ దశకు కేంద్రం అంతగా ఆసక్తి చూపించని స్థితిలో నిధులు లభ్యత ఎలా సాధ్యమనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి.

# ఈడీ చేతికి సృష్టి కేసు

హైదరాబాద్, సెప్టెంబర్ 26, ఆ మధ్య తెలంగాణలో అక్రమ సరోగసి.. చిన్నపిల్లల అమ్మకం.. చిన్నారుల అక్రమ రవాణా వంటి అభియోగాలతో.. హైదరాబాద్ కేంద్రంగా కార్యకలాపాలు సాగించే సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ వార్తల్లో నిలిచిన విషయం తెలిసిందే. ఈ టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ కు సంబంధించి ఇప్పుడు మరొక విషయం వెలుగులోకి వచ్చింది. అది కాస్త ఏకంగా కేంద్ర దర్యాప్తు సంస్థ అధికారులకే దిమ్మతిరిగేలా చేస్తోంది.అక్రమ సరోగసి, చిన్నపిల్లల అక్రమ రవాణా, చిన్నారుల అమ్మకం వంటి అభియోగాలతో సృష్టి టెస్ట్ ట్యూబ్ సెంటర్ పై రకరకాల కేసులు నమోదైన విషయం తెలిసిందే. అయితే ఈ వ్యవహారంలోకి కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ రంగంలోకి దిగింది. దర్యాప్తు బదులు పెట్టింది పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా కీలక విషయాలను బయటపెట్టింది.. సరోగసీ పేరుతో పిల్లల ట్రాఫికింగ్‌కు పాల్పడిన సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ అక్రమాల వ్యవహారంలోకి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) రంగప్రవేశం చేసింది. సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ మోసాలు వెలుగులోకి వచ్చిన తర్వాత.. నమోదైన ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా ఈడీ అధికారులు కూడా ఈసీఐఆర్‌ను నమోదుచేశారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని తొమ్మిది చోట్ల ఈడీ అధికారులు గురువారం సోదాలు చేపట్టారు. మనీలాండరింగ్ కోణంలో చేపట్టిన ఈ సోదాలు తెలంగాణలోని హైదరాబాద్, ఏపీలోని విజయవాడ, విశాఖపట్టణంలో గల తొమ్మిది సృష్టి ఫెర్టిలిటీ సెంటర్లు, పలువురు వైద్యుల ఇండ్లలో కొనసాగాయి.సంతానం లేని దంపతుల నుంచి సరోగసీ పేరుతో డాక్టర్ నమ్రత భారీగా నగదు వసూలుచేసినట్టు సిట్ విచారణలో వెల్లడైంది. అబార్షన్ కోసం దవాఖానకు వచ్చే గర్భిణీలకు నగదు ఆశ చూపి ప్రసవం తర్వాత వారి పిల్లలను డాక్టర్ నమ్రత కొనుగోలు చేసేవారని విచారణలో తేలింది. అనంతరం సరోగసీ ద్వారా పుట్టిన బిడ్డగా పిల్లలు లేని దంపతులను నమ్మించి పెద్ద ఎత్తున నగదు వసూలు చేశారని తేల్చారు. నాలుగేండ్లలో దాదాపు రూ.500 కోట్ల వరకు లావాదేవీలు జరిపినట్టు సిట్ ఆధికారులు గతంలోనే గుర్తించారు. సికింద్రాబాద్‌తోపాటు విశాఖపట్టణంలో ఫెర్టిలిటీ సెంటర్ల ద్వారా ఈ దందా కొనసాగించారనే ఆరోపణపై విచారణ చేస్తున్నారు.సరోగసి పేరుమీద పిల్లల అక్రమ రవాణా.. మనీ లాండరింగ్ కు పాల్పడినట్టు కేంద్ర దర్యాప్తు సంస్థ గుర్తించింది. గడిచిన నాలుగు సంవత్సరాల కాలంలో వేగంగా 500 కోట్ల లావాదేవీలను ఈ సంస్థ జరిపినట్టు గుర్తించింది. అదే కాదు సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ నిర్వాహకురాలు డాక్టర్ నమ్రతను ప్రశ్నించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. వాస్తవానికి నమ్రత మొదట్లో టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ ను సక్రమంగా నిర్వహించినప్పటికీ.. ఆ తర్వాత డబ్బు సంపాదన కోసం అడ్డదారులు తొక్కినట్టు సమాచారం. పేద మహిళలను టార్గెట్ చేసి వారిద్వారా సరోగసి నిర్వహించే వాళ్ళని.. పిల్లలను అక్రమంగా రవాణా చేసే వారిని.. సంతానం లేని దంపతులను టార్గెట్గా చేసుకొని.. పిల్లలు ఇస్తామని చెప్పి భారీగా దండుకునేవారని వెలుగులోకి వచ్చింది. అంతేకాదు వసూలు చేసిన డబ్బులు మొత్తం అక్రమ మార్గంలో వివిధ ప్రాంతాలకు తరలించారని సమాచారం.ఇవన్నీ కూడా కేంద్ర దర్యాప్తు సంస్థ విచారణలో వెలుగులోకి వస్తున్న నేపథ్యంలో సృష్టి వ్యవహారం మరింత సంచలనంగా మారే అవకాశం కనిపిస్తోంది. నమ్రత వెనుక ఎవరున్నారు? ఇలా వసూలు చేసిన డబ్బులను ఆమె ఏం చేశారు? ఎక్కడెక్కడ పెట్టుబడులుగా పెట్టారు? ఆమెకు బినామీలుగా వ్యవహరించిన వ్యక్తులు ఎవరు అనే కోణాలలో కేంద్ర దర్యాప్తు సంస్థ అధికారులు విచారణ జరుపుతున్నారు. మొత్తంగా చూస్తే సృష్టి వ్యవహారం సాదాసీదా కేసు కాదని.. ఇందులో అనేక సంచలన విషయాలు ముడిపడి ఉన్నాయని తెలుస్తోంది.

# బస్టాండ్, రైల్వేస్టేషన్లలలో రద్దీ

హైదరాబాద్, సెప్టెంబర్ 26, తెలుగు రాష్ట్రాల్లో అతిపెద్ద పండుగ దసరా. ప్రతి ఏడాది దసరా పండుగ ఎప్పుడు వస్తుందా? అని ఎదురుచూస్తూ ఉంటారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో మహిళలు దసరా పండుగ వస్తుందంటే ఉత్సాహంగా ఉంటారు. ఎందుకంటే దసరా పండుగకు ముందు బతుకమ్మ వేడుకలు ఉంటాయి. దాదాపు పది రోజులపాటు ఈ వేడుకలను నిర్వహించుకుంటారు. ఎంగిలిపూల బతుకమ్మతో మొదలైన బతుకమ్మ ఉత్సవాలు.. సద్దుల బతుకమ్మ వరకు కొనసాగుతాయి. తిరిగి ఎప్పుడు తెరుస్తారంటే?పండుగల సీజన్ ప్రారంభం అయింది. ఇప్పటినుంచి సంక్రాంతి వరకు వరుసగా పండుగలు వస్తుంటాయి. వీటిలో ప్రధానంగా దసరా, దీపావళి, సంక్రాంతి గురించి చెప్పుకుంటారు. అయితే గ్రామాల నుంచి పట్టణాలకు, నగరాలకు వలస వెళ్లినవారు.. ఈ పండుగల సందర్భంగా తిరిగి తమ గ్రామాల్లోకి వెళ్లి సందడి చేస్తారు. కొన్ని రోజులపాటు ఊరు వాతావరణంలో ఉండాలని కోరుకుంటారు. అక్టోబర్ 2న దసరా పండుగ సందర్భంగా ఇప్పటికే పాఠశాలలకు సెలవులు ఇవ్వడంతో విద్యార్థులు ఇళ్ల బాట పట్టారు. హాస్టల్లో ఉన్న పిల్లలను తీసుకెళ్లడానికి తల్లిదండ్రులు రావడంతో పాఠశాలల్లో రద్దీగా మారింది.మరోవైపు బస్టాండ్లు, రైల్వే స్టేషన్లో విపరీతమైన ప్రయాణికులు కనిపిస్తున్నారు. పది రోజులపాటు తమ గ్రామాల్లో సందడి చేయాలని కొందరు వెళ్తుంటే.. మహిళలు తమ పుట్టింటికి వెళ్లడానికి ప్రయాణాలు ప్రారంభించారు. ఇలా పది రోజులపాటు బస్టాండ్ లు, రైల్వే స్టేషన్లు రద్దీగా ఉండే అవకాశం ఉంది. అయితే అత్యవసర ప్రయాణాలు ఉండేవారు ఫ్రీ ప్లాన్ గా వెళ్లాల్సిన అవసరం ఉందని కొందరు చెబుతున్నారు. ఎందుకంటే ప్రయాణికుల రద్దీతో బస్సులు, రైల్వేలో వెళ్లడానికి ఇబ్బందులు అయ్యే అవకాశం ఉంటుంది. మరోవైపు రిజర్వేషన్ చేసుకోవడం ద్వారా సౌకర్యంగా ప్రయాణాలు చేయవచ్చు. ఆంధ్రప్రదేశ్ కు వెళ్లే బస్సులు కూడా రద్దీ కనిపిస్తున్నాయి. ఈ రాష్ట్రంల నుంచి హైదరాబాద్ కు రాకపోకలు సాగించేవారు ఎక్కువగా ఉంటారు. దీంతో హైదరాబాద్ లోని పలు బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు ప్రయాణికులతో రద్దీగా కనిపిస్తున్నాయి.ఇంకా దసరా పండుగ సందర్భంగా సెప్టెంబర్ 22న పాఠశాలలు మూసివేశారు. తిరిగి అక్టోబర్ 4వ తేదీన పాఠశాలలు తెరవనున్నారు. ఆ తర్వాత సంక్రాంతికి కూడా పది రోజులు సెలవులు ఉండే అవకాశం ఉంటుంది. ఇది ఇలా ఉండగా దేవీ నవరాత్రులు కూడా ప్రారంభమయ్యాయి. పది రోజులు అమ్మవారి మండపాల వద్ద కోలాటాలు ఉంటాయి. దీంతో విద్యార్థులు, మహిళలు అమ్మవారి మండపాల వద్ద సందడి చేయనున్నారు. తొమ్మిది రోజులపాటు అమ్మవారి సేవలో ఉంటూ ఉపవాసాలు చేయనున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. విదేశాల్లో ఉండేవారు సైతం దసరా పండుగ సందర్భంగా తమ ఇళ్లల్లోకి రావడానికి ఆసక్తి చూపుతారు. దీంతో పట్టణాలు, నగరాలు ఖాళీగా కనిపించే అవకాశం ఉంది. గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొంటుంది.

## యూఎన్వోలో ట్రంప్ కి ఘోర అవమానం..! వరుసగా 3 సార్లు..

న్యూయార్క్, సెప్టెంబర్ 26, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ఈసారి ఐక్యరాజ్య సమితిపై కోపం వచ్చింది. తనకు ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యాలయంలో ఘోర అవమానం జరిగిందని, దీనిపై దర్యాప్తు చేపట్టాలని ఐరాస ప్రధాన కార్యదర్శికి లేఖ రాసినట్లు ట్రూత్ సోషల్‌లో పోస్టు పెట్టారు. యూఎన్వో కార్యాలయంలో వరుసగా 3 సార్లు అవమానం జరిగినట్లు అందులో వెల్లడించారు. మొదట ఎస్కలేటర్‌పై కాలు పెట్టగానే అది ఆగిపోయింది. భార్య మెలనియాతో మెట్లు ఎక్కి వెళ్లామన్నారు. ఆ తర్వాత 15 నిమిషాల పాటు టెలిప్రాంప్టర్ ఆగిపోయింది. ఇక మూడోది ఆడిటోరియంలోని సౌండ్ సిస్టమ్. తన ప్రసంగం సమయంలో తన భార్య మెలనియాకు ఒక్క ముక్క కూడా వినిలేదట. ఇవి యాదృచ్ఛికం కాదు. ఖచ్చితంగా నాకు జరిగిన అవమానమే అని తన పోస్టులో వెల్లడించారు.

## నెగ్గిన రేవంత్ పంతం.. నవీన్ జూబ్లీహిల్స్ టికెట్!

హైదరాబాద్, సెప్టెంబర్ 26, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అనారోగ్యంతో కన్నుమూయడంతో.. ఆ నియోజకవర్గంలో ఉపఎన్నిక అనివార్యమైంది. స్థానిక ఎన్నికల కంటే ముందే అక్కడే ఉప ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. అందువల్లే వేగంగా అడుగులు వేస్తోంది. జూబ్లీహిల్స్ లో భారత రాష్ట్ర సమితి తరఫునుంచి మాగంటి గోపీనాథ్ భార్య మాగంటి సునీత పోటీలో ఉన్నారు. సహజంగా ఇక్కడ పోటీ కాంగ్రెస్, గులాబీ పార్టీ మధ్య ఉందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. దానికి తగ్గట్టుగానే అక్కడ ఈ రెండు పార్టీల అభ్యర్థులే జోరు చూపిస్తున్నారు.గులాబీ పార్టీ అభ్యర్థి ఖరారు కాగా.. కాంగ్రెస్ పార్టీ నుంచి ఎవరు అనే ఉత్కంఠ ఇప్పటివరకు కొనసాగింది. అయితే ఈ నియోజకవర్గం నుంచి పోటీ చేయాలని అనేకమంది ఆశావహులు రంగంలో ఉన్నారు. క్రికెటర్ అజారుద్దీన్, ఇంకా కొంతమంది తమ తమ ప్రయత్నాలు చేశారు. అదే అజరుద్దీన్ ను తెలివిగా ముఖ్యమంత్రి తప్పించారు. ఆయనకు ఎమ్మెల్సీ పదవి ఇచ్చి పోటీ నుంచి లేకుండా చేశారు. ఇక మిగతా వారిపై కూడా అదే స్థాయిలో రేవంత్ తన స్టైల్ రాజకీయం ప్రదర్శించారు. దీంతో రేవంత్ కు తిరుగులేకుండా పోయిందిప్రస్తుతం అందుతున్న సమాచారం ప్రకారం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫునుంచి నవీన్ యాదవ్ కు టికెట్ లభించినట్టు తెలుస్తోంది. అధికారికంగా మరికొద్ది క్షణాల్లోనే ప్రకటిస్తారని సమాచారం. నవీన్ యాదవ్ గతంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఇదే నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ తరఫున పోటీ చేశారు. స్థానికంగా ఈయనకు మంచి పేరు ఉంది. పైగా విద్యాధికుడు. రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితుడు కావడం.. కలిసి వస్తాయని తెలుస్తోంది. దీనికి తోడు కవిత కూడా తన తరఫున అభ్యర్థిని పోటీలో ఉంచుతారని ప్రచారం జరుగుతోంది. ఏది ఏమైనప్పటికీ జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ పరిపాలనకు రెఫరెండం అని గులాబీ పార్టీ నాయకులు అంటున్నారు. మరోవైపు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కంటోన్మెంట్ నియోజకవర్గానికి ఎన్నిక జరిగింది. ఆ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. ఇక పార్లమెంట్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ మెజారిటీ స్థానాలను సాధించడం విశేషం.

## బీజేపీ, బీఆర్ఎస్ పొత్తు...?

హైదరాబాద్, సెప్టెంబర్ 26, రాజకీయాలలో శాశ్వతంగా కొనసాగే స్నేహితులు.. శాశ్వతంగా కత్తులు దూసుకునే శత్రువులు ఉండరు అంటారు. ఈ వాక్యాలు బిజెపి, బీఆర్ఎస్ విషయంలో నిజం అయ్యాయేమోనని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.. ఎందుకంటే జరుగుతున్న పరిణామాలు అదేవిధంగా ఉన్నాయని వారు అంటున్నారు. తెలంగాణ రాష్ట్రంలో గులాబీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కాళేశ్వరం ఎత్తిపోతల పథకాన్ని నిర్మించింది. గులాబి పార్టీ అధికారంలో ఉన్నప్పుడే మేడిగడ్డ ప్రాంతంలో రెండు పిల్లర్లు కుంగిపోయాయి. అదే ఏడాది జరిగిన ఎన్నికల్లో గులాబీ పార్టీపై మేడిగడ్డ తీవ్రమైన ప్రభావాన్ని చూపించింది. తద్వారా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది.మేడిగడ్డ లోని రెండు పిల్లర్లు కుంగిపోయిన తర్వాత తెలంగాణ రాజకీయాలు సమూలంగా మారిపోయాయి. అప్పటిదాకా పై చేయిగా ఉన్న గులాబీ పార్టీ తగ్గిపోవడం మొదలుపెట్టింది. కాంగ్రెస్ పార్టీ ఊహించని విధంగా అధికారంలోకి వచ్చింది. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరం ఎత్తిపోతల పథకం విషయంలో విచారణకు ఆదేశించింది.. పీసీ ఘోష్ కమిటీని నియమించింది. ఈ కమిటీ ఇటీవల ప్రభుత్వానికి నివేదిక అందించింది. అందులో కెసిఆర్ చేసిన తప్పులను ప్రస్తావించింది. అయితే ఇక్కడే తెలివిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ కేసును తేల్చాలని సిబిఐని కోరారు. రేవంత్ సిబిఐ ని కోరి రోజులు గడుస్తున్నప్పటికీ ఇంతవరకు ఈ విషయంలో కేంద్ర దర్యాప్తు సంస్థ అడుగుపెట్టలేదు. దీనిపై రేవంత్ ఆరోపణలు మొదలుపెట్టారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కాళేశ్వరం ఎత్తిపోతల పథకం విషయంలో చోటు చేసుకున్న అక్రమాలపై కేంద్ర దర్యాప్తు సంస్థ విచారణ జరపకుండా అడ్డు తగులుతున్నారని ముఖ్యమంత్రి ఆరోపించారు.సాక్షాత్తు ముఖ్యమంత్రి ఆరోపణలు చేసినప్పటికీ వాటి గులాబీ పార్టీ.. ఇటు కమలం పార్టీ నాయకులు ఖండించలేదు. ఈ పరిణామం ద్వారా ఆ రెండు పార్టీల మధ్య పరస్పర అవగాహన ఉందనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.. మరోవైపు గులాబీ పార్టీ కూడా వ్యూహాత్మకంగా రేవంత్ రెడ్డి మీద ఆరోపణలు చేస్తోంది. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో రేవంత్ లాలూచీపడ్డారని.. తెలంగాణకు తీవ్రమైన అన్యాయం చేస్తున్నారని ఆరోపిస్తున్నారు.. ఈ ఆరోపణలను అటు కాంగ్రెస్ పార్టీ.. ఇటు టిడిపి నాయకులు ఖండించకపోవడం గమనార్హం. ఇటు రెండు పార్టీలు.. అటు రెండు పార్టీలు పరస్పర అవగాహనతో పని చేస్తున్న నేపథ్యంలో కుమ్మక్కు అనే పదం తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా ధ్వనిస్తోందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

# కేసీఆర్ ను కడిగిపారేసిన కాగ్

హైదరాబాద్, సెప్టెంబర్ 26, కేసీఆర్.. తెలంగాణ ఉద్యమ నాయకుడిగా, ప్రత్యేక రాష్ట్ర సాధకుడిగా ప్రజల్లో మంచి గుర్తింపు ఉంది. ఇక పదేళ్లు తెలంగాణ ముఖ్యమంత్రిగా సమసర్థవంతంగా పనిచేశారు. అనేక పథకాలు ప్రవేశపెట్టారు. రైతుబంధు, రైతుబీమా, పింఛన్లకు మంచి గుర్తింపు ఉంది. అయితే కేసీఆర్ పాలన అంతా మేడిపండు చందమే అని కాగ్‌స్పష్టం చేసింది. తొమ్మిదేళ్ల పాలనలోని డొల్ల తనాన్ని బయట పెట్టింది. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేసిన నిర్ణయాలు, అప్పుల ఊబిలో కూరుకుపోయిన నిర్వహణ, ప్రజోపయోగ ప్రాజెక్టులపై నిర్లక్ష్యం వంటివి ఈ నివేదికలో ప్రధానంగా వెల్లడయ్యాయి.తొమ్మిదేళ్లలో తెలంగాణ బడ్జెట్‌లో రెవెన్యూ వ్యయం రూ. 9.12 లక్షల కోట్లకు చేరింది, ఇందులో జీతభత్యాలు, పరిపాలన ఖర్చులు, రుణాల వడ్డీలు, చెల్లింపులు ప్రధాన భాగం. అకేసీఆర్.. తెలంగాణ ఉద్యమ నాయకుడిగా, ప్రత్యేక రాష్ట్ర సాధకుడిగా ప్రజల్లో మంచి గుర్తింపు ఉంది. ఇక పదేళ్లు తెలంగాణ ముఖ్యమంత్రిగా సమసర్థవంతంగా పనిచేశారు. అనేక పథకాలు ప్రవేశపెట్టారు. రైతుబంధు, రైతుబీమా, పింఛన్లకు మంచి గుర్తింపు ఉంది. అయితే కేసీఆర్ పాలన అంతా మేడిపండు చందమే అని కాగ్ స్పష్టం చేసింది. తొమ్మిదేళ్ల పాలనలోని డొల్ల తనాన్ని బయట పెట్టింది. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేసిన నిర్ణయాలు, అప్పుల ఊబిలో కూరుకుపోయిన నిర్వహణ, ప్రజోపయోగ ప్రాజెక్టులపై నిర్లక్ష్యం వంటివి ఈ నివేదికలో ప్రధానంగా వెల్లడయ్యాయి.తొమ్మిదేళ్లలో తెలంగాణ బడ్జెట్‌లో రెవెన్యూ వ్యయం రూ. 9.12 లక్షల కోట్లకు చేరింది, ఇందులో జీతభత్యాలు, పరిపాలన ఖర్చులు, రుణాల వడ్డీలు, చెల్లింపులు ప్రధాన భాగం. అదే సమయంలో, రాష్ట్ర అభివృద్ధికి కీలకమైన కేపిటల్ వ్యయం కేవలం రూ. 2.55 లక్షల కోట్లతో సరిపెట్టారు. ఈ అసమతుల్యత రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దీర్ఘకాలిక అభివృద్ధిపై దృష్టి లేనట్లు చూపిస్తుంది. రెవెన్యూ వ్యయంలో 85% జీతాలు, సబ్సిడీలు, నిర్వహణ ఖర్చులకే సరిపోయింది, కొత్త ఆస్తుల సృష్టి పూర్తిగా నిర్లక్ష్యానికి గురైంది.కేసీఆర్ ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణను పాటించలేదు. దీంతో రాష్ట్ర అప్పులు భారీగా పెరిగాయి. 2014లో రూ. 79,880 కోట్లుగా ఉన్న రాష్ట్ర అప్పు, 2023 నాటికి బడ్జెటరీ అప్పులు రూ. 3.56 లక్షల కోట్లకు, బడ్జెటేతర అప్పులు రూ. 1.98 లక్షల కోట్లతో కలిపి మొత్తం రూ. 5.07 లక్షల కోట్లకు చేరింది. జీఎస్‌డీపీలో గ్యారంటీ అప్పులు 10% మించకూడదనే నిబంధనను ఉల్లంఘిస్తూ, తెలంగాణ 15% దాటిన ఏకైక రాష్ట్రంగా నిలిచింది. ఈ అప్పులు కేవలం అభివృద్ధి కోసం కాక, నిర్వహణ ఖర్చుల కోసం కూడా తీసుకోవడం గాడితప్పిన ఆర్థిక వ్యవస్తకు నిదర్శనం.కేసీఆర్ పాలనలో కాళేశ్వరం సింహభాగం నిధులను మింగేసింది. మొత్తం కేపిటల్ వ్యయంలో రూ. లక్ష కోట్లు నీటిపారుదలకు, ప్రధానంగా కాళేశ్వరంపై ఖర్చు చేశారు. సీతారామ, పాలమూరు వంటి ఇతర ప్రాజెక్టులకు నామమాత్రంగా నిధులు కేటాయించారు. దక్షిణ తెలంగాణలో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిగా నిర్లక్ష్యానికి గురయ్యాయి. కాళేశ్వరం బరాజు నిర్మాణంలో అవినీతి, నాణ్యతా లోపాలు రాష్ట్రానికి భారమయ్యాయి.కేసీఆర్ పాలనలో విద్య, వైద్య రంగాలు తీవ్ర నిర్లక్ష్యానికి గురయ్యాయి. తొమ్మిదేళ్లలో విద్యపై కేవలం రూ. 2,550 కోట్లు ఖర్చు చేయగా, వైద్య రంగంలో సంవత్సరానికి రూ. 700 కోట్లు కూడా కేటాయించలేదు. తమిళనాడు, కర్ణాటక, కేరళ వంటి రాష్ట్రాలు కొత్త పాఠశాలలు, ఆసుపత్రులు, మెడికల్ కాలేజీల నిర్మాణంలో భారీ పెట్టుబడులు పెట్టాయి, కానీ తెలంగాణ వెనుకబడిపోయింది. గురుకుల విద్యాసంస్థలకు సొంత భవనాలు నిర్మించే ప్రయత్నం కూడా గాలికొదిలేశారు.తెలంగాణలో పరిశ్రమలు, పెట్టుబడులపై దృష్టి సన్నగిల్లింది. గుజరాత్, మహారాష్ట్ర, తమిళనాడు వంటి రాష్ట్రాలు పరిశ్రమల ప్రోత్సాహం ద్వారా ఉద్యోగాలు సృష్టించాయి, కానీ తెలంగాణలో నిజాం సుగర్స్, రేయాన్స్ వంటి సంస్థలు దుర్వినియోగంతో కుదేలయ్యాయి. ఇక రవాణా రంగంలో కేవలం రూ. 19,948 కోట్లు ఖర్చు చేశారు, ఇది ఆంధ్రప్రదేశ్, గుజరాత్ వంటి రాష్ట్రాలతో పోలిస్తే చాలా తక్కువ. రహదారులు, పోర్టులు, లాజిస్టిక్స్ వంటి భవిష్యత్తు ఉపయోగకరమైన మౌలిక వసతులపై పెట్టుబడులు గణనీయంగా తగ్గాయి. మిషన్ భగీరథ కింద రూ. 38 వేల కోట్లు, హౌసింగ్ కోసం రూ. 13 వేల కోట్లు ఖర్చు చేసినట్లు చూపించినా, ఫలితాలు అంతంతమాత్రంగానే ఉన్నాయి. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పథకం గొప్పలు చెప్పినా, అమలు నిరాశాజనకంగా సాగింది. ఇలాంటి పథకాలు ప్రచారానికి మాత్రమే పరిమితమయ్యాయి. విద్యుత్ రంగంలో రూ. 21 వేల కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పినా, అదనపు విద్యుత్ సామర్థ్యం చాలా తక్కువగా ఉంది. పవర్ ప్రాజెక్టులు, కారిడార్లు వంటివి పెద్దగా ఫలితాలను ఇవ్వలేదు.కేసీఆర్ పాలన తెలంగాణను ఆర్థిక గందరగోళంలోకి నెట్టింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై అతిగా దృష్టి సారించడం, విద్య, వైద్యం, పరిశ్రమలు, రవాణా వంటి కీలక రంగాలను నిర్లక్ష్యం చేయడం, అప్పుల భారంతో రాష్ట్రాన్ని ఊబిలోకి నెట్టడం తదితర అంశాలను కాగ్ స్పంగా వెల్లడించింది. తెలంగాణ స్వప్నం ఆర్థిక అస్తవ్యస్తతలో చిక్కుకున్న ఈ దశాబ్దం, రాష్ట్రానికి ఒక హెచ్చరికగా నిలిచింది. ఈ లోపాలను సరిదిద్దుకుని, ఆర్థిక క్రమశిక్షణతో ముందుకు సాగడం ఇప్పుడు తెలంగాణకు ఉన్న అతిపెద్ద సవాల్.

# కుత్బుల్లాపూర్‌లో అడ్డగోలు రిజిస్ట్రేషన్లు

రంగారెడ్డి, సెప్టెంబర్ 26, ఏడాదిన్నర కాలంగా కుత్బుల్లాపూర్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఇంటి పన్ను రసీదుల ఆధారంగా జరిగే రిజిస్ట్రేషన్లను నిలిపివేశారు. నియోజకవర్గం పరిధిలోని కొంపల్లి, డి.పోచంపల్లి, బహదూర్‌పల్లిలోని కొన్ని ప్రాంతాలు మినహా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని అన్ని ప్రాంతాలలోని భూములు, ఇండ్ల స్థలాలు, ప్లాట్లకు సంబంధించిన రిజిస్ట్రేషన్లు కుత్బుల్లాపూర్ సబ్ రిజిస్టర్ కార్యాలయంలోని జరుగుతున్నాయి.హౌస్ టాక్సలపై రిజిస్ట్రేషన్లు గందరగోళంగా మారడంతో ఏడాదిన్నర కాలంగా ఇక్కడ ఇంటి పన్ను పత్రాల ఆధారంగా రిజిస్ట్రేషన్లను నిలిపివేశారు. గత ఏడాది కిందట ఇక్కడ సబ్ రిజిస్టర్‌గా పని చేసిన జ్యోతి ఓ తప్పుడు రిజిస్ట్రేషన్ చేశారన్న నెపంతో ఆమెను విధుల్లోంచి తప్పించిన ప్రభుత్వం..ఆమెను జైలుకు కూడా పంపింది. తాజాగా అశోక్ కుమార్ అనే రిజిస్ట్రేషన్ అధికారి బాచుపల్లిలోని నిషేధిత భూములను రిజిస్ట్రేషన్ చేశారని, అది గిఫ్ట్ డీడ్‌గా చేసి ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టారని ఆయనను సర్కారు సస్పెండ్ చేసింది.అయితే అశోక్‌కుమార్ ఉన్న సమయంలో ఇంటి పన్ను రసీదుల ఆధారంగా రిజిస్ట్రేషన్ల ప్రక్రియ కూడా సాగలేదు. ఆయన వెళ్లపోగానే ఇటీవల కాలంలో ఇంటి పన్ను రసీదుతో రిజిస్ట్రేషన్లు చకచకా జరిగిపోతున్నాయి. 60 గజాల లోపు వాటిని చేయొచ్చన్న ముసుగులో 100 గజాల దాటిన వాటిని సైతం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలన్న చందంగా కొందరు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.కుత్బుల్లాపూర్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ప్రస్తుతం ముగ్గురు సబ్‌రిజిస్ట్రార్‌లు(జాయింట్ రిజిస్ట్రార్ 1,2,3) పని చేస్తున్నారు. ఇక్కడ ప్రతినిత్యం సరాసరి 150 వరకు డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ అవుతున్నాయి. అధికారులు డాక్యుమెంట్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి అవి క్లియర్ టైటిలేనా, ప్రభుత్వ భూములా..? నిషేధిత భూముల జాబితాలో ఉన్నాయా..? వాటిపై ఏవైనా వివాదాలు అభ్యంతరాలు ఉన్నాయా?..వంటి వాటిని పరిశీలించిన అనంతరమే రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉంటుంది.కానీ ఇవేమీ పట్టించుకోకుండా ఇక్కడి అధికారులు కేవలం ఇంటి పన్ను రసీదులపైనే రిజిస్ట్రేషన్లు చేయడం చూస్తుంటే అధికారుల తీరుపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఒక్కో రిజిస్ట్రేషన్‌కు లక్షల రూపాయలు వసూలు చేస్తూ క్షణాల్లో రిజిస్ట్రేషన్ చేస్తున్నారన్న ప్రచారం జరుగుతున్నది. ఇందుకు తాజాగా చోటు చేసుకున్న ఓ రిజిస్ట్రేషన్ ఊతమిస్తోంది. బాచుపల్లి మండలం, రాజీవ్‌గాంధీనగర్‌లోని ఓ 110 గజాల స్థలంలో ఉన్న ఇంటికి సంబంధించి ఇంటి పన్ను పత్రాల ఆధారంగా ఈ నెల 8న ఓ మహిళ పేరిట రిజిస్ట్రేషన్ చేశారు.కరెక్టుగా మరో మూడు నిమిషాల వ్యవధిలోనే అదే రిజిస్ట్రేషన్ పత్రాలను గిఫ్ట్ డీడ్‌గా రిజిస్ట్రేషన్ చేశారు. ఈ వ్యవహారంలో పెద్దమొత్తంలో చేతులు మారాయన్న ఆరోపణలు ఉన్నాయి. లక్షల్లో డబ్బులు తీసుకొని క్షణాల వ్యవధిలో రిజిస్ట్రేషన్ చేశారని పేర్కొంటున్నారు. కేవలం ఒకే ఇంటికి సంబంధించిన రిజిస్ట్రేషన్, గిఫ్ట్ డీడ్ రిజిస్ట్రేషన్లు మూడు నిమిషాల వ్యవధిలో పూర్తవడం గమనార్హం. నిత్యం రిజిస్ట్రేషన్ కార్యాలయం చుట్టూ తిరిగే సామాన్య జనం? మరికొందరు మాత్రం అధికారులు అడిగినంత ఇస్తే ఇలాంటి అద్భుతాలు జరుగుతూనే ఉంటాయన్న చర్చ లేకపోలేదు. ఈ నేపథ్యంలోనే ఒక్కరోజులోనే రూ. లక్షలాది రూపాయలు చేతులు మారుతున్నట్లు వినికిడి.ఇటీవల ఇటువంటి డాక్యుమెంట్లు కుప్పలు తెప్పలుగా రిజిస్ట్రేషన్ జరిగినట్లు తెలుస్తోంది. రిజిస్ట్రేషన్లు చేయించుకున్న వారి నుంచి పెద్ద మొత్తంలో వసూలు చేసి అధికారులకు అందించే విషయంలో కార్యాలయంలో పని చేసే ఓ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి కీలకపాత్ర పోషిస్తున్నట్లు ఉద్యోగుల్లోనే చర్చ జరుగుతున్నది. తను స్వయంగా ?క్లైంట్లతో మాట్లాడకపోయినా డాక్యుమెంట్ రైటర్ల ద్వారా దందా కొనసాగిస్తున్నట్లు సమాచారం.ఈ అక్రమ దందాపై ఉన్నతాధికారులు దృష్టి సారించి విచారణ జరిపితే కుప్పలు తెప్పలుగా ఇటువంటి రిజిస్ట్రేషన్లు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందంటున్నారు. ఇదే విషయంపై కుత్బుల్లాపూర్ జాయింట్ రిజిస్టార్-1 మధుబాలీలీబును వివరణ కోరగా, మొదట్లో అలాంటిదేమి లేదని, ఒకవేళ ఇంటి నంబరు పత్రాల ఆధారంగా రిజిస్ట్రేషన్ చేయాల్సి వస్తే 60 గజాల లోపు ఉంటేనే చేస్తామన్నారు. మరీ 110 గజాల ఇంటిని, అది కేవలం మూడు నిమిషాల వ్యవధిలోనే రెండు రిజిస్ట్రేషన్లు ఎలా చేశారని ప్రశ్నిస్తే తర్వాత మాట్లాడుదామంటూ మాట దాటవేయడం గమనార్హం

## ట్రాఫిక్ కష్టాలకు శాశ్వత పరిష్కారం

హైదరాబాద్, సెప్టెంబర్ 26, హైదరాబాద్‌లో ట్రాఫిక్ కష్టాలకు త్వరలో శాశ్వత పరిష్కారం లభించనుంది. సికింద్రాబాద్ ప్యారడైజ్ కూడలి నుంచి శామీర్‌పేట్ ఔటర్ రింగ్ రోడ్డు వరకు ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి అడ్డంకులు తొలగిపోయాయి. రక్షణ శాఖ భూముల అప్పగింత ప్రక్రియ పూర్తవడంతో టెండర్ల ప్రక్రియ ప్రారంభం కానుంది. ఈ కారిడార్లు పూర్తయితే ఉత్తర జిల్లాల నుంచి వచ్చేవారికి నగరంలో ప్రయాణం సులభమవుతుంది.హైదరాబాద్ నగరవాసులకు గుడ్‌న్యూస్. త్వరలోనే ట్రాఫిక్ కష్టాలు తొలిగిపోనున్నాయి. సికింద్రాబాద్ ప్యారడైజ్ కూడలి నుంచి శామీర్‌పేట్ ఔటర్ రింగ్ రోడ్డు వరకు నిర్మించనున్న రెండు ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి ఉన్న అడ్డంకులు తొలగిపోయాయి. ఈ ప్రాజెక్టులకు అత్యంత కీలకమైన రక్షణ శాఖ భూముల అప్పగింత ప్రక్రియ కొలిక్కి రావడంతో ప్రాజెక్టు పనులు వేగవంతం కానున్నాయి. ఈ నెలాఖరు లేదా అక్టోబర్ మొదటి వారంలో టెండర్ల ప్రక్రియ ప్రారంభమయ్యే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. రక్షణ శాఖకు బదులుగా జవహర్‌నగర్‌లో 300 ఎకరాల భూమిని హెచ్‌ఎండీఏ అప్పగించడంతో ఈ ప్రాజెక్టులకు 'లైన్ క్లియర్' అయింది.ప్రస్తుతం ప్యారడైజ్ నుంచి శామీర్‌పేట్ వరకు ప్రయాణించడం నగరవాసులకు ఒక పెద్ద సవాలుగా మారింది. ముఖ్యంగా ప్యారడైజ్, సికింద్రాబాద్, బేగంపేట ప్రాంతాల్లో ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉంటుంది. ఇది ప్రయాణికుల విలువైన సమయాన్ని వృథా చేయడమే కాకుండా, కాలుష్యానికి కూడా కారణమవుతోంది. ఈ కారిడార్లు పూర్తయితే హైదరాబాద్ ఉత్తర భాగంలో ఉండే ప్రజలు ముఖ్యంగా మెదక్, సిద్దిపేట, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాల నుంచి వచ్చేవారికి నగరంలో ప్రయాణించడం సులభతరం అవుతుంది. ఈ ప్రాజెక్టును రెండు భాగాలుగా విభజించి నిర్మిస్తున్నారు.ఎలివేటెడ్ కారిడార్-1: ప్యారడైజ్ నుంచి శామీర్‌పేట్ ఔటర్ రింగ్ రోడ్డు ఇంటర్‌ఛేంజ్‌దూరం: 18.10 కిలోమీటర్లు.ప్రాజెక్టు వ్యయం: రూ. 3,619 కోట్లు (భూ పరిహారంతో కలిపి).అవసరమైన భూమి: 197 ఎకరాలు. ఇందులో 113.48 ఎకరాలు రక్షణ శాఖకు చెందినవి.ఎలివేటెడ్ కారిడార్-2: ప్యారడైజ్ నుంచి డెయిరీఫాం వరకుదూరం: 5.4 కిలోమీటర్లు.ప్రాజెక్టు వ్యయం రూ. 1,550 కోట్లు కాగా.. ఈ కారిడార్ పనులకు ఇప్పటికే హెచ్‌ఎండీఏ టెండర్లను ఖరారు చేసింది.ఈ రెండు కారిడార్ల నిర్మాణం పూర్తయితే హైదరాబాద్‌లో ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గుతుంది. ప్రయాణికులు ఎలాంటి అవాంతరాలు లేకుండా వేగంగా గమ్యస్థానాలకు చేరుకోవచ్చు. ఇది నగర మౌలిక వసతుల అభివృద్ధిలో ఒక కీలక అడుగుగా నిలవనుంది.


## భారత స్వాతంత్ర్యోద్యమంలో, నిరంకుశ నిజాం వ్యతిరేక ఉద్యమంలోనూ చురుకుగా పాల్గొన్న నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ

### -ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం మంత్రి పదవి వదులుకున్న మొదటి వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ

### -నేడు ఆయన జయంతి

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

భారత స్వాతంత్ర్యోద్యమంలో, నిరంకుశ నిజాం వ్యతిరేక ఉద్యమంలోనూ చురుకుగా పాల్గొన్న నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ... అదేవిధంగా దేశ స్వాతంత్రానంతరం, నిరంకుశ నిజం పాలన ముగిసిన తర్వాత తెలంగాణ జెండాను ఎత్తిన తొలి తరం నేతల్లో కొండా లక్ష్మణ్ బాపూజీ ఒకరు. ప్రత్యేక రాష్ట్ర సాధనకోసం పదవులను గడ్డిపోచలా భావించారు. తొలి దశ ఉద్యమంలో హింసాకాండను నిరసించి, కాంగ్రెస్ ప్లీనరీలో నిలదీశారు. కాసు కేబినెట్ నుంచి తప్పుకుని ప్రత్యేక తెలంగాణకోసం మంత్రి పదవి వదులుకున్న మొదటి వ్యక్తిగా నిలిచారు. ఉద్యమాన్ని నీరుగార్చే ప్రయత్నాలను ఎదుర్కొని, తన నివాసం 'జలదృశ్యం'లోనే ఎమ్మెల్యేలను కూడగట్టారు. ఈ జల దృశ్యమే మలి దశ పోరుకి వేదికయ్యింది..1969 ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సమయంలో విద్యార్థులు రోజూ ర్యాలీలు, నిరసన ప్రదర్శనలు చేపట్టింర్రు. వారిపై పోలీసులు, మలబార్ నుంచి వచ్చిన మిలటరీ, గూర్ఖా రైఫిల్స్ సైన్యం జరిపిన కాల్పుల్లో అభం శుభం ఎరుగని పిల్లలు, విద్యార్థులు అమరులయ్యింర్రు. ప్రతి పాఠశాల, కళాశాల ఓపెన్ ఎయిర్ జైలుగా మారింది.విద్యార్థులపై పోలీసుల కాల్పులకు నిరసనగా కొండా లక్ష్మణ్ బాపూజీ కాంగ్రెస్ పార్టీ ప్లీనరీలో గొంతు విప్పారు. కాసు బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గంలో ఉన్న ఆయన.. పదవికి రాజీనామా చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం మంత్రి పదవి వదులుకున్న మొదటి వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ. 1969లో ఏర్పడ్డ తెలంగాణ ప్రజా సమితి యాక్షన్ కమిటీకి బాపూజీ శాశ్వత ఆహ్వానితుడు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ బాపూజీ అధ్యక్షతన తెలంగాణ ప్రజా సమితి అనే రాజకీయ పార్టీగా మారింది. లోక్సభ ఎన్నికల్లో పోటీ కూడా చేసింది.నిరంకుశ నిజాం వ్యతిరేక, తెలంగాణ ఉద్యమ నాయకులలో ప్రముఖుడైన కొండా లక్ష్మణ్ బాపూజీ అదిలాబాద్ జిల్లా వాంకిడి గ్రామంలో 1915 సెప్టెంబర్ 27న జన్మించాడు. స్వాతంత్ర్యోద్యమంలో, నిరంకుశ నిజాం వ్యతిరేక ఉద్యమంలోనూ చురుకుగా పాల్గొన్నాడు. 1952లో ఆసిఫాబాదు నుంచి ఎన్నికై హైదరాబాదు, ఆంధ్రప్రదేశ్ శాసనసభలకు ప్రాతినిధ్యం వహించాడు. ఆ తర్వాత కూడా శాసనసభ్యుడిగా నుంచి ఎన్నికై 1971 వరకు శాసనసభ్యునిగా కొనసాగినాడు. నిఖార్సయిన తెలంగాణ వాది. తెలంగాణ కోసం 1969లో మంత్రి పదవిని కూడా తృణప్రాయంగా వదిలిలేసిన నిబద్ధత కలిగిన రాజకీయవేత్త. 1969, 2009-12 తెలంగాణ ఉద్యమాలలో పాల్గొన్నాడు. రాష్ట్ర చేనేత సహకార రంగానికి కూడా కృషిచేశాడు. సెప్టెంబర్ 21, 2012 నాడు 97 సంవత్సరాల వయస్సులో హైదరాబాదులో మరణించాడు



## జూబ్లీ హిల్స్ బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునిత

హైదరాబాద్,జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా మాగంటి సునీత గోపీనాథ్, ను పార్టీ అధినేత కేసీఆర్ ప్రకటించారు. సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో, త్వరలో జరుగనున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో, పార్టీలో సీనియర్ నేతగా, జూబ్లీ హిల్స్ ప్రజల అభిమాన నాయకుడిగా స్థానం సంపాదించుకున్న మాగంటి గోపీనాథ్ సతీమణి మాగంటి సునీత కే ప్రాధాన్యతనిస్తూ ఆమెను అభ్యర్థిగా ఎంపిక చేశారు.చిత్తశుద్ధి కలిగిన నిస్వార్థ నేతగా, వారి నిబద్ధతను పరిశీలించిన మీదట, మాగంటి గోపీనాథ్ పార్టీకి, ప్రజలకు అందించిన సేవలకు గుర్తింపు గౌరవాన్నిస్తూ, జూబ్లీ హిల్స్ ప్రజల ఆకాంక్షల మేరకు దివంగత గోపీనాథ్ కుటుంబానికే అవకాశం ఇవ్వాలని కేసీఆర్ ఈ నిర్ణయం తీసుకున్నారు.

## బీఆర్ఎస్ నేతలు క్షమాపణలు చెప్పాలి

హైదరాబాద్,బీఆర్ఎస్ నేతలపై ఫిషర్మెన్ కార్పొరేషన చైర్మన్ మెట్టు సాయి ఫైర్ అయ్యారు. బతుకమ్మను, బతుకమ్మ పాటను అగౌరవ పరిచిన బీఆర్ఎస్ నాయకులను అరెస్ట్ చేయాలని అన్నారు. రాజకీయ కోణంతో బతుకమ్మ పాటను, పండుగను అగౌరవ పరుస్తున్నారు. బీఆర్ఎస్ నాయకులు తెలంగాణ సంస్కృతిని, ఆడపడుచులని అవమానించారు. బేషరతుగా తెలంగాణ సమాజానికి, ఆడపడుచులకు ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలని అన్నారు. మీ ఇంటి ఆడపడుచులని గౌరవించని మీరు తెలంగాణ ఆడపడుచులని గౌరవిస్తామంటే ఎవరు నమ్మరు. బతుకమ్మ పండుగను అంగరంగ వైభవంగా జరుపుతుంటే కావాలని ఉద్దేశ పూర్వకంగా నే బతుకమ్మ పాటను అవమానిస్తున్నారు. ఇలాంటి దుర్మార్గులను తెలంగాణ సమాజం క్షమించదని అన్నారు.

## 14 రోజులుగా మూతపడి ఉన్న ఏడు పాయల వనదుర్గ భవాని ఆలయం

మెదక్,ఏడుపాయల వనదుర్గ భవాని ఆలయం పద్నాలుగు రోజులుగా మూసివేసారు. ఆలయం ఎదుట వరద ఉధృతి క్రమంగా పెరుగుతోంది. వరద ఎఫెక్ట్ తో రాజగోపురంలోనే అమ్మవారి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. రాజగోపురంలో మహాలక్ష్మి దేవిగా అమ్మవారు దర్శనమిచ్చారు. ఆలయం ఎదుట ప్రమాదకర స్థాయిలో మంజీర ప్రవహిస్తోంది.

## భారత పునరుజ్జీవన పితామహుడు రాజా రామ్మోహన్ రాయ్

### -నేడు ఆయన వర్ధంతి

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

భారత పునరుజ్జీవన పితామహుడు రాజా రామ్మోహన్ రాయ్ ...ఈయనొక సుప్రసిద్ధ భారతీయ సంఘ సంస్కర్త, రాయ్ రాధానగర్, బెంగాల్ లో మే 22, 1772 లో జన్మించాడు. కుటుంబంలో మతపరమైన వైవిధ్యం ఉంది. తండ్రి రమాకాంత్ ఒక వైష్ణవుడు కాగా, తల్లి తరిణి శాక్తమతానికు చెందింది. రామ్మోహన్ బెంగాలీ, పర్షియన్, అరబిక్, సంస్కృత భాషలను పదిహేనో యేడు వరకు అభ్యసించాడు. 1828లో బ్రహ్మ సమాజంను స్థాపించారు. ఆ కాలంలో బ్రహ్మణేతరులతో కలిసి భోజనం చేశారు. ఉపనిషత్తుల్లోని నిరాకార తత్వాన్ని అంగీకరించి, మనవ



సమాజంలో ఐక్యతను ఆకాంక్షించారు. అస్పృశ్యత, కులజాడ్యంపై చైతన్యం కలిగించారు. బ్రిటీష్ ప్రభుత్వం ద్వారా సతీసహగమనాన్ని నిషేధించారు.బ్రహ్మ సమాజ స్థాపకుడైన రాజా రామ్మోహన్ రాయ్ 1772లో బెంగాల్‌లోని బర్ద్వాన్ జిల్లా రాధానగర్‌లో జన్మించారు. 1815లో ఆత్మీయసభ అనే సంస్థను స్థాపించారు. భగవంతుడు ఒక్కడే అన్న సిద్ధాంతాన్ని ప్రచారం చేయడమే దీని ఉద్దేశం.హిందూ మతంలోని అనేక దురాచారాలను రూపుమాపడానికి, సంస్కరించడానికి 1828లో రామ్మోహన్ రాయ్ బ్రహ్మ సమాజాన్ని స్థాపించారు. భారతీయ సామాజిక, మత సంస్కరణోద్యమానికి ఇది వెన్నుదన్నుగా నిలిచింది. ఆధునిక విద్యావ్యాప్తి, స్త్రీ జనోద్ధరణ కోసం విశేషంగా కృషి చేశారు. బహు భార్యత్వం, సతీసహగమనం లాంటి దురాచారాలను ఖండించారు. ఆయన కృషి ఫలితంగానే అప్పటి గవర్నర్ జనరల్ విలియం బెంటింక్ 1829లో రెగ్యులేషన్ చీఎఎ ద్వారా సతీ సహగమనం చట్టవిరుద్ధమని ప్రకటించాడు. బాల్య వివాహాలు, కులవ్యవస్థలోని లోపాలపై పోరాడారు. అంటరానితనాన్ని అప్రజాస్వామ్యం, అమానుషమని పేర్కొన్నారు. వితంతు పునర్వివాహాల కోసం కృషి చేశారు. స్త్రీ, పురుషులకు సమాన హక్కులుండాలని ఆయన గట్టిగా కోరారు.దేవుడికి, ప్రజలకు మధ్యవర్తులుగా ప్రత్యేక సౌకర్యాలు పొందుతున్న పురోహితుల తరగతిని రాజా రామ్మోహన్ రాయ్ నిరసించారు. రంగు, జాతి, కులాలకు అతీతంగా మానవులందర్నీ ఏకం చేయడానికి ఆయన కృషి చేశారు. కానీ బ్రిటిష్ పాలన పట్ల మాత్రం కొంత సానుకూల వైఖరితో ఉండేవారు. బ్రిటిష్ ప్రభుత్వం చేపట్టిన సాంఘిక సంస్కరణలు, ఆధునిక విద్యా సంస్థల ఏర్పాటును ప్రశంసించారు. అయితే బ్రిటిష్ ప్రభుత్వం పత్రికల స్వాతంత్ర్యంపై పరిమితులు విధించడాన్ని, భారతీయులను ఉన్నత పదవులకు దూరంగా ఉంచడాన్ని వ్యతిరేకించారు. కలకత్తాలో హిందూ కళాశాల స్థాపనకు ప్రయత్నించారు.రామ్మోహన్ రాయ్‌కు 'రాజా' అనే బిరుదును ఇచ్చిన మొగల్ చక్రవర్తి రెండో1830లో ఇంగ్లండ్ రాజైన నాలుగో విలియం ఆస్థానానికి వెళ్లాడు. బ్రిటిష్‌వారు ఇస్తున్న పింఛన్‌ను పెంచాలని రామ్మోహన్ రాయ్ ద్వారా మొగలు చక్రవర్తి కోరాడు. అక్కడ మూడు సంవత్సరాలు గడిపిన రాయ్ 1833, సెప్టెంబరు 27న బ్రిస్టల్ నగరంలో మృతి చెందారు. ఇతనికి రాజా (మొగలు చక్రవర్తి 2వ అక్బర్ ఇచ్చాడు), ఆధునిక భారత దేశ పితామహుడు, పయనీర్ ఆఫ్ ఇండియన్ జర్నలిజం, బెంగాల్ సాంస్కృతిక పునరుజ్జీవనమునకు పితామహుడు, ఆధినిక భారత నిర్మాత అనే బిరుదులు ఉన్నాయి.

# అఖండ ఆన్ ఫైర్

విజయవాడ, సెప్టెంబర్ 26,హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఏదో కొంత ఫ్రస్టేషన్ లో ఉన్నట్లు కనిపిస్తుంది. ఆయన సినీ ఇండ్రస్ట్రీలో తనకంటే జనసేన అధినేత పవన్ కల్యాణ్ కు ఎక్కువ ప్రాధాన్యత లభిస్తుందని ఆయన కొంత అసహనం వ్యక్తం చేస్తున్నట్లు అనిపిస్తుంది. ఎందుకంటే నందమూరి బాలకృష్ణ అసెంబ్లీ సమావేశాలకు హాజరు కావడం చాలా తక్కువ. ఆయనకు రాజకీయాలకంటే సినిమాలకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారు. అయితే గత కొద్ది రోజుల నుంచి నందమూరి బాలకృష్ణ శాసనసభ సమావేశాలకు హాజరవుతున్నారు. ఆయనలో ఉన్న కోపాన్ని సమావేశాల్లో వెళ్లగక్కారు. తనలో దాచిపెట్టుకున్న అసహనాన్ని సభలో వెళ్లగక్కేందుకు బాలకృష్ణ ఏమాత్రం వెనకాడ లేదు. నిజానికి నందమూరి బాలకృష్ణ ఏదున్నానసూటిగా మాట్లాడతారంటారు. ఆయన అభిమానుల విషయంలోనూ అదే రేంజ్ లో తన అభిమానాన్ని కానీ, తన అసహనాన్నివ్యక్తం చేస్తారు. కొన్నిసార్లు అభిమానులపై చేయి చేసుకుని వివాదలో చిక్కుకున్నారు. అలాంటి నందమూరి బాలకృష్ణ ఈరోజు అసెంబ్లీ సమావేశాల్లో చిరంజీవి, జగన్ పై తీవ్ర వ్యాఖ్యలుచేయడం కూడా అదే కారణమని తెలుగుదేశం పార్టీ నేతలు అభిప్రాయపడుతున్నారు. అందుకే జనసేనకు చెందిన మంత్రి కందుల దుర్గేష్ పై కూడా ఆయన మండిపడ్డారు. అలాగే కామినేని శ్రీనివాస్ తీరుపై కూడా నందమూరి బాలకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుకు కారణాలు కూడా ఉన్నాయి. నందమూరి బాలకృష్ణ రాజకీయంగా ఎలాంటి పదవి కోరుకోరు. కానీ తనకు ప్రాధాన్యత కోరుకోవడంలో మాత్రం ముందుంటారు.అదే ఈరోజు జరిగింది. శాంతి భద్రతల విషయంలో అసెంబ్లీలో జరిగిన చర్చలో కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో నాటి ముఖ్యమంత్రి జగన్ ను సినీ ప్రముఖులు కలిసేందుకు వచ్చారని, అయితే అప్పుడు జగన్ అపాయింట్ మెంట్ ఇవ్వకపోవడంతో ఇంటికి వచ్చిన సినీ ప్రముఖులు నాటి సినీ ఫొటోగ్రఫీ మంత్రి పేర్ని నానికి చెప్పారు. తర్వాత తాను ఇంతమందిని తీసుకు వస్తే ఎందుకు ఆయన కలవడం లేదని గట్టిగా అడిగిన తర్వాత జగన్ అపాయింట్ మెంట్ ఇచ్చారని కామినేని శ్రీనివాస్ తఅన్నారు. దీనికి నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ కామినేనిశ్రీనివాస్ అసెంబ్లీలో అబద్ధాలు చెబుతున్నారన్నారు. చిరంజీవి గట్టిగా మాట్లాడితే నాడు సైకో జగన్ అపాయింట్ మెంట్ ఇచ్చారనడం అబద్ధమని తెలిపారు. చిరంజీవి కాదు గదా ఎవరూ అడగలేదని నందమూరి బాలకృష్ణ గట్టిగా అన్నారు. చుక్కలు చూపిస్తున్నారుగా తొమ్మిదో ప్లేస్ లోనా? అలాగే ఫిలిం డెవలెప్ మెంట్ కోసం జాబితాను తయారు చేయాలని తనకు ఒక ఆహ్వాన పత్రం వచ్చిందని, అందులో తన పేరును తొమ్మిదో సంఖ్యలో ఉందని నందమూరి బాలకృష్ణ అన్నారు. నా పేరును తొమ్మిదో ప్లేస్ లో చేర్చిందెవరు? మమ్మల్ని గౌరవించరా? అంటూ ప్రస్తుత టూరిజం సినిమా టోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ ను నేరుగా సభలో ప్రశ్నించారు. బాలయ్య సభలో ఇలా వ్యవహరించడానికి తనలో ఇన్నాళ్లు దాచుకున్న బాధను అసెంబ్లీలో వెళ్లగక్కారన్నారు. తాను పవన్ కల్యాణ్ కంటే రాజకీయంగా, సినీరంగలో సీనియర్ నని నందమూరి బాలకృష్ణ చెప్పీ చెప్పకుండానే సభలో ఉన్న అందరికీ చెప్పే ప్రయత్నం చేశారని సభలో ఉన్న ఎమ్మెల్యేలు చర్చించుకుంటునునారు.



# కొత్తగా కారవాన్ పార్క్




విశాఖపట్టణం, సెప్టెంబర్ 26, రాష్ట్రంలో పర్యాటక రంగం అభివృద్ధి కోసం ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. అందులో భాగంగా ఏజెన్సీ ప్రాంతాలలో కారవాన్ పార్కుల ఏర్పాటుకు ఆలోచనలు చేస్తోంది. ఈ క్రమంలోనే అల్లూరి జిల్లా లంబసింగి వద్ద కారవాన్ పార్క్ ఏర్పాటు కోసం ప్రయత్నాలు మొదలయ్యాయి. ఇప్పటికే తాజంగి సమీపంలో భూమిని గుర్తించగా.. పర్యాటక శాఖ సీనియర్ అధికారులు ఇటీవల ఈ ప్రాంతంలో పర్యటించి కారవాన్ పార్కు ఏర్పాటు సాధ్యాసాధ్యాలను పరిశీలించారు. కారవాన్ పార్కుల ద్వారా పర్యాటకులను ఆకర్షించడమే కాకుండా స్థానికంగా ఉపాధి అవకాశాలు పెంచాలనేది ప్రభుత్వం ఉద్దేశం.ఏపీలో పర్యాటక రంగం అభివృద్ధి కోసం ప్రభుత్వం కొత్త ఆలోచనలు చేస్తోంది. అందులో భాగంగా కారవాన్ పార్కుల ఏర్పాటు తెరపైకి వచ్చింది. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాలలో కారవాన్ పార్కుల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ఇక ఆంధ్రా కశ్మీర్‌గా పేరొందిన లంబసింగి కి పెద్ద సంఖ్యలో పర్యాటకులు వస్తుంటారు. ముఖ్యంగా ఈ వానకాలంలో లంబసింగి అందాలు కొత్త రూపు సంతరించుకుంది. ఈ అందాలను చూడటానికి, ఆస్వాదించడానికి ప్రకృతి ప్రేమికులు ఎక్కడెక్కడి నుంచో వస్తుంటారు. ఈ నేపథ్యంలో లంబసింగిని మరింత అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. అందులో భాగంగా లంబసింగిలో పర్యాటకులను ఆకర్షించేందుకు కారవాన్ పార్కు ఏర్పాటు చేయాలని ప్రణాళికలు రచించింది.ఈ నేపథ్యంలో కలెక్టర్ దినేష్ కుమార్ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. లంబసింగిలో కారవాన్ పార్క్ ఏర్పాటు కోసం తాజంగి సమీపంలోని ఒక ఎకరా ప్రభుత్వ భూమిని అధికారులు కేటాయించారు. ఈ నేపథ్యంలో ప్రతిపాదిత స్థలాన్ని ఏపీ పర్యాటక శాఖ సీనియర్ ప్రాజెక్టు అధికారులు ఇటీవల పరిశీలించారు. కారవాన్ పార్కు ఏర్పాటుకు ఉన్న సాధ్యాసాధ్యాలను పరిశీలించారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఎంపిక చేసిన ప్రాంతాల్లో కారవాన్ పార్కులు ఏర్పాటు చేయాలనే ఆలోచనలో ఉన్నారు. ఏజెన్సీలో కారవాన్ పార్కుల ఏర్పాటు కోసం మొత్తం ఐదు ప్రాంతాలను గుర్తించినట్లు కలెక్టర్ వెల్లడించారు. పాడేరు డివిజన్‌లో మూడు చోట్ల, రంపచోడవరంలో రెండుచోట్ల కారవాన్ పార్కుల ఏర్పాటు కోసం స్థలాలు గుర్తించామని తెలిపారు. అలాగే అల్లూరి జిల్లాలో మొత్తం 147 హోంస్టేలు ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ వివరించారు.మరోవైపు వివిధ రాష్ట్రాలలో అమలవుతున్న కారవాన్ టూరిజం పాలసీలను అధ్యయనం చేసిన తర్వాత ఏపీ ప్రభుత్వం కారవాన్ టూరిజం పాలసీ తేసుంది. కారవాన్ టూరిజం పాలసీలో భాగంగా కారవాన్ పార్కులు ఏర్పాటు చేయనున్నారు. అరకు , భీమిలి వంటి ఏజెన్సీ ప్రాంతాల్లో వీటిని ఏర్పాటు చేస్తారు. గతంలో ఎన్నడూ చూడని ప్రాంతాలకు కూడా సందర్శకులను తీసుకువెళ్లేలా ఈ కారవాన్ పార్కులు ఉపయోగపడతాయని అధికారులు చెప్తున్నారు. కావాలనుకున్నప్పుడు విశ్రాంతి తీసుకునేలా ఈ వాహనాలు ఏర్పాటు చేస్తారు. ఇందులో వసతి సౌకర్యాలు, పార్కింగ్ స్థలం ఏర్పాటు చేయనున్నారు. వాకింగ్ ట్రాక్‌లు, సిట్-అవుట్, బ్యాడ్మింటన్ కోర్టులు వంటి ప్రదేశాలు, తాగునీరు, విద్యుత్ వంటి ప్రాథమిక సౌకర్యాలు అందుబాటులో ఉంచుతారు. అడవులలోని సుందరమైన ప్రదేశాలు, ప్రాంతాలకు సమీపంలో ఈ కారవాన్ పార్కులను అభివృద్ధి చేస్తారు.

## అమరావతిలో సీఆర్డీఏ సొంత భవనం

అమరావతి సెప్టెంబర్ 26, అమరావతి సరికొత్త సంచలనాలకు వేదికగా మారుతోంది. అమరావతి లోని సచివాలయ ప్రాంగణంలో 16,000 మందికి పైగా ఉపాధ్యాయులకు నియామక పత్రాలను అందజేయనున్నారు. ఇప్పటికే రాష్ట్రం నలుమూలల నుంచి ఉపాధ్యాయులుగా ఎంపికైన వారు, వారి కుటుంబ సభ్యులు అమరావతి చేరుకున్నారు. అమరావతిలో జరుగుతున్న నిర్మాణాలను ఎక్కువమంది పరిశీలించారు. ఈ కార్యక్రమంతో అమరావతి పునర్నిర్మాణ పనుల గురించి, అక్కడ ప్రగతి గురించి మరింత ప్రచారం జరగనుంది. సాధారణంగా విద్యాధికులు, ఉద్యోగులు కూటమి ప్రభుత్వం పట్ల సానుకూలంగా ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు భారీ డీఎస్సీ నియామకంతో అభ్యర్థులు సైతం సంతృప్తితో ఉన్నారు. కచ్చితంగా వారు అమరావతి రాజధాని నిర్మాణం విషయంలో సానుకూల ప్రచారం చేస్తారని కూటమి ప్రభుత్వం భావిస్తోంది. అందుకే అమరావతి కేంద్రంగా నియామక పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలుస్తోంది.ప్రస్తుతం అమరావతిలో సిఆర్డిఏ కార్యాలయంఅందుబాటులోకి వచ్చింది. దసరాకు ఈ నూతన కార్యాలయ భవనాన్ని ప్రారంభించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. అడుగడుగునా ఆధునిక నిర్మాణ శైలి, ఆకట్టుకునే ఇంటీరియర్స్, సిబ్బంది కోసం వర్క్ స్టేషన్లు.. ఇలా సకల సౌకర్యాలతో సిఆర్డిఏ ప్రధాన కార్యాలయం సిద్ధమవుతోంది. సీడ్ యాక్సిస్ రోడ్డు పక్కన.. రాయపూడి సమీపంలో ఈ భవనం దాదాపు పూర్తయింది. అమరావతిలో నియామక పత్రాలు అందుకునేందుకు వచ్చిన అభ్యర్థులు, వారి కుటుంబ సభ్యులు సీఆర్డీఏ ప్రధాన కార్యాలయాన్ని చూసి ఆశ్చర్యపోతున్నారు. మిగతా నిర్మాణాలను సైతం చూస్తున్నారు.అమరావతి రాజధాని నిర్మాణ పనులను పర్యవేక్షించేది సిఆర్డిఏ. అటువంటి విభాగానికి ప్రత్యేక భవనం ఉండాలని భావించింది టిడిపి ప్రభుత్వం. సిఆర్డిఏ ప్రాజెక్టు కార్యాలయ పనులు ప్రారంభించింది. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ భవన నిర్మాణ పనులు ఆగిపోయాయి. కానీ 2024 ఎన్నికల కు ముందు వైసీపీ ప్రభుత్వం హడావిడి చేసింది. కానీ పూర్తి చేయలేకపోయింది. టిడిపి కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత అమరావతి పునర్నిర్మాణ పనులకు సీఎం చంద్రబాబు ఎక్కడి నుంచే శ్రీకారం చుట్టారు. పది నమూనాలు తయారు చేసి వెబ్సైట్లో ఉంచారు. ప్రజల నుంచి ఓటింగ్ కోరారు. ఎక్కువమంది ఏ నమూనాకు ఓటు వేశారో దాని ప్రకారం భవనం ఎలివేషన్ రూపొందించారు. కార్యాలయ ముఖద్వారానికి సంబంధించి లైటింగ్ డిజైన్ సైతం ఓటింగ్ పెట్టారు. అయితే సి ఆర్ డి ఏ భవనం లో ప్రతి విభాగం ప్రత్యేకమైనదే. కార్యాలయం ముందు భాగంలో ఎత్తైన జాతీయ జెండా పోస్ట్ ఏర్పాటు చేశారు. శబ్దాన్ని నియంత్రించేందుకు అంతర్గతంగా బాఫీల్ సీలింగ్ నిర్మించారు. ప్రస్తుతం ఈ భవనం అమరావతిలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ఈ దసరాకు భవనం ప్రారంభించేలా ప్రభుత్వం చర్యలు చేపడుతున్నట్లు తెలుస్తోంది. అమరావతిలో ఉపాధ్యాయ నియామక పత్రాలు అందుకునేందుకు వెళ్తున్నవారు భవనాన్ని చూసి ఆశ్చర్యపోతున్నారు.

## ఏపీకి క్యూ కడుతున్న ఐటీ సంస్థలు

విశాఖపట్టణం, సెప్టెంబర్ 26, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మరో అంతర్జాతీయ సంస్థ రానుందా అంటే అవుననే సమాధానాలు వస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఇప్పటికే పలు ఐటీ సంస్థలు ముందుకు వచ్చిన సంగతి తెలిసిందే. విశాఖ వేదికగా గూగుల్ డేటా సెంటర్, టీసీఎస్ క్యాంపస్, కాగ్నిజెంట్ వంటి సంస్థలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. తాజాగా మరో అంతర్జాతీయ ఐటీ సంస్థ ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపిస్తున్నట్లు తెలిసింది. యాక్సెంచర్ సంస్థ ఏపీలో కొత్త క్యాంపస్ ఏర్పాటు చేయడానికి ఆసక్తి చూపుతున్నట్లు ప్రముఖ వార్తా సంస్థ రాయిటర్స్ వెల్లడించింది. ఈ క్యాంపస్ ఏర్పాటు ద్వారా 12 వేల మందికి ఉద్యోగ అవకాశాలు దక్కుతాయని వెల్లడించింది. విశాఖపట్నం వేదికగా యాక్సెంచర్ కొత్త క్యాంపస్ ఏర్పాటు చేయాలనే ఆలోచనలో ఉన్నట్లు రాయిటర్స్ సంస్థ పేర్కొంది. ఈ ప్రతిపాదనలు ప్రస్తుతం చర్చల దశలోనే ఉన్నాయని.. అనుమతులు లభించడానికి మరికొంత సమయం పడుతుందని తెలిపింది.మరోవైపు టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి సంస్థలు కూడా విశాఖలో పెట్టుబడులు పెడుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ఏపీ ప్రభుత్వం వాటికి 99 పైసలకే ఎకరం చొప్పున భూములు కేటాయించింది. ఈ నేపథ్యంలోనే యాక్సెంచర్ సంస్థ కూడా విశాఖలో కొత్త క్యాంపస్ ఏర్పాటుకు ప్రతిపాదనలు చేసినట్లు సమాచారం. క్యాంపస్ ఏర్పాటు కోసం విశాఖలో పది ఎకరాలు భూమి కావాలని ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిసింది. యాక్సెంచర్ ప్రతిపాదనలను ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు సమాచారం. అయితే దీనిపై యాక్సెంచర్ సంస్థ నుంచి ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు.మరోవైపు విశాఖకు టీసీఎస్, కాగ్నిజెంట్ సంస్థల రాకతో 20 వేల ఉద్యోగాలు లభిస్తాయని అధికారులు చెప్తున్నారు. కాగ్నిజెంట్ 183 మిలియన్ డాలర్లు, టీసీఎస్ 154 మిలియన్ డాలర్లు పెట్టుబడులు పెడుతున్నాయి. అటు తర్లువాడలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు చేయనున్న సంగతి తెలిసిందే. ఆసియాలోనే అతిపెద్ద డేటా సెంటర్‌ను గూగుల్ తర్లువాడలో ఏర్పాటు చేయనుంది. ఆ రకంగా విశాఖపట్నానికి ఐటీ సంస్థలు తరలి వస్తున్నాయని అధికారులు చెప్తున్నారు. ఇక గూగుల్ డేటా సెంటర్ కోసం సింగపూర్ నుంచి సముద్రంలో కేబుల్స్ తీసుకురావాలనే ఆలోచనలో అధికారులు ఉన్నారు. మొత్తానికి ఏపీ ఆర్థిక రాజధానిగా విశాఖను తీర్చదిద్దాలనే ప్రభుత్వ లక్ష్యం దిశగా అడుగులు పడుతున్నాయి.

## కోళ్లలతో నిండిపోయిన పోలీస్ స్టేషన్

ఏలూరు, సెప్టెంబర్ 26, పశ్చిమగోదావరి జిల్లా ఆకివీడు పోలీస్ స్టేషన్ కోడిపుంజులతో నిండిపోయింది. కోడిపుంజుల కొక్కొరొక్కో శబ్ధాలతో ఆకివీడు పోలీస్ స్టేషన్ మార్మోగింది. దీంతో స్టేషన్‌కు వచ్చిన వారంతా ఈ దృశ్యాన్ని ఆసక్తిగా గమనించారు. అయితే గత కొంతకాలంగా ఈ ప్రాంతంలో కోడిపుంజుల చోరీలు జరుగుతున్నాయి. దీనిపై కోడిపుంజుల పెంపకందారులు ఫిర్యాదు చేశారు. ఈ కేసు విచారణ చేపట్టిన పోలీసులు ఓ దొంగను అదుపులోకి తీసుకుని అతని వద్ద నుంచి 27 కోడిపుంజులు స్వాధీనం చేసుకున్నారు. వాటిని ఇలా స్టేషన్‌లో ఉంచారు.సాధారణంగా పోలీస్ స్టేషన్‌కు వెళ్తే ఏం కనిపిస్తాయ్.. పోలీసులు, ఖాకీ చొక్కాలు, ఖైదీలు, నిందితులు, బాధితులు ఇలా వీరంతా కనిపిస్తారు.. తమ సమస్యలు చెప్పుకునేందుకు కొందరు.. తమను ఇబ్బంది పెడుతున్న వారి గురించి ఫిర్యాదులు చేసేందుకు మరికొందరు.. న్యాయం కావాలని కొందరు, అన్యాయం చేస్తున్నారని మరికొందరు.. పోలీస్ స్టేషన్లను ఆశ్రయిస్తూ ఉంటారు. సివిల్, క్రిమినల్ కేసులను పరిష్కరిస్తూ సమాజంలో శాంతిభద్రతలను పర్యవేక్షిస్తుంటారు పోలీసులు.. కానీ అదేం విచిత్రమో.. ఆ పోలీస్ స్టేషన్‌కు వెళ్తే మాత్రం కోడిపుంజులు దర్శనమిస్తున్నాయి. కొక్కొరొక్కో అనే శబ్ధాలతో పోలీస్ స్టేషన్ ప్రాంగణం మార్మోగుతోంది.. అదేంటీ పోలీస్ స్టేషన్‌లో కోడిపుంజులు ఏం చేస్తున్నాయనేదీ తెలుసుకోవాలంటే పూర్తి కథనంలోకి వెళ్లాల్సిందే.పశ్చిమగోదావరి జిల్లా.. అతిథి గౌరవాలకు, సంక్రాంతి పండగ శోభకు పెట్టింది పేరు. ఇక కోడిపందేల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. సంక్రాంతి పండుగ మూడు రోజులు బరిలోకి దిగి కోడి తొడకొట్టాల్సిందే. ఈ నేపథ్యంలో ఈ ప్రాంతంలో కోడిపుంజుల పెంపకం ఎక్కువ. అయితే ఈ మధ్యకాలంలో జిల్లాలో కోడిపుంజుల చోరీలు మొదలయ్యాయి. ఆకివీడు , చెరుకుమిల్లి, అయిభీమవరం, పెదకాపవరం, కాళ్ల ఉండి మండలాల పరిధిలో గత కొన్ని రోజులుగా మేలు జాతి రకపు కోడి పుంజులు దొంగతనానికి గురయ్యాయి. ఈ నేపథ్యంలో కోడి పుంజుల పెంపకందారులు తమ కోడిపుంజులను ఎవరో దొంగలు చోరీ చేశారంటూ పోలీసులను ఆశ్రయించారు. సుమారుగా 50 కోడిపుంజులను దొంగతనం చేశారంటూ పోలీసులకు ఫిర్యాదు చేశారు.దీంతో పోలీసులు ఈ కోడిపుంజుల దొంగల మీద ప్రత్యేక దృష్టి సారించారు. ఆకివీడు ఎస్సై నాగరాజు ఈ కేసును విచారించారు. ఈ క్రమంలోనే కోడిపుంజులను చోరీ చేస్తు?న్న ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి 27 కోడిపుంజులు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న ఈ 27 కోడిపుంజులను ఆకివీడు పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉంచారు. దీంతో పోలీస్ స్టేషన్ ప్రాంగణమంతా కోడిపుంజుల కొక్కొరొక్కోలతో మార్మోగుతోంది. పోలీస్ స్టేషన్‌కు వచ్చీపోయే వారు కూడా వీటిని ఆసక్తిగా చూస్తున్నారు. స్వాధీనం చేసుకున్న కోడిపుంజుల యజమానులకు తిరిగి వాటిని అప్పగించే వరకూ ఈ బాధలు తప్పేట్లు లేవని పోలీసులు అనుకుంటున్నారట.

## ఏపీలో 23వేల ఎకరాల్లో ఇండస్ట్రియల్ పార్క్

అనంతపురం సెప్టెంబర్ 26, సత్యసాయి జిల్లాలో 23 వేల ఎకరాల్లో భారీ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు కానుంది. కొడికొండ చెక్‌పోస్టు వద్ద లేపాక్షి నాలెడ్జ్ హబ్‌కు కేటాయించిన భూములను కలుపుతారు. 16 రకాల పరిశ్రమల కోసం జోన్లుగా విభజిస్తారు. లీ అండ్ అసోసియేట్స్ మాస్టర్‌ప్లాన్ రూపొందిస్తోంది. బెంగళూరుకు దగ్గరగా ఉండటంతో ఐటీ పరిశ్రమలకు అనుకూలంగా ఉంటుందని భావిస్తున్నారు. భూసేకరణకు ప్రభుత్వం రూ.2 వేల కోట్లు మంజూరు చేసింది.ఆంధ్రప్రదేశ్‌లో మరో భారీ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకానుంది. ఏకంగా 23వేల ఎకరాల్లో ఈ మెగా పార్క్‌ను అభివృద్ధి చేయనున్నారు. శ్రీసత్యసాయి జిల్లాలో కొడికొండ చెక్‌పోస్టు సరిహద్దులో ఈ పార్కు ప్లాన్ చేస్తుండగా.. లేపాక్షి నాలెడ్జ్ హబ్‌కు గతంలో కేటాయించిన భూములను కూడా ఇందులో కలుపుతారు. మొత్తం 16 రకాల పరిశ్రమల కోసం జోన్లుగా విభజిస్తారు. లీ అండ్ అసోసియేట్స్ సంస్థ ఈ పార్కుకు మాస్టర్‌ప్లాన్ తయారు చేస్తోంది. లేపాక్షికి గతంలో ఇచ్చిన 8,844 ఎకరాలు పోగా మిగిలిన భూమిని సేకరిస్తున్నారు. టేకులోడు దగ్గర 2 వేల ఎకరాల భూమిని సేకరించేందుకు ఏపీఐఐసీ ప్రక్రియను మొదలుపెట్టింది. ఈ పార్కులో స్పేస్, ఏరోస్పేస్, ఎలక్ట్రానిక్స్, డ్రోన్, ఐటీ వంటి పరిశ్రమలు ఉంటాయి. అధికారులు ఈ మేరకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. విశాఖ నగరానికి మాస్టర్‌ప్లాన్ అందించిన లీ అండ్ అసోసియేట్స్ సంస్థకు మాస్టర్ ప్లాన్ బాధ్యతను అప్పగించారు.ఈ భారీ పారిశ్రామిక పార్కు కోసం దాదాపు 14 వేల ఎకరాల భూమిని సేకరించాలని ఏపీఐఐసీ భావిస్తోంది. భూమి సేకరణకు రూ.800 కోట్లు అవసరం అవుతాయని అంచనా వేస్తున్నారు.

# మంత్రులను నిలదీస్తున్న ఎమ్మెల్యేలు

విజయవాడ, సెప్టెంబర్ 26, ఏపీలో ఆసక్తికర రాజకీయ పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ప్రస్తుతం శాసనసభ సమావేశాలు జరుగుతున్నాయి. మరోవైపు శాసనమండలిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గట్టిగానే వాయిస్ వినిపిస్తోంది. శాసనసభకు మాత్రం వైసీపీ ఎమ్మెల్యేలు హాజరు కావడం లేదు. తమకు ప్రతిపక్ష హోదా ఇస్తేనే సభలో అడుగు పెడతానని జగన్మోహన్ రెడ్డి తేల్చి చెబుతున్నారు. ఈ తరుణంలో విపక్షం లేకపోవడంతో శాసనసభ అంత రక్తి కట్టించడం లేదు. అయితే గత రెండు రోజులుగా జరుగుతున్న సమావేశాల తీరు చూస్తుంటే మాత్రం.. అధికార కూటమిలోనే కొన్ని పార్టీలు ప్రతిపక్ష పాత్ర పోషిస్తుండడం విశేషం. ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలు జనసేన మంత్రులను.. టిడిపి మంత్రులను జనసేన ఎమ్మెల్యేలు ప్రశ్నలు సంధిస్తున్నారు. శాఖల పరమైన వైఫల్యాలను ఎండగడుతున్నారు. నిలదీసినంత పని చేస్తున్నారు. అయితే ప్రజా సమస్యల రూపంలోనే ఈ ప్రశ్నలు లేవనెత్తుతుండగా.. ఈ ప్రభావం కూటమిపై పడుతుందన్న ఆందోళన అన్ని పార్టీల్లో ఉంది.కూటమి అధికారంలోకి వచ్చి 15 నెలలు అవుతోంది. మరో 15 ఏళ్ల పాటు కూటమి ఇలానే కొనసాగుతుందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తేల్చి చెబుతున్నారు. అయితే దీనిపై ఎక్కడైనా జనసేన నేతలు మాట్లాడితే చర్యలకు ఉపక్రమిస్తున్నారు. కూటమి ధర్మానికి విఘాతం కల్పించిన చాలామంది ఇన్చార్జిలపై వేటు వేశారు కూడా. అయితే క్షేత్రస్థాయిలో పరిస్థితిని అదుపులోకి తెచ్చినా.. శాసనసభలో వ్యవహారం చూస్తుంటే మాత్రం రెండు పార్టీల మధ్య సమన్వయం దెబ్బతింటుందన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి. ఒకరిపై ఒకరు ప్రశ్నలు వేసుకుంటూ సమాధానాలు రాబెడుతున్నారు. ఈ క్రమంలో కొంతమంది ఎమ్మెల్యేల తడబాటు కూడా కనిపిస్తోంది. అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు లేకపోవడంతో.. కూటమి ఎమ్మెల్యేలే ప్రతిపక్ష పాత్ర పోషిస్తుండడం విశేషం.రెండు రోజుల కిందట శాసనసభలో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు సంచలన వ్యాఖ్యలు చేశారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డుపై విమర్శలు చేశారు. ఏదైనా పనిపై పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులను సంప్రదిస్తే.. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కార్యాలయం నుంచి ఆదేశాలు రావాలని చెబుతున్నారని.. ఇదేం తీరు అని ప్రశ్నించారు. అయితే దీనిపై పవన్ కళ్యాణ్ సైతం సానుకూలంగా స్పందించారు. సరైన జవాబు ఇచ్చారు. అయితే టిడిపి ఎమ్మెల్యే ఏకంగా డిప్యూటీ సీఎం ను ప్రశ్నించడం ఏంటనేది జనసైనికుల నుంచి వినిపిస్తున్న మాట. బోండా ఉమా ఉద్దేశపూర్వకంగానే ప్రశ్నించారని.. గతంలో కూడా పవన్ కళ్యాణ్ పై ఆయన అనుచిత వ్యాఖ్యలు చేసిన సందర్భాలను గుర్తు చేస్తున్నారు జనసైనికులు.టిడిపి సీనియర్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరిరేషన్ మాఫియా పై మాట్లాడారు. పౌర సరఫరాల శాఖ పనితీరు మెరుగు పడలేదని ఆక్షేపించారు. రేషన్ బియ్యం విషయంలో ప్రభుత్వం గత ప్రభుత్వ వైఖరిని అనుసరిస్తోందని పరోక్ష వ్యాఖ్యలు చేశారు. పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ దీంతో ఇరకాటంలో పడ్డారు. వాస్తవానికి పౌరసరఫరాల శాఖ మంత్రిగా నాదెండ్ల మనోహర్ దూకుడుగా వ్యవహరిస్తున్నారు. రేషన్ బియ్యం మాఫియాను కట్టడి చేసేందుకు కఠిన చర్యలు ఉపకమిస్తున్నారు. అయినా సరే సీనియర్ ఎమ్మెల్యే గా ఉన్న గోరంట్ల బుచ్చయ్య చౌదరి అలా వ్యాఖ్యలు చేయడం ఏంటని జనసైనికులు ప్రశ్నిస్తున్నారు. ఉద్దేశపూర్వకంగానే చేశారని అనుమానిస్తున్నారు.ఇంకోవైపు తాడేపల్లిగూడెం జనసేన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ టిడిపి మంత్రులకు భిన్న ప్రశ్నలు వేశారు. వారి శాఖల పనితీరుపై అసహనం వ్యక్తం చేశారు. తన నియోజకవర్గంలో రహదారులు బాగా లేవని.. కాంట్రాక్టర్ను అడిగితే గతంలో పెండింగ్లో ఉన్న బిల్లులు చెల్లిస్తే రోడ్ల మరమ్మత్తులు చేపడతామని అన్నారని.. మన ప్రభుత్వం రహదారులను బాగు చేయకపోతే ప్రజల్లో చెడ్డ పేరు తెచ్చుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. తద్వారా రాష్ట్రవ్యాప్తంగా రహదారులు మెరుగు పడటం లేదని జనసేన ఎమ్మెల్యే వ్యాఖ్యానించి ప్రభుత్వాన్ని ఇరకాటం లో పెట్టారు. అయితే ఇవి ప్రజా సమస్యలుగా చూస్తే పర్వాలేదు.. కానీ మిత్రపక్ష మంత్రులపై నిలదీసినంత పని చేస్తుండడం అనుమానాలకు తావిస్తోంది. ఇది ఎంతవరకు వెళ్తుందో నన్న అనుమానం కలుగుతోంది. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# రాగి లేదా స్టీల్ బాటిల్.. ఎందులో నీళ్లు తాగితే ఆరోగ్యానికి మంచిది..?



ఉదయం నిద్ర లేచిన దగ్గర్నుంచి రాత్రి పడుకునే వరకు మనం అధికంగా తీసుకునేది నీళ్లు. గంటకోసారి ఎన్నో కొన్ని నీళ్లు తాగుతూనే ఉంటాం. నీళ్లు తాగడం వల్ల చాలా రకాల సమస్యలు నుంచి బయటపడవచ్చు. నీళ్లు అధికంగా తాగడం వల్ల మెదడు పనితీరు మెరుగవటమే కాక ఉత్సాహం పెరుగుతుంది. ఇక ప్రస్తుతం వర్షాకాలం నడుస్తోంది. వర్షాకాలంలో నీరు ఎక్కువగా కలుషితమయ్యే అవకాశం ఉంది. మురికి నీరు తాగునీటి వనరులలోకి ప్రవేశించడం ద్వారా అనారోగ్యాల ముప్పు పెరుగుతుంది. అందుకే సురక్షితమైన, శుద్ధి చేసిన నీటిని మాత్రమే తాగడం చాలా ముఖ్యమని నిపుణులు చెబుతున్నారు. అయితే మనం నీరు తాగే బాటిల్ కూడా ముఖ్యమేనని వైద్యులు చెబుతున్నారు. ప్లాస్టిక్ బాటిళ్లలో తాగితే అనేక అనారోగ్య సమస్యలు వస్తాయని వివరిస్తున్నారు. ఈ క్రమంలో ఈ మధ్య కాలంలో రాగి, స్టీల్ బాటిళ్లను ఎక్కువగా వాడుతున్నారు. మరి ఈ రెండిట్లో ఏ బాటిల్ బెస్ట్? అని చూస్తే.. రాగి బాటిల్?లో సుమారు 6-8 గంటల పాటు నీటిని ఉంచడం వల్ల అందులోని పోషక గుణాలు వాటర్?లో కలిసిపోతాయని వైద్యులు అంటున్నారు. అలాగే రాగిలో అనేక యాంటీ మైక్రోబయల్ గుణాలు ఉంటాయని అవి శరీరానికి ఎంతో మంచిదని చెబుతున్నారు. ఇది బాడీలోని బ్యాక్టీరియాను చంపి రోగ నిరోధక శక్తిని పెంచుతుందని చెబుతున్నారు. లెస్ స్టీల్ బాటిల్స్ కూడా?ఆరోగ్యానికి సురక్షితమని వైద్యులు వివరిస్తున్నారు. ప్లాస్టిక్ బాటిళ్ల కంటే స్టీల్ బాటిల్ ఉత్తమం అని చెబుతున్నారు. ఇంకా తుప్పు పట్టకుండా చాలా రోజుల పాటు మన్నికగా ఉంటుందని అంటున్నారు. అలాగే స్టీల్ బాటిల్స్ చల్లటి, వేడి నీటిని వాటి ఉష్ణోగ్రతలు తగ్గకుండా చాలా సమయం ఉంచుతుందంటున్నారు.

# జస్ట్.. ఓ అల్లం ముక్కను వాడి చూడండి చాలు

ఈ వర్షాకాలంలో ఇమ్యూనిటీని పెంచడానికి అల్లం అద్భుతంగా పనిచేస్తుంది. ఇందులో ఉండే యాంటీఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. వర్షాకాలంలో తరచుగా వచ్చే ఇన్ఫెక్షన్ల నుంచి శరీరాన్ని రక్షించడానికి అల్లం చాలా సహాయపడుతుంది. వర్షాకాలంలో జీర్ణక్రియ మందగించి, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు వస్తూ ఉంటాయి. అల్లం జీర్ణ ఎంజైమ్‌లను ఉత్తేజపరచి, జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. దీంతో అజీర్తి, గ్యాస్, వికారం వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. చలికాలంలో వచ్చే జలుబు, దగ్గు, గొంతు నొప్పి వంటి వాటికి అల్లం ఒక అద్భుతమైన ఔషధం. దీనిలోని యాంటీమైక్రోబియల్ లక్షణాలు శ్వాసకోశ ఇన్ఫెక్షన్లను తగ్గించి, గొంతు మంటను తగ్గిస్తాయి. తేమతో కూడిన వాతావరణం కీళ్ల నొప్పులు, ఆర్థరైటిస్ లక్షణాలను తీవ్రతరం చేయవచ్చు. అల్లంలోని



యాంటీ-ఇన్ఫ్లమేటరీ గుణాలు కీళ్ల నొప్పులు, వాపులను తగ్గించి, ముఖ్యంగా తేమ వాతావరణంలో సహజ ఉపశమనాన్ని అందిస్తాయి. అల్లం రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది, రక్తం గడ్డకట్టడాన్ని నిరోధిస్తుంది. వర్షాకాలంలో శారీరక శ్రమ తగ్గడం వల్ల రక్త ప్రసరణ మందగిస్తుంది. ఈ సమయంలో అల్లం శరీరాన్ని వెచ్చగా, శక్తివంతంగా ఉంచడంలో సహాయపడుతుంది.' వర్షాకాలంలో జీవక్రియ మందగించి, శరీరంలో విష పదార్థాలు పేరుకుపోతాయి. అల్లం సహజ డిటాక్సిఫైయర్‌గా పనిచేసి, హానికరమైన పదార్థాలను బయటకు పంపుతుంది. అలాగే కాలేయ పనితీరుకు కూడా మద్దతు ఇస్తుంది. ంటలవతీబితిబవఎవనిబి చల్లని వర్షాకాలంలో శరీర ఉష్ణోగ్రతను నియంత్రించడానికి అల్లం చాలా మంచిది. ఇది శరీరాన్ని వెచ్చగా ఉంచి, ఆకస్మిక ఉష్ణోగ్రత మార్పుల నుండి రక్షిస్తుంది. తేమతో కూడిన వర్షాకాల వాతావరణం బ్యాక్టీరియా వృద్ధికి అనుకూలం. అల్లంలోని శక్తివంతమైన యాంటీబాక్టీరియల్ లక్షణాలు ఆహారం, నీటి ద్వారా వచ్చే వ్యాధుల నుండి శరీరాన్ని రక్షించడంలో ప్రభావవంతంగా పనిచేస్తాయి.

# ప్రతిరోజూ ఈ లడ్డూ గానీ తింటున్నారా- తయారీ విధానం ఈజీ



శరీరానికి ప్రోటీన్ చాలా అవసరం. ఇది ఎనర్జీని అందించడమే కాకుండా, కండరాల పెరుగుదలకు సహాయపడుతుంది. కొందరు ఖరీదైన ప్రోటీన్ పౌడర్లను వాడి కండరాలను బలోపేతం చేయడానికి ప్రయత్నిస్తుంటారు. ఇంట్లోనే ప్రోటీన్ లడ్డూలను తయారుచేసుకుని తినడం వల్ల ఎటువంటి దుష్ప్రభావాలు ఉండవు. పైగా ఆరోగ్యానికి ఎన్నో ప్రయోజనాలు కూడా. ఈ లడ్డూలలో ప్రోటీన్, ఫైబర్, విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి బరువును నియంత్రించడంలో సహాయపడతాయి, జీర్ణవ్యవస్థను బలోపేతం చేస్తాయి. రోజువారీ పనుల్లో బిజీగా ఉంటూ, సరైన సమయానికి ఆహారాన్ని తీసుకోకపోవడం వల్ల శరీరం త్వరగా అలసిపోతుంది. కావాల్సినంత ప్రొటీన్లు అందవు. దీని దుష్ప్రభావం ఇప్పటికిప్పుడు కనిపించకపోయినా..దీర్ఘకాలంలో దెబ్బతింటుంది. ఏ చిన్న పని చేసిన శరీరం త్వరగా అలసిపోవాల్సిన దశకు చేరుకుంటుంది. ఆ పరిస్థితి రాకుండా ముందుగానే నివారించుకోవడం మన చేతుల్లోనే ఉంది. ఇంట్లోనే లడ్డూల రూపంలో ప్రొటీన్లను తీసుకోవచ్చు. ఈ లడ్డూలు ప్రోటీన్, ఫైబర్, విటమిన్లతో నిండి ఉంటాయి. ఇది బరువును నియంత్రించడంలో సహాయపడుతుంది. జీర్ణవ్యవస్థను బలోపేతం చేస్తుంది. ఈ లడ్డూలు తయారుచేయడానికి కావలసిన పదార్థాలు.. ఒక కప్పు వేయించిన వేరుశెనగలు అర కప్పు వేయించిన పప్పులు (శనగలు) అర కప్పు బాదం పావు కప్పు గుమ్మడి గింజల' పావు కప్పు గింజలు లేని ఖర్జూరాలు రెండు చెంచాల కరిగించిన బెల్లం ఒక చెంచా నెయ్యి పావు చెంచా యాలకుల పొడి. తయారీ విధానం.. ముందుగా వేరుశెనగ, శనగలు, బాదం, గుమ్మడి గింజలను వేయించుకోవాలి. అవి చల్లబడిన తర్వాత, మిక్సర్‌లో వేసి మెత్తగా పొడి చేయాలి. తర్వాత, ఖర్జూరాలను 10 నిమిషాల పాటు వేడి నీటిలో నానబెట్టి, మిక్సర్‌లో వేసి మెత్తని పేస్ట్‌లా చేసుకోవాలి ఒక గిన్నెలో పొడి చేసిన మిశ్రమం, ఖర్జూరం పేస్ట్, కరిగించిన బెల్లం, యాలకుల పొడి వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమానికి కొద్దిగా నెయ్యి జోడించి చిన్న లడ్డూలను తయారు చేసుకోవాలి. ప్రతిరోజూ ఉదయం అల్పాహారం తర్వాత లేదా సాయంత్రం ఒక లడ్డూ తినాలి. దీనిని పాలతో కూడా తీసుకోవచ్చు. ఈ లడ్డూలు పిల్లలకు, పెద్దలకు కూడా ప్రయోజనకరమైనవి. బలహీనమైన శరీరాన్ని తిరిగి శక్తివంతం చేయడానికి ఇవి సహాయపడతాయి. మధుమేహం ఉన్నవారు బెల్లం పరిమాణాన్ని తగ్గించుకోవచ్చు. వేరుశెనగకు బదులుగా బాదం అయినా ఉపయోగించవచ్చు.

# ఖర్జూరంతో అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు - వీరికి మాత్రం..!!

ఖర్జూరం. అందరూ ఎక్కువగా ఇష్టపడతారు. ఖర్జూరాలను తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. కొందరికి ఖర్జూరాలను నేరుగా తింటే సరిగ్గా జీర్ణం కావు. అలాంటి వారు ఖర్జూరాలను నానబెట్టి తింటే ఎంతో ప్రయోజనం కలుగుతుంది. ఖర్జూరాలను నేరుగా తినడం కంటే నానబెట్టి తింటే ఎక్కువ లాభం ఉంటుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఖర్జూరాలను 3 లేదా 4 తీసుకుని రాత్రి పూట నీటిలో నానబెట్టాలి. వాటిని మరుసటి రోజు ఉదయం పరగడుపునే తినాలి. ఇలా రోజూ తినడం వల్ల అనేక లాభాలు ఉంటాయి. ఖర్జూరాల్లో గ్లూకోజ్, ఫ్రక్టోజ్, సూక్రోజ్ వంటి సహజసిద్ధమైన చక్కెరలు అధికంగా ఉంటాయి. కనుక ఉదయం వీటిని తింటే శరీరానికి తక్షణమే శక్తి లభిస్తుంది. రోజంతా శరీరంలో శక్తి స్థాయిలు అధికంగా ఉంటాయి. నీరసం, అలసట ఉండవు. బద్దకం పోతుంది. ఖర్జూరాలను తినడం వల్ల వాటిల్లో ఉండే ఫైబర్ జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. దీని వల్ల మలబద్దకం తగ్గుతుంది. నానబెట్టిన ఖర్జూరాలు ప్రీబయోటిక్ ఆహారంగా కూడా పనిచేస్తాయి. ఖర్జూరాలలో ఐరన్ అధిక మొత్తంలో ఉంటుంది. కనుక వీటిని రోజూ తింటే శరీరంలో హిమోగ్లోబిన్ స్థాయిలు పెరుగుతాయి. రక్తం వృద్ధి చెందుతుంది. రక్తహీనత తగ్గుతుంది. రక్తహీనత సమస్య ఉన్నవారికి నానబెట్టిన ఖర్జూరాలు ఎంతో మేలు చేస్తాయి. ఖర్జూరాలలో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది బీపీని నియంత్రిస్తుంది. గుండె



పనితీరు మెరుగు పడేలా చేస్తుంది. ఖర్జూరాలను తినడం వల్ల శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. అదే విధంగ ఖర్జూరా తీసుకోవటం వలన గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఖర్జూరాల్లో అధిక మొత్తంలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు మెదడు ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ఖర్జూరాల్లోని సహజసిద్ధమైన చక్కెరలు మెదడుకు కావల్సిన శక్తిని అందిస్తాయి. దీని వల్ల మెదడు చురుగ్గా ఉంటుంది. యాక్టివ్‌గా పనిచేస్తారు. ఆలోచనా సామర్థ్యం పెరుగుతుంది. ఖర్జూరాల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు మెదడు కణాలు ఆక్సీకరణ ఒత్తిడికి గురి కాకుండా చూస్తాయి. దీని వల్ల మెదడు ఆరోగ్యంగా ఉంటుంది. ఖర్జూరాల్లో ఎముకల ఆరోగ్యానికి అవసరం అయిన క్యాల్షియం, మెగ్నిషియం, ఫాస్ఫరస్ వంటి పోషకాలు అధికంగా ఉంటాయి. కనుక ఖర్జూరాలను రోజూ తింటే ఎముకలు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. నానబెట్టిన ఖర్జూరాలను తింటే లివర్, కిడ్నీలు శుభ్రంగా మారుతాయి. ఆయా అవయవాలు ఆరోగ్యంగా ఉంటాయి. ఇలా నానబెట్టిన ఖర్జూరాలను తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు.

# వీళ్లు జామ పండ్లు తింటే చాలా డేంజర్..!

జామ పండ్లను పేద వాడి యాపిల్ అని వైద్యులు చెబుతారు. దానికి కారణం.. యాపిల్ లో ఉండే పోషకాలలో చాలా వరకు జామ పండులో కూడా ఉంటాయి. మన ఇళ్లలో జామకాయలు అధికంగా లభ్యమవుతాయి. ఇక జామ పండ్లలో విటమిన్ సీ శాతం ఎక్కువగా ఉంటుంది. అలాగే ఫైబర్?, పొటాషియం స్థాయిలూ జామ పండ్లలో అధికంగా ఉంటాయి. అలాగే బరువు



తగ్గాలనుకునే వారికి జామ పండు సూపర్ ఛాయిస్ అని నిపుణులు చెబుతున్నారు. షుగర్?వ్యాధితో బాధపడేవారు తరచూ జామ పండు తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉండేలా చూసుకోవచ్చని డాక్టర్లు వివరిస్తున్నారు. అంతేకాక జామకాయలో ఉండే కాపర్, ఇతర మినరల్స్?థైరాయిడ్?జీవక్రియలు క్రమబద్ధం చేయడానికి హార్మోన్ల ఉత్పత్తికి ఎంతగానో సహాయపడతాయని చెబుతున్నారు. అలాగే జామకాయలో ఉండే విటమిన్?ఏ కారణంగా కంటిచూపును మెరుగుపడుతుంది. చర్మం ఆరోగ్యంగా ఉండడానికి జామ ఎంతో ఉపయోగపడుతుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. జామకాయలో ఉండే పీచు పదార్థం షుగర్ పేషంట్స్ కు ఎంతో మేలు చేస్తుంది. మెదడు పనితీరుని మెరుపరుస్తుంది. రక్తపోటుతో బాధపడేవారు జామకాయ తినడం వల్ల దాన్ని అదుపులో ఉండేలా చూసుకోవచ్చు.. అని వైద్యులు వివరిస్తున్నారు. " అయితే జామకాయ నాలుగు రకాల వ్యక్తులకు సమస్యాత్మకంగా పనిచేస్తుందని వైద్యులు చెబుతున్నారు. జీర్ణ సమస్యలు, ప్రకోప ప్రేగు సింద్రోమ్ (ఎహా) ఉన్న రోగులు ఈ పండును తీసుకోకూడదని వివరిస్తున్నారు.జామ పండు విత్తనాలు జీర్ణం కావడం కష్టం. ఇది కడుపు నొప్పి, తిమ్మిరి లేదా అజీర్ణానికి కారణమవుతుందని చెబుతున్నారు. అలాగే మూత్రపిండాల వ్యాధితో బాధపడుతున్నవారు కూడా ఈ పండుకు దూరంగా ఉండాలట. అంతేకాక జలుబు, దీర్ఘకాలిక సైనస్ సమస్యలు ఉన్న వ్యక్తులు శీతాకాలంలో జామ పండును తినకూడదని వైద్యులు వివరిస్తున్నారు.

# రోజుకు 20 కప్పుల టీ తాగుతూ.. 8 నెలల్లో 38 కేజీలు తగ్గింది.. ఎలా సాధ్యం..?



మనుషులందరూ ఒకేలా ఉండరు. కొందరు సన్నగా ఉంటే, కొందరు లావుగా ఉంటారు. ఇది శరీర స్వభావాల మీద ఆధారపడి ఉంటుంది. సన్నగా ఉండేవారికి బరువు పెరగాలనే కోరిక ఉంటుంది. లావుగా ఉండేవారికి తగ్గాలనే ఆశ ఉంటుంది. అధిక బరువు శరీరాకృతినే కాదు, ఆరోగ్యాన్నీ దెబ్బతీస్తుంది. ఇక నేటి యువత అనారోగ్యకరమైన ఆహారం, అధిక కొవ్వు, చక్కెరలు ఉన్న ప్రాసెస్ చేసిన ఆహారాలు తినడంతో పాటు.. తగినంత శారీరక శ్రమ లేకపోవడం వలన బరువు పెరుగుతున్నారు. అయితే ప్రస్తుతం ఓ వార్త సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారింది. యూకేలోని లింకన్ షైర్ కు చెందిన సుసాన్ గార్నర్ వయసు 61 ఏళ్లు. ఆమెకు టీ తాగడం అంటే ఓ వ్యసనం. ప్రతిరోజూ 20 కప్పుల టీ తాగడం ఆమె దినచర్యలో భాగంగా ఉండేది. అలా వారానికి 140 కప్పుల టీ.. ప్రతి మూడు రోజులకు ఒక కిలోగ్రాము చక్కెర తినేది అన్నమాట. దీంతో ఆమె బరువు బరువు 95 కిలోలకు పెరిగింది. దీంతో ఆమె వైద్యుడిని సంప్రదించగా.. వైద్యులు ఆమెకు బరువు తగ్గడాన్ని ప్రోత్సహించే ఇంజెక్షన్ ద్వారా ఇవ్వబడే మౌంజారో అనే మందును సూచించారు. ఈ మౌంజారో మందు ప్రారంభ మోతాదు 2.5 ఎంఐ ఉంటుంది. ఆ తర్వాత 7 ఎంఐ కు పెరిగింది. దీంతో మొదటి వారంలోనే సుమారు 3 కిలోలు తగ్గింది. మౌంజారోతో పాటు ఔఊూ మార్గదర్శకాలను పాటించింది. అంటే.. రోజుకు 10 వేల అడుగులు నడవడం, కనీసం 2 లీటర్ల నీరు తాగడం, అలాగే రోజూ 5 సార్లు పండ్లు, కూరగాయలు తీసుకోవడం చేయాలి.



# సినిమా



## చిరు, చరణ్ తో మిస్.. సుజీత్ గ్యాప్ అందుకేనా!!




టాలీవుడ్ యంగ్ డైరెక్టర్ సుజీత్ ఇప్పుడు సినీ వర్గాలతోపాటు సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారారు. రన్ రాజా రన్ తో డైరెక్టర్ గా ఎంట్రీ ఇచ్చిన ఆయన.. డెబ్యూతో సూపర్ హిట్ ను అందుకున్నారు. ఆడియన్స్ ను తెగ మెప్పించారు. ఆ వెంటనే పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ను డైరెక్ట్ చేసే గోల్డెన్ ఛాన్స్ అందుకుని సాహో చేశారు. భారీ అంచనాల మధ్య రిలీజ్ అయిన ఆ సినిమా.. తెలుగు ఆడియన్స్ కు పెద్దగా ఎక్కలేదు. కానీ నార్త్ లో మంచి వసూళ్లు సాధించింది. ఒక్క హిందీ వెర్షన్ నుంచి రూ.170 కోట్లు రాబట్టడం విశేషం. అయితే సాహో వచ్చిన ఐదేళ్ల తర్వాత ఓజీ మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు సుజీత్. ఫ్యాన్స్ ను విపరీతంగా తన వర్క్ తో ఆకట్టుకున్నారు. అయితే సాహోకు.. ఓజీకి మధ్య గ్యాప్ పై ఇప్పటికే వార్తలు రాగా.. ఇప్పుడు సుజీత్ క్లారిటీ ఇచ్చారు. నిజానికి సాహో తర్వాత సుజీత్.. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తో వర్క్ చేయాల్సి ఉంది. అప్పుడు స్క్రిప్ట్ ను రెడీ చేసి ఆయనకు నెరేట్ చేశారు సుజీత్. ఇంగ్లాండ్ లో షూట్ చేసేందుకు ప్లాన్ చేశారు. అప్పుడే కోవిడ్ వైరస్ విజృంభించింది. దీంతో ఫారిన్ లో షూటింగ్ చేసేందుకు వీలు లేకపోవడంతో ఆ సినిమా ఆగిపోయింది. ఆ తర్వాత మెగాస్టార్ చిరంజీవి నుంచి సుజీత్ పిలుపు అందుకున్నారు. మాలీవుడ్ మూవీ లూసిఫర్ ను తెలుగులో రీమేక్ చేయాలని అనుకున్నారు. కొంత కాలం వర్క్ చేసి.. రీమేక్ వద్దని ఫిక్స్ అయ్యారు. చిరుకు చెప్పి మరీ డ్రాప్ అయ్యారు. ఆ తర్వాత ముంబై వెళ్లిన సుజీత్.. అక్కడ ఓ హీరోతో వర్క్ చేసేందుకు సిద్ధమయ్యారు. మరికొద్ది రోజుల్లో షూటింగ్ స్టార్ట్ చేద్దామనుకున్న టైమ్ లో పవన్ మూవీ కోసం త్రివిక్రమ్ ద్వారా నిర్మాత దానయ్య నుంచి పిలుపు అందుకున్నారు. తన అభిమాన హీరోతో సినిమా అంటే వదులుకుంటారా.. వెంటనే హైదరాబాద్ కు వచ్చేశారు. తాను రాసుకున్న కథను పవన్ కు నెరేట్ చేసి ఒప్పించారు. దానయ్యను సాటిస్ఫై చేశారు. దీంతో సినిమా పట్టాలెక్కింది. మధ్యలో పవన్ రాజకీయ కారణాల వల్ల గ్యాప్ వచ్చినా.. ఇప్పుడు ఎట్టకేలకు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అందుకోసం సుజీత్ బాగా కష్టపడ్డారని క్లియర్ గా తెలుస్తోంది. మొత్తానికి అప్పుడు చరణ్, చిరుతో ప్రాజెక్టులు మిస్ అవ్వగా.. ఇప్పుడు పవన్ తో సినిమాను తీసి ప్రశంసలు అందుకుంటున్నారు సుజీత్.



## స్టార్ బాయ్ సిద్ధు జాక్ కష్టాలు..!

: స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ డీజే టిల్లు, టిల్లు స్క్వేర్ సినిమాలతో బంపర్ హిట్లు అందుకున్నాడు. ఆ రెండు సినిమాలతో సిద్ధు రేంజ్ ఎక్కడికో వెళ్లింది. యూత్ ఫుల్ హీరోగా సిద్ధు సూపర్ క్రేజ్ తెచ్చుకున్నాడు. టిల్లు స్క్వేర్ తో 100 కోట్లు కొట్టిన సిద్ధు ఆ నెక్స్ట్ జాక్ తో అదే ఫాం కొనసాగిస్తాడు అనుకుంటే అది కాస్త మిస్ ఫైర్ అయ్యింది. సిద్ధు జొన్నలగడ్డ జాక్ సినిమా డిజాస్టర్ అయ్యింది. బొమ్మరిల్లు భాస్కర్ డైరెక్షన్ లో తెరకెక్కిన జాక్ సినిమా భారీ నష్టాలు తెచ్చింది. రెమ్యునరేషన్ ఇవ్వాలన్న రూల్ లేదు.. ఐతే తన సినిమా ఫ్లాప్ అవ్వడంతో నిర్మాతకు తిరిగి 4.75 కోట్ల రూపాయలు ఇచ్చాడట సిద్ధు జొన్నలగడ్డ. అందుకు తాను లోన్ తీసుకున్నా అని ఆ లోన్ ఇప్పటికీ కడుతున్నా అని అన్నాడు సిద్ధు. సినిమా హిట్టైనా ఫ్లాపైనా హీరోలు తిరిగి రెమ్యునరేషన్ ఇవ్వాలన్న రూల్ ఏమి లేదు. కానీ ఈమధ్య కొందరు యువ హీరోలు తన మీద భారీ బడ్జెట్ పెట్టిన నిర్మాత కష్టాల్లో ఉంటే చూడటం ఇష్టం లేక రెమ్యునరేషన్ లో కొంత తిరిగి ఇచ్చేస్తున్నారు. స్టార్ బాయ్ సిద్ధు కూడా జాక్ సినిమా నష్టాలను భర్తీ చేసేందుకు తన వంతుగా భారీ మొత్తాన్నే రిటర్న్ చేశాడని తెలుస్తుంది. ఐతే అందుకు తీసుకున్న లోన్ కడుతున్నా అని సిద్ధు చెప్పడం ఆడియన్స్ ని టచ్ చేసింది. లోన్ తీసుకుని మరీ నిర్మాతకు సాయం చేయడం మంచి విషయమని ఆడియన్స్ ప్రశంసిస్తున్నారు. సిద్ధు జొన్నలగడ్డ తెలుసు కదా.. సిద్ధు జొన్నలగడ్డ ప్రస్తుతం తెలుసు కదా సినిమాతో వస్తున్నాడు. ఆ సినిమాను నీరజ కోన డైరెక్ట్ చేస్తుండగా పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మిస్తుంది. అక్టోబర్ 17న రిలీజ్ కాబోతున్న ఈ సినిమాలో సిద్ధు సరసన శ్రీనిధి శెట్టి, రాశి ఖన్నా హీరోయిన్స్ గా నటించారు. థమన్ మ్యూజిక్ తో తెలుసు కదాకి జోష్ తెచ్చాడు. సినిమా నుంచి రిలీజైన రెండు సాంగ్స్ ఇప్పటికే ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ తెచ్చుకున్నాయి.టిల్లు స్క్వేర్ తో 100 కోట్లు కొట్టేసరికి సిద్ధు సినిమాపై కూడా ఎక్స్ పెక్టేషన్స్ ఎక్కువ అయ్యాయి. జాక్ సినిమా ఆ ఎక్స్ పెక్టేషన్స్ అందుకోలేదు కాబట్టే సినిమా ఫ్లాప్ అయ్యింది. తెలుసు కదా సినిమా ఒక క్రేజీ లవ్ స్టోరీగా రాబోతుంది. ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ ఆడియన్స్ ని థ్రిల్ చేస్తుంది. సిద్ధు కూడా ఆ టిల్ల్య బోయ్ రోల్ నుంచి బయటకు వచ్చి చేశాడనిపిస్తుంది. సిద్ధుకి తెలుసు కదా తర్వాత మరో రెండు క్రేజీ సినిమాలు ఉన్నాయి. అందులో ఒకటి సితార బ్యానర్ లోనే చేస్తున్నాడని తెలుస్తుంది.

## అవతార్ 3 ట్రైలర్ : విజువల్ వండర్ కా బాప్ అంటే ఇదే




చాలామంది తమ సినిమాలను విజువల్ వండర్స్ అని చెబుతుంటారు. కానీ అలా చెప్పకుండానే ప్రేక్షకుల మనసుపై ఘాడమైన ముద్ర వేయడంలో జేమ్స్ కామెరూన్ పనితనం గురించి చెప్పుకుని తీరాలి. టైటానిక్ మొదలు, అతడు ఎన్నో సంచలన సినిమాలను తెరకెక్కించారు. ముఖ్యంగా అవతార్ ఫ్రాంఛైజీని ప్రారంభించి కామెరూన్ చేస్తున్న అద్భుతాలు అన్నీ ఇన్నీ కావు. ఈ సిరీస్ లో ఇప్పటికే రెండు సినిమాలు వచ్చి వేల కోట్ల వసూళ్లను సాధించాయి. ఇప్పుడు ఈ ఫ్రాంఛైజీలో మూడో చిత్రం విడుదలకు సిద్ధమవుతోంది. తాజాగా అవతార్ 3 (ఫైర్ అండ్ యాష్) కొత్త ట్రైలర్ విడుదలై వెబ్ లో సునామీ స్పీడ్ తో దూసుకుపోతోంది. అనే రేంజులో ఈ ట్రైలర్ రక్తి కట్టిస్తోంది.




ఓవైపు పండోరా గ్రహంపై భీకర యుద్ధాలు, మరోవైపు సముద్ర జాలలపైనా అసాధారణ పోరాటాలు, గగుర్పొడిచే సాహస విన్యాసాలు, వింతైన కొత్త జీవుల పరిచయంతో ఈ ఫ్రాంఛైజీ చిత్రం మునుపటి భాగాల కంటే అత్యంత గ్రాండియర్ గా ఉండబోతోందని క్లారిటీనిచ్చింది. ట్రైలర్ ఈ సినిమాపై భారీ అంచనాలను పెంచింది. మరోసారి కామెరూన్ చిత్రం బిలియన్ల డాలర్లను కొల్లగొట్టడం ఖాయంగా కనిపిస్తోంది. ఐమ్యాక్స్ 3డిలో ఇలాంటి విజువల్ అద్భుతాన్ని వీక్షించడం అనేది ఒక డ్రీమ్ లాంటిది. ఇప్పుడు ఐమ్యాక్స్ స్క్రీన్ల విస్తరణ పెరుగుతోంది కాబట్టి ప్రపంచంలోని సినీప్రియులకు గొప్ప వినోదానికి ఆస్కారం ఉంది. మూడో భాగం కథాంశం ఆసక్తిని కలిగిస్తోంది. పండోరా గ్రహవాసుల నాయకుడు జేక్ సుల్లీ, యోధురాలైన నెయితిరి తమ కుటుంబానికి ఎదురైన ముప్పు నుంచి బయటపడటానికి చేసే ప్రయత్నం తో కథ ప్రారంభమవుతుంది. అనవసరమైన కన్ఫ్యూజన్స్ లేకుండా చాలా సరళమైన కథతో ఈ సినిమాను పెద్దతెర అద్భుతంగా రూపొందిస్తున్నారు కామెరూన్. ట్రైలర్ ఆద్యంతం రక్తి కట్టిస్తోంది. ఇందులో ఎమోషనల్ డెప్త్ ప్రజల్ని విపరీతంగా ఆకర్షిస్తుందనడంలో సందేహం లేదు. బలమైన శత్రువు అగ్నితో దహించేంత భయంకరమైనవాడు అయినా దానిని ఎదుర్కొనే వీరుల కథను కామెరూన్ తెరపై ఆవిష్కరిస్తున్నారు. కామెరూన్, రిక్ జాఫా- అమండా సిల్వర్ దీనికి రచయితలు. సామ్ వర్తింగ్టన్, సిగౌర్నీ వీవర్, స్టీఫెన్ లాంగ్, కేట్ విన్స్లెట్ తదితరులు నటించారు.



## బిగ్ బాస్ 9.. డబల్ ఎలిమినేషన్ షాక్ ఇస్తారా..?

బిగ్ బాస్ సీజన్ 9లో కొత్త ట్విస్ట్ లు ఆడియన్స్ ని షో మీద మరింత ఆసక్తి కలిగేలా చేస్తుంది. సీజన్ 9లో ఈ వారం ఆల్రెడీ అగ్నిపరీక్ష మెంబర్స్ నుంచి ఒకరిని హౌస్ లోకి తీసుకొచ్చారు. దివ్య నిఖిత హౌస్ లోకి ఎంటర్ అయ్యింది. మిడ్ వీక్ కంటెస్టెంట్ ఎంట్రీ ఆడియన్స్ కు మాత్రమే కాదు హౌస్ లో ఉన్న కంటెస్టెంట్స్ ని కూడా సర్ ప్రైజ్ చేసింది. ఇక బిగ్ బాస్ సీజన్ 9లో ఈ వారం డబుల్ ఎలిమినేషన్ అంటూ ఒక చర్చ నడుస్తుంది. ఎందుకంటే ఈ వీకెండ్ ఎపిసోడ్ ని దసరా ఫెస్టివల్ ఎపిసోడ్ గా చేయాలని చూస్తున్నారు. విజయ దశమి అక్టోబర్ 2న వచ్చింది. సిద్ధూ జొన్నలగడ్డ నామినేషన్స్ లో ఏడుగురు హౌస్ మెట్స్.. మిడ్ వీక్ వచ్చింది కాబట్టి ఆరోజు షూటింగ్ ని కూడా ఈ వీకెండ్ ప్లాన్ చేస్తున్నట్టు తెలుస్తుంది. బిగ్ బాస్ సీజన్ 9 లో ఈ వారం డబల్ ఎలిమినేషన్ ఉండే ఛాన్స్ ఉందట. ఐతే ఈ వారం నామినేషన్స్ లో ఏడుగురు హౌస్ మెట్స్ ఉన్నారు. వారిలో వీక్ కంటెస్టెంట్స్ అంటే లిస్ట్ లో చివరిగా ఉన్న వారు ఎలిమినేట్ అవుతారు. ఈ వారం కామనర్స్ నుంచి కళ్యాణ్, ప్రియ, హరీష్ నామినేషన్స్ లో ఉన్నారు. సెలబ్రిటీస్ నుంచి రాము, సంజన నామినేషన్స్ లో ఉన్నారు. ఐతే ఈ వారం డబల్ ఎలిమినేషన్ అయితే తప్పకుండా కామనర్స్ లోనే ఇద్దరు ఎలిమినేట్ అయ్యే ఛాన్స్ ఉందట. హౌస్ లో కళ్యాణ్ ఆట తీరు ఏమాత్రం ఇంప్రెస్ చేయట్లేదు. వాళ్లను వీళ్లను బుజ్జగించడం తప్ప కళ్యాణ్ చేసింది ఏది లేదు. నెక్స్ట్ ప్రియ కూడా ప్రతి విషయాన్ని డ్రాగ్ చేస్తూ వస్తుంది. అందుకే ఆమె కూడా ఎలిమినేట్ అయ్యే ఛాన్స్ ఉందని తెలుస్తుంది. దసరా ఎపిసోడ్ ని ముందే ప్లాన్.. ఒకవేళ ప్రియ కాకపోతే రాము రాథోడ్ కి ఎలిమినేషన్ రిస్క్ ఉన్నట్టు తెలుస్తుంది. ఒకరే ఎలిమినేట్ అయితే కళ్యాణ్ దాదాపు కన్ఫర్మ్ అంటున్నారు. కానీ ఇద్దరైతే మాత్రం ఈ ముగ్గురికి రిస్క్ తప్పదన్నట్టు తెలుస్తుంది. మొత్తానికి దసరా ఎపిసోడ్ ని ముందే ప్లాన్ చేస్తున్న బిగ్ బాస్ టీం.. ఎలిమినేషన్ తో పాటు మరో ఆరేడుగురు హౌస్ మెట్స్ ని వైల్డ్ కార్డ్ ఎంట్రీగా హౌస్ లోకి పంపిస్తారని తెలుస్తుంది. బిగ్ బాస్ సీజన్ 9లో కామనర్స్ వర్సెస్ సెలబ్రిటీస్ అనే కాన్సెప్ట్ కొనసాగుతుంది. ఐతే మొన్నటిదాకా సెలబ్రిటీస్ టెనంట్స్ గా ఉండి లాస్ట్ వీక్ ఓనర్స్ అయ్యారు. ఐతే వాళ్లు టెనంట్స్ కి ఫ్రీ యాక్సెస్ ఇచ్చేసి హౌస్ అంతా కలగాపులగం చేస్తున్నారు. ఈ విషయంపై నాగార్జున ఏదైనా సీరియస్ యాక్షన్ తీసుకుంటారా అన్నది చూడాలి.



# సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ పై అవగాహన పెంచాలి..!

## జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి




కడప(విజయసారథి):ప్రభుత్వం తగ్గించిన జీఎస్టీపై ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయం నుండి "సూపర్ జీఎస్టి - సూపర్ సేవింగ్స్" పై నెల రోజుల పాటు నిర్వహించాల్సిన సెలబ్రేషన్స్, సీజనల్ కండిషన్స్, పిఎం కుసుమ్, కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్లు, సోలార్, విండ్ ప్రాజెక్టులకు సంబంధించిన భూ సంబంధిత అంశాలపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి జిల్లా కలెక్టర్. డా.శ్రీధర్ చెరుకూరి తోపాటు జేసీ అదితి సింగ్, డీఆర్వో విశ్వేశ్వర నాయుడు, జీఎస్టీ డిప్యూటీ కమిషనర్, జిల్లా సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ నోడల్ అధికారి జి. సుమతి, కెఎంసి కమిషనర్ మనోజ్ రెడ్డి, మెప్మా పీడి కిరణ్ కుమార్ హాజరయ్యారు.సిఎస్ వీసీ ముగిసిన అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మారిన ధరల విషయంపై ప్రజలకు తెలియజేయాలన్నారు. 4 వారాల షెడ్యూల్ ను సవివరంగా ప్రజలకు తెలియజేయాలన్నారు. ఇంటింటికి వెళ్ళి జీఎస్టీ తగ్గింపు, తగ్గింపు వలన సేవింగ్స్ గూర్చి ప్రజలకు వివరంగా తెలియజేయాలని ఆదేశించారు. జీఎస్టీ పై పోస్టరు విడుదల చేసి ప్రజలను అవగాహన పరచాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ఆదేశాల మేరకు.. నాలుగు వారాలకు సంబంధించి చేయపట్టాల్సిన కార్యక్రమాల షెడ్యూలును తెలియజేసారు. ఆ మేరకు పోస్టర్లు తయారు చేసి సచివాలయాలు, గ్రామ, మండలాల వారీగా ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అందుకు సంబంధించి జిల్లా స్థాయి, మండల స్థాయి, గ్రామస్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు. "సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్" పై నాలుగు వారాల పాటు వివిధ రకాల కార్యక్రమాలు షెడ్యూలు ప్రకారం నిర్వహించాల్సి ఉంటుందన్నారు. ఈ నెల 22వ తేదీన ప్రారంభమైందని... ఈ నెల 25 నుంచి 29 వరకు జరిగే సేవింగ్స్ పై ఇంటింటికి వెళ్లి చెప్పడం, సెప్టెంబర్ 30 నుండి అక్టోబరు 6 వరకు వ్యవసాయం, ఇతర వృత్తులు, అక్టోబరు 7 నుండి 13 వరకు విద్య, లైఫ్, హెల్త్ ఇన్సూరెన్స్, ఎలక్ట్రానిక్స్, తదితరమైనవి, అక్టోబర్ 14 నుండి 18 వరకు టూరిజం, సేవా రంగం, రెన్యూబుల్ ఎనర్జీ, ఆటో మోబైల్స్, తదితరమైనవి, అక్టోబరు 19న రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో దీపావళి వేడుకలతో ఒక గొప్ప ముగింపు కార్యక్రమం జరుగుతుందని తెలిపారు.నూతన జీఎస్టీ ద్వారా ఆదా అయ్యే అమౌంట్ గూర్చి ప్రజలకు తెలియజేయాలని, ఈ తగ్గిన జీఎస్టీ ద్వారా పేద, మధ్యతరగతి వర్గాల ప్రతి కుటుంబానికి కొంత మేర డబ్బులు ఆదా అవుతాయన్నారు. వ్యాపారులకు అమ్మకాలు కూడా పెరుగుతాయన్నారు. నాలుగు శ్లాబులు నుండి రెండు శ్లాబులుగా ప్రభుత్వం తీసుకువచ్చిన జీఎస్టీపై ముఖ్యంగా గ్రామ సచివాలయాలు, స్వయం సహాయక సంఘాలు గ్రామ స్థాయి సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.

## గ్రామపంచాయతీసర్పంచుల కు,కార్యదర్శులకు రెండు రోజులపాటు శిక్షణ కార్యక్రమం




కాకినాడ(విజయసారథి):కాకినాడజిల్లా ప్రత్తిపాడుమండలంలోని అన్ని గ్రామ పంచాయతీ సర్పంచ్ లకు, కార్యదర్శులకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో డిప్యూటీ ఎంపీడీవో కాశీ విశ్వనాథ్ ఆధ్వర్యంలో ఎంపీపీ జి.క్రాంతిసుధాకర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ శిక్షణలో మాస్టర్ ట్రైనీలు పంచాయతీ కార్యదర్శులకు, సర్పంచులకు గ్రామపంచాయతీలో ఆర్థిక వనరులు మెరుగుపరచుకోవడానికి మరియు గ్రామాల్లో చేపట్టవలసిన పారిశుధ్య కార్యక్రమాలు, మంచినీటి వసతి, ఇంటి పన్నుల వసూళ్లు, తదితర అంశాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలోని వివిధ గ్రామాలసర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# సింహవాహనంపై ఊరేగిన శ్రీవారు

తిరుమల,సెప్టెంబర్26: శ్రీరీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో మూడోరోజు శుక్రవారం ఉదయం శ్రీ మలయప్పస్వామి సింహవాహనంపై యోగనరసింహుడి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. వాహనం ముందు గజరాజులు నడుస్తుండగా, భక్తజన బృందాలు భజనలు, కోలాటాలు, జీయ్యంగార్ల ఘోష్టితో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది. దుష్టశిక్షణ, శిష్టరక్షణ కోసం సింహ వాహనాన్ని అధిరోహించారు. సింహం పరాక్రమానికి, ధైర్యానికి, తేజస్సుకు, ఆధిపత్యానికి, మహాధ్వనికి సంకేతమని పండితుల చెబుతున్నారు. ఉదయం నిద్ర లేవగానే దర్శించే వస్తువుల్లో 'సింహదర్శనం' అతి ముఖ్యమయింది. సింహ రూప దర్శనంతో శక్తులన్నీ చైతన్యవంతమవుతాయి. సోమరితనం నశించి పట్టు-దలతో ప్రవర్తించి విజయస్ఫూర్తి సిద్ధిస్తుంది. అజ్ఞానంతో ప్రవర్తించే దుష్టులను హరించడంలో నేను, నా వాహనమైన సింహమూ సమాన ప్రయత్నంతో ఉంటామని ఈ సింహ వాహనోత్సవం ద్వారా శ్రీవారు నిరూపించారు. వాహన సేవలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, టీటీడీ ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, పలువురు బోర్డు సభ్యులు, సివిఎస్వో మురళి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# పరిశ్రమలు రాష్ట్రం విడిచి తరలిపోయేలా వైసీపీ ప్రభుత్వం వ్యవహరించింది.

### మంత్రి టి.జి భరత్

### 20 లక్షల ఉద్యోగాలంటే వైసీపీకి వాలంటీర్స్ జాబ్‌లే గుర్తొస్తాయి

### శాసనమండలిలో సూపర్ సిక్స్ పథకాలపై చర్చలో మాట్లాడిన మంత్రి టి.జి.

అమరావతి/కర్నూలు(విజయసారథి):20 లక్షల ఉద్యోగాలంటే వైసీపీ నేతలు వాలంటీర్ ఉద్యోగాలే అనుకుంటారని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ చెప్పారు. శాసనమండలిలో సూపర్ సిక్స్ పథకాలపై జరిగిన షార్ట్ డిస్కషన్‌లో మంత్రి టి.జి భరత్ మాట్లాడారు. రాష్ట్రంలోని యువతకు ఉద్యోగాలు కల్పించాలన్న లక్ష్యంతోనే తాము పనిచేస్తున్నామన్నారు. ఇటీవల నిర్వహించిన డీఎస్సీ ద్వారా 16 వేల మంది ఉద్యోగాలు పొందారన్నారు. సచివాలయం సమీపంలో నిర్వహించిన వేడుకకు డీఎస్సీ ద్వారా ఎంపికైన ఉపాధ్యాయులు, వారి కుటుంబ సభ్యులు హాజరై ఎంతో సంతోషం వ్యక్తం చేశారని ఆయన చెప్పారు. మాటిచ్చిన విధంగా తప్పకుండా 20 లక్షల ఉద్యోగాలు



కల్పించితీరుతామని మంత్రి టి.జి భరత్ పేర్కొన్నారు. ఇప్పటికే పది లక్షల కోట్ల పెట్టుబడులకు క్యాబినెట్ క్లియరెన్స్ ఇచ్చిందన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన 13 లక్షల కోట్ల ఎంఓయూల్లో ఏవీ గ్రౌండ్ అవ్వలేదన్నారు. రాష్ట్రంలో ఉన్న ఇండస్ట్రీస్‌ను తరిమేశారని ఆయన వైసీపీ ప్రభుత్వంపై మండిపడ్డారు. పేరుగాంచిన అమరరాజ కంపెనీకి ఎన్నో ఇబ్బందులు పెట్టారన్నారు.

# కేంద్రం చేసిన జీఎస్టీ సంస్కరణల వల్ల ప్రతి కుటుంభానికి 15 వేల రూపాయలు ఆదా

### జిల్లా టిడిపి అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి వెల్లడి

కర్నూలు(విజయసారథి):కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన జీఎస్టి సంస్కరణల అమలుతో రాష్ట్రంలోని ప్రతి కుటుంభానికి రూ. 15వేల మేరకు ఆదా అవుతుందనీ కర్నూలు పార్లమెంట్ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి వెల్లడించారు. ఈ విషయమై వారు పత్రికల వారితో మాట్లాడుతూ జి.యస్.టి. సంస్కరణలపై పార్టీ శ్రేణులు చేపట్టవలసినటువంటి కార్యక్రమాలకు సంభందించిన షెడ్యుల్ను ఆయన వివరించారు. పార్టీ అధినేత, రాష్ట్ర



ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ఆదేశానుసారం ఈ కార్యక్రమాలను ప్రజలకు అర్థమయ్యేలా వివరించాల్సిన అవసరం గురించి పార్టీ శ్రేణులకు నిర్దేశించారనీ, వారి సూచనల మేరకు కార్యక్రమాన్ని ఈ క్రింద తెలియజేసిన ప్రకారం తెలుగుదేశం పార్టీకి చెందిన పార్లమెంట్ సభ్యులు, మంత్రులు, శాసనసభ్యులు, మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇన్చార్జీలు వారినియోకవర్గం పరిధిలో కార్యక్రమాలను చేపట్టవలసినదిగా కోరారు.1 మొదటి దశ సెప్టెంబర్ 26 నుండి ప్రతి మండలం, వార్డు, గ్రామంలో బహిరంగ సభ నిర్వహించి జి.యస్.టి. 2.0 లాబాలపై సవివరంగా తెలియజేయాలి. ఇందులో భాగంగా రైతులు, మహిళలు, వ్యాపారులు, యువత చిన్న చిన్న సమావేశాలు నిర్వహించాలనీ కోరారు. క్లిష్టర్ ఇన్చార్జీలు తమ పరిధిలోని బూతుల వారిగా ప్రచారం చేయాలి.2 రెండవ దశ : అక్టోబర్ 1 నుండి 18 వతేదీ వరకు మంత్రులు, యం.యల్.ఎ.లు మీ మీ నియోజకవర్గం పరిధిలో మండల పార్టీ అధ్యక్షులు, క్లిష్టర్ ఇన్చార్జీలతో సమన్వయం చేసుకొని కార్యక్రమాలు నిర్వహించాలి. 3 ముగింపు కార్యక్రమం అక్టోబర్ 19న ముగింపు కార్యక్రమాన్ని బారీ ఎత్తున పండుగ వాతావరణంలో నిర్వహించాలి.ఈ జి.యస్.టి. తగ్గింపు కారణంగా వ్యాపారులకు అమ్మకాలు పెరిగి, సులభతరమైన స్లాబ్ పద్దతి అవుతుంది. పేద మధ్యతరగతి ప్రజానీకానికి ఎంతో మేలు చేకూరుతుంది. నూతన జియస్ కారణంగా వ్యవసాయ యంత్రాలపై జి.యస్.టి. 12% నుండి 5% తగ్గింపు, కారణంగా రైతు జీవన ప్రమాణాలు మెరుగు, ఆదాయం రెట్టింపు అవుతుంది. బియ్యం, గోదుమలు, పాలు, కూరగాయలపై 0% జియస్. వల్ల ప్రతి ఇంట ఆనందం, భారం లేని జీవితమౌతుంది. ఐ.టి. ఉద్వోగులకు ఇన్పుట్ టాక్స్ క్రెడిట్ సులభమైన పన్ను విధానం, ఇవికాక మహిళల అభ్యునత్నకి సాకారమౌతుందనీ, అలాగే యువత ఉజ్వల భవిష్యత్కు పునాదులౌతాయని తెలియజశారు. కనుక కర్నూలు జిల్లా పరిధిలో తెలుగుదేశంపార్టీ నాయకులు పార్టీ అధిష్టానం వారు సూచించన మేరకు కార్యాచరణను రూపొందించుకొని కార్యక్రమాలు నిర్వహించాలనీ విజ్ఞప్తి చేశారు.


# శక్తిపూజకు మూలం శరన్నవరాత్రి

### ఒక్కో ప్రాంతంలో ఒక్కో ఆచారం

విజయవాడ,సెప్టెంబర్26: ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుండి ఆశ్వయుజ శుద్ధ నవమి వరకు తొమ్మిది రోజులు దేవీ నవరాత్రులు పదవ రోజు విజయ దశమి కలసి దసరా అంటారు. ఇది ముఖ్యముగా శక్తి ఆరాధనకు ప్రాధాన్యత ఇచ్చే పండుగ. ఈ పండుగను నవరాత్రి, శరన్నవరాత్రి అని అంటారు. శరదృతువు ఆరంభంలో వచ్చే పండుగ కనుక ఈ పేరు వచ్చింది.దసరా నవరాత్రి వేడుకలను దేశం నలుమూలలా ఒక్కో ప్రాంతంలో ఒక్కో రీతిలో జరుపుకొంటారు. దేశంలోని తూర్పు, ఈశాన్య ప్రాంతాల్లో దసరా వేడుకలు అత్యంత వైభవోపేతంగా జరుగుతాయి. పశ్చిమబెంగాల్, ఒడిశా, అసోం రాష్ట్రాల్లో ఊరూరా దేదీప్యమానమైన అలంకరణలతో దేవీ మండపాలు పెద్దసంఖ్యలో కనిపిస్తాయి. సప్తమి, అష్టమి, నవమి తిథులలో బెంగాలీలు దుర్గామాతకు విశేష పూజలు చేస్తారు.దశమినాడు కాళీమాతను పూజిస్తారు. కోల్‌కతాలో కొలువుతీర్చిన దేవీవిగ్రహాలను నవరాత్రుల చివరిరోజున హుగ్లీ నదిలో నిమజ్జనం చేస్తారు. అదేరోజున కుమారీపూజ చేస్తారు. ఒడిశాలో ఊరూరా వాడవాడలా దుర్గా మండపాలను ఏర్పాటు చేసి, తొమ్మిదిరోజులూ పూజలు నిర్వహిస్తారు. విజయదశమి రోజున విజయదుర్గను ఆరాధిస్తే అపజయాలు ఉండవని ఒడిశా ప్రజల విశ్వాసం.

# సాయం చేసిన కుటుంబంపైనే విమర్శలా?

జగ్గంపేట(విజయసారధి):సాయం చేసిన కుటుంబంపైనే విమర్శలు చేస్తారా అంటూ వైసిపి నాయకులు మలిరెడ్డి పాపారావు బాలకృష్ణ ను ప్రశ్నించారు. శుక్రవారం ఆయన కాకినాడ జిల్లా గండేపల్లి మండలం పి. నాయకంపల్లిలో మీడియాతో మాట్లాడుతూ అసెంబ్లీలో నందమూరి బాలకృష్ణ జగన్ ను సైకో అని మాట్లాడటాన్ని తప్పుపట్టారు. ఆ నాడు వైయస్ రాజశేఖర్ రెడ్డి వల్ల మీరు జైలుకు వెళ్లకుండా హాస్పిటల్ లోనే ఉన్నారని గుర్తుచేశారు. మనకు ఒక కుటుంబం సాయం చేసినప్పుడు ఆ కుటుంబాన్ని గుర్తుంచుకోపోయిన పరవాలేదు విమర్శలు చేయకూడదన్నారు. ఈ విషయం కూడా బాలకృష్ణకు తెలియకపోవడం విచారకరమన్నారు.




# సీమ సమస్యలపై నాన్చివేత

### వెనకబాటుకు అందరూ బాధ్యులే

కడప,సెప్టెంబర్26:సీమ ప్రజల కష్టాల కన్నీళ్లు ఈనాటివి కావు. పాలకవర్గాల దగా చరిత్రా ఇప్పటిది కాదు. నాటి పెద్ద మనుషుల ఒప్పందంలోని అంశాల అమలుతో మొదలుపెడితే, నిన్న మొన్నటి రాష్ట్ర విభజన ప్రహసనం వరకు సీమ జిల్లాలకు పాలకులు రిక్తహస్తాలనే చూపించారు. హైకోర్టు బెంచ్ ఏర్పాటు ప్రకటన కొంత ఊరటనిచ్చేదే అయినా..సాగునీటి రంగాన్ని అభివృద్ధి చేయాల్సి ఉంది. అదే సీమ వెనకబాటును పారదోలుతుందని ఇక్కడి వారు అంటున్నారు. పలువురు నేతలు ఈ ప్రాంతం నుండి ప్రాతినిధ్యం వహించినా, ముఖ్య మంత్రులను, కేంద్ర మంత్రులను అందించినా సీమ ముఖచిత్రం మారడంలేదు. రాష్ట్ర విభజన తరువాతైనా తమ కష్టాలు తీరుతాయని, నిధుల కేటాయింపులో ప్రాధాన్యత లభిస్తుందని భావించిన ప్రజానీకానికి తీవ్ర నిరాశనే మిగిల్చింది. గత ఐదేళ్ల జగన్ పాలనలోనూ ఎలాంటి పురోగతి కనిపించలేదు. రాయలసీమలో వెనకబాటు నిర్మూలనకు గత ఐదేళ్లలో తీసుకున్న చర్యలు శూన్యం. పాలకుల వైఖరి కారణంగా నిరసన గళాలు వినిపస్తున్నాయి. విభజన తరవాత కూడా సీమకు న్యాయం జరగడం లేదన్న ఆందోళన ప్రజల్లో కనిపిస్తోంది. రాష్ట్ర జనాభాలో 30 శాతం, విస్తీర్ణంలో 40 శాతం ఉన్న సీమపై నిరసనలు పెరుగుతున్నాయి. ప్రధానంగా సాగునీటి, పారిశ్రామిక రంగం పురోగమించక పోవడం వల్ల నిరుద్యోగ యువతలో ఆందోళన పెరుగుతోంది. చంద్రబాబు, జగన్ సిఎంలుగా ఉన్నా సీమకు పెద్దగా ఒరిగిందేమీ లేదు. అయితే గతంతో పోలిస్తే ఇప్పుడు సీమకోసం కొంత ప్రత్యేక శ్రద్ధ కనిపిస్తోంది. సిఎం చంద్రబాబు సీమలో పరిశ్రమల కోసం కృషి చేస్తున్నారు. గత ఐదేళ్ల కాలంలో జగన్ హయాంలో కడప ఉక్కు ఫ్యాక్టరీకి దిక్కు లేకుండా పోయింది. ప్రాజెక్టులు ఇంకా పూర్తి కాలేదు. నీటి వనరులకు మోక్షం దక్కడం లేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అనంతను తాను దత్తత తీసుకున్నానని ప్రకటించిన సిఎం చంద్రబాబు, విభజన తరవాత కూడా అనంతపై ప్రత్యేక దృష్టి పెట్టానని చెప్పినా పెద్దగా ఫలితం కనిపించ లేదు. ఒకప్పటి రతనాల సీమ ఇప్పుడు నిత్య దుర్భిక్ష సీమగా మారడానికి పాలకుల నిర్లక్ష్యమే కారణం అన్న నిరసనలు వినిపిస్తున్నాయి. ప్రాధాన్యత సంగతి అటు ఉంచి విభజన సమయంలో వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజి అంటూ ఇచ్చిన హామీ అమలుకూ దిక్కులేని స్థితి ఏర్పడింది. పునర్ వ్యవస్థీకరణ చట్టంలో పేర్కొన్న అనేక అంశాలు ఎప్పుడు కార్యరూపం లోకి వస్తాయో అంతుపట్టకుండా మారింది. ఎన్నికలప్పుడు పాలక వర్గాలు అరచేతిలో చూపించే స్వర్గం సామాన్య ప్రజానీకానికి ఎండమావి గానే మిగిలిపోయింది. ఊరించే నీటి ప్రాజెక్టులు ఏళ్ల తరబడి సాగుతూనే ఉన్నాయి. ప్రత్యేక ప్యాకేజీలు, అభివృద్ధి పథకాలు కాగితాలకే పరిమిత మయ్యాయి. రైతుల కడగండ్లకు అంతులేకుండా పోతోంది. ఉన్న ఊరిలో పనులు లేక, బతకడానికి మరో మార్గం లేక వలసపోతున్న వ్యథా భరిత దృశ్యాలు సీమ జిల్లాల్లో అడుగడుగునా కనిపిస్తున్నాయి. అనంత,కడప తదితర జిల్లాల నుంచి వేలాదిగా కూలీ పనులకు వసలపోతూనే ఉన్నారు.నిర్లక్ష్యంపై అడపాదడపా వామపక్షాలు ఆందోళనలు చేస్తూనే ఉన్నాయి. అప్పుడెప్పుడో ప్రారంభమైన హంద్రీ-నీవా, గాలేరు-నగరి సుజల స్రవంతి ప్రాజెక్టుల ఫలితాలు ప్రజలకు ఎప్పుడందు తాయో తెలియని స్థితి. ఇప్పటికే పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేసిన ఈ ప్రాజెక్టులపై మరికొంత శ్రద్ధ చూపిస్తే కొంతమేరకైనా సీమ ప్రజల జలార్తి తీరే అవకాశం ఉంది. తక్షణ ప్రాధాన్యత ఉన్న వీటిని విస్మరించారు. హడావిడిగా నిధులు కేటాయించడం పాలకుల హ్రస్వ దృష్టికి, స్వార్థ ప్రయోజనాలకు నిదర్శనంగా భావించాలి. తుంగభద్ర హెచ్ఎల్‌సి, పెన్నా- అహోబిలం, తెలుగుగంగ ప్రాజెక్టుల పట్ల వీరిది చిన్నచూపే. సీమలో ప్రవహించే చిన్నాచితకా వాగులు, వంకల్లోని నీటిని సద్వినియోగం చేయాలన్న ఆలోచనగానీ, అటువంటి ప్రతిపాదనలు గానీ రాష్ట్ర సర్కారు చేయడం లేదు.

## బ్లాక్ బోర్డు గుర్తుపై తేజ్‌ప్రతాప్ జనశక్తి జనతాదళ్ పోటీ



పాట్నా: బిహార్ ఆరోగ్యశాఖ మాజీ మంత్రి, లాలూ ప్రసాద్ యాదవ్ తనయుడు తేజ్ ప్రతాప్ యాదవ్ త్వరలో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో తన ప్లాన్‌ను ప్రకటించారు. తన రాజకీయ పార్టీకి జన్‌శక్తి జనతా దళ్ అని పేరు పెట్టగా, ఎన్నికల గుర్తుగా బ్లాక్ బోర్డు ఉండనుంది. పార్టీ పోస్టర్‌ను తన అధికారిక "ఎక్స్' ఖాతాలో ఆయన షేర్ చేసారు.బిహార్ సర్వతోముఖాభివృద్ధికి అంతికతమవుతూ, అందుకు సిద్ధంగా ఉన్నట్టు తేజ్‌ప్రతాప్ తెలిపారు. బిహార్‌లో మార్పును తీసుకువచ్చేందుకు కొత్త సిస్టమ్‌ను ఏర్పాటు చేయడం తమ లక్ష్యమని తెలిపారు.'జన్‌శక్తి జనతా దళ్' పోస్టర్‌లో ఐదుగురు ప్రముఖ నేతలు చేటుచేసుకున్నారు. మహాత్మాగాంధీ, బీఆర్ అంబేడ్కర్, రామ్ మనోహర్ లోహియా, జయప్రకాష్ నారాయణ్, కర్పూరి ఠాకూర్‌లు ఇందులో ఉన్నారు. అయితే తేజ్‌ప్రతాప్ తండ్రి లాలూ ప్రసాద్ ఫోటో ఈ పోస్టర్‌లో చోటుచేసుకులేదు.

# ఆర్థిక సంస్కరణల రూప శిల్పి డాక్టర్ మన్మోహన్ సింగ్

## మాజి ఎమ్మెల్సీ యం సుధాకర్ బాబు

కర్నూలు(విజయసారథి):ఆర్థిక సంస్కరణల రూపశిల్పి డాక్టర్ మన్మోహన్ సింగ్ గారని మాజీ ఎమ్మెల్సీ, మాజీ డిసిసి అధ్యక్షులు, ఏఐసిసి మెంబర్ ఎం సుధాకర్ బాబు అభిప్రాయపడ్డారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో జరిగిన స్వర్గీయ డాక్టర్ మన్మోహన్ సింగ్ గారి 93 వ జయంతి కార్యక్రమంలో మన్మోహన్ సింగ్ చిత్రపటమునకు పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం సుధాకర్ బాబు మాట్లాడుతూ ఆర్థిక సంస్కరణల రూపశిల్పి, ఆర్థిక సంస్కరణలకు ఆధ్యుడు, అవిశ్రాంత యోధుడు, మహోన్నత నాయకుడు, భారత దేశ ఆర్థికశిల్పి మన్మోహన్ సింగ్ అని రెండు పర్యాయాలు దేశ ప్రధానిగా, అంతకు ముందు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రిగా, మన దేశానికి ఆయన అందించిన సేవలు అమూల్యమని, మన్మోహన్ సింగ్ సారథ్యంలో మన దేశం అత్యధిక వృద్ధి రేటు సాధించి, ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని తెలియజేశారు. ఇండియన్ ఎకానమీ సూపర్ పవర్ గా గుర్తించబడిందని, ప్రజల జీవన ప్రమాణాలు పెంచడంలో మన్మోహన్ సింగ్ సంస్కరణలు కీలకమనీ, ప్రపంచాన్ని కుదిపేసిన ఆర్థిక మాంద్యం ప్రభావం దేశ ఆర్థిక వ్యవస్థపై పడకుండా గాడిలో పెట్టిన ఘనత మన్మోహన్ సింగ్ కే దక్కుతుందని, డాక్టర్ మన్మోహన్ సింగ్ హక్కుల ఆధారిత విప్లవం భారత రాజకీయాల్లో సరికొత్త శకాన్ని సృష్టించిందని, సమాచార హక్కు చట్టం మన దేశ పౌరుల హక్కులను కాపాడితే, ఉపాధి హామీ పథకం నిరుపేదల జీవితాలకు మార్గదర్శి అయ్యిందని తెలియజేశారు. ఆ మహనీయుడి సంస్కరణలు, సాధించిన విజయాలు మన దేశ ప్రతి పౌరుడికి ఆదర్శంగా నిలవాలని కోరుచున్నానని సుధాకర్ బాబు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ ఖాద్రి పాషా, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎన్ని బజారన్న, మైనార్టీ డిపార్ట్మెంట్ జిల్లా అధ్యక్షులు షేక్ ఖాజా హుస్సేన్, డిసిసి మాజీ కార్యదర్శి బి సుబ్రహ్మణ్యం, నాగన్న, జమ్మన్న, మారెన్న మొదలగువారు పాల్గొన్నారు.



# పరిశ్రమల ఏర్పాటుకు సత్వర చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్.



అనంత పురం(విజయసారథి): జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు వచ్చే పారిశ్రామికవేత్తలను అన్ని రకాలుగా సంబంధిత శాఖల అధికారులు ప్రోత్సహించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ఆదేశించారు. పారిశ్రామికవేత్తలనుప్రోత్సహించి పరిశ్రమలు ఏర్పాటు చేసేలా మంచి వాతావరణం కలగజేయాలని తెలిపారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్,లో 62వ జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ (డిస్ట్రిక్ ఇండస్ట్రీస్ మరియు ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూజిల్లాలోపారిశ్రామిక రంగాన్ని పరిచే విధంగా పారిశ్రామికవేత్తలను ఆహ్వానించి వారికి సకాలంలో సింగల్ డెస్క్ పోర్టల్ ద్వారా అన్ని రకాల అనుమతులను అందజేసి పరిశ్రమలు నెలకొల్పేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అలాగే జిల్లాలో కొత్తగా ఏర్పాటు చేయుచున్న తిమ్మసముద్రం, ఉరిచింతాల, కుడేరుప్రాంతాలలోఎంఎస్ఎంఈ పారిశ్రామికవాడాలను త్వరితగతిన అభివృద్ధి చేయాలని ఏ పిఐఐసి జోనల్ మేనేజర్ ను ఆదేశించారు. పిఎంఈజిపి పథకం ద్వారా అర్హులైన వారి నుండి నాణ్యతగల పథకాలను ఎంపికచేయాలని పరిశ్రమల అధికారిని ఆదేశించారు. జిల్లాలో 2015-2020-23,2023 -27 పాలసీలో 17 యూనిట్లకు గాను పెట్టుబడి రాయితీ, విద్యుత్ రాయితీ, వడ్డీ రాయితీ, స్టాంప్ డ్యూటి రాయితీ లకు 93 లక్షల ః3 వేల 782 రూపాయల సబ్సిడి మంజూరుకు ఆమోదం తెలిపారు. సింగిల్ విండో పోర్టల్ లో పారిశ్రామికవేత్తలు దరఖాస్తుచేసుకున్నఅనుమతులను నిర్ణీత సమయంలో ఆమోదించాలనిఅధికారులను ఆదేశించారు. గత నెల ఆగష్టు నుండి ఇప్పటి వరకు 1586 దరఖాస్తులు రాగా వాటిలో 1547 కు ఆమోదం తెలిపారు. మిగిలిన 39 కి వెంటనే ఆమోదించాలనిఅధికారులను ఆదేశించారు. సాండప్ ఇండియా పథకం ద్వారా ఎస్సీ ఎస్టీ వర్గల వారికి విరివిగా రుణాలు మంజూరు చేపించాలని ఎల్ డి ఎం ను ఆదేశించారు. ఇటీవల ప్రారంభమైన రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ నందు స్టార్టప్ లకు కావలసిన మౌలికవసతులు కల్పించాలని ఆదేశించారు. రాయదుర్గం కి చెందిన పారిశ్రామికవేత్త కు స్థల సేకరణ చేయవలసినదిగా పరిశ్రమల అధికారి ని ఆదేశించారు.ఈసమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి శ్రీనివాస్ యాదవ్, అసిస్టెంట్ డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి, రవాణా శాఖ అధికారి వీర్రాజు, డి జడ్ ఎం దేవ కాంతమ్మ, ఎల్డీఎం నరేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ లక్ష్యాలను సాధించాలి

నంద్యాల(విజయసారథి):ఉపాధి హామీ పథకం కింద నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించేందుకు అధికారులు మరింత కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి ఉపాధి హామీ మరియు ఇళ్ల నిర్మాణాల ప్రగతిపై మండల స్థాయి అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఇటీవల నిర్వహించిన కలెక్టర్ల కాన్ఫరెన్స్లో ఇచ్చిన సూచనల ప్రకారం జిల్లా యావరేజ్ వేజ్ రేట్ తగ్గకుండా చూసుకోవాలని డ్వామా అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ పథకంలో పనులను సమయానికి పూర్తి చేసి, లక్ష్యాలను సాధించడమే కాకుండా అధిగమించేలా కృషి చేయాలని సూచించారు. లేబర్ బడ్జెట్ అమలు విషయంలో చాగలమర్రి, బేతంచర్ల, బనగానపల్లె, డోన్, ఆళ్లగడ్డ, నందికొట్కూరు, కోవెలకుంట్ల మండలాల్లో తక్కువ పురోగతి ఉన్నందున, సంబంధిత అధికారులు తక్షణమే లోపాలను సరిదిద్దుకొని ప్రగతి సాధించాలని కలెక్టర్ సూచించారు. గడువేముల, గోస్పాడు మండలాల్లో మంచి పురోగతి సాధించారని, సంబంధిత సిబ్బందిని ఆమె అభినందించారు. యావరేజ్ వేజ్ రేట్ విషయంలో కొత్తపల్లి, ఆళ్లగడ్డ, బేతంచర్ల మండలాలు మరింత కృషి చేయాల్సిన అవసరం ఉందని జిల్లా సగటు వేతన రేటు రూ.250/- కంటే తగ్గకుండా ఉండేలా కృషి చేయాలని ఆదేశించారు. క్యాటిల్ షెడ్ల నిర్మాణంలో సిరివెళ్ల, దొర్నిపాడు, ఉయ్యాలవాడ మండలాలు తక్కువ పురోగతి సాధించాయని, వెంటనే పనులు వేగవంతం చేయాలని సూచించారు. వ్యక్తిగత సోక్ పిట్స్ విషయంలో ఉయ్యాలవాడ, కొత్తపల్లి, కోవెలకుంట్ల, బేతంచర్ల, ఆళ్లగడ్డ, ఆత్మకూరు మండలాలు వెనుకబడ్డాయని, ప్రత్యేక డ్రైవ్ చేపట్టి ఈ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని డ్వామా ఎపిడిలను కలెక్టర్ ఆదేశించారు.ఇళ్ల నిర్మాణాల విషయంలో కూడా వేగం పెంచి పెండింగ్ లో వున్న 5300 గృహ నిర్మాణాలను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. 23,500 వ్యక్తిగత మరుగుదొడ్ల లక్ష్యానికి గాను 15,400 పూర్తి చేశారని మిగిలిన లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పి.యం జన్మన్ కింద మంజూరైన 560 గృహాలలో ఇప్పటివరకు 268 ఇళ్లు పూర్తి చేశారని నిర్మాణాలను వేగవంతం చేసి ప్రతి లబ్ధిదారుకు ఇళ్లు సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని, ఇందుకోసం ఫీల్డ్ స్థాయిలో సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.

## ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా




# పంట రుణాల మంజూరులో నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలి

అగ్రికల్చర్ఇన్ఫ్రాస్ట్రక్చర్ టర్మ్ లోన్లు ఇప్పించడంలో పురోగతి తీసుకొని రావాలి

ఎంఎస్ఎంఈ రుణాల మంజూరులో పురోగతి సాధించాలి

లైవ్ స్టాక్ లోన్లు ఎక్కువ మందికి ఇప్పించే విధంగా చర్యలు చేపట్టండి.

జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

కర్నూలు(విజయసారథి):పంట రుణాల మంజూరులో నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి బ్యాంక్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో బ్యాంకర్ లకు సంబంధించిన డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ కమిటీ, డిస్ట్రిక్ట్ లెవెల్ రివ్యూ కమిటీ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కర్నూలు జిల్లా ఇండస్ట్రియల్ హబ్ గా రూపాంతరం చెందే అవకాశం ఎక్కువగా ఉందన్నారు. ఎంఎస్ఎంఈ లను ఎక్కువగా ప్రోత్సహించడంలో భాగంగా రాష్ట్రంలోనే కర్నూలు జిల్లా మొదటి స్థానంలో ఉండే విధంగా ఎంఎస్ఎంఈ లోన్లు ఇప్పించడంలో పురోగతి తీసుకొని రావాలని కలెక్టర్ బ్యాంక్ అధికారులను ఆదేశించారు.అగ్రికల్చర్ఇన్ఫ్రాస్ట్రక్చర్ టర్మ్ లోన్లు ఇప్పించడంలో పురోగతి తక్కువగా ఉందని, అగ్రికల్చర్ఇన్ఫ్రాస్ట్రక్చర్ టర్మ్ లోన్లు కింద కోల్డ్ స్టోరేజ్, రూరల్ గోడౌన్ లాంటి ప్రతిపాదనలు ఏమైనా ఉంటే బ్యాంక్ అధికారులకు పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వ్యవసాయ అధికారిని ఆదేశించారు.ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ వారికి ఈ విషయాలను తెలియచేసి వారితో కోల్డ్ స్టోరేజ్, రూరల్ గోడౌన్ దరఖాస్తులు అగ్రికల్చర్ఇన్ఫ్రాస్ట్రక్చర్ టర్మ్ లోన్ల కింద చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వ్యవసాయ అధికారిని ఆదేశించారు.సిసిఆర్సి కార్డు దారులకు రుణాలు ఇవ్వడంలో శ్రద్ధ వహించాలని కలెక్టర్ బ్యాంక్ అధికారులను ఆదేశించారు.పశు సంవర్ధక శాఖ కి సంబంధించి లైవ్ స్టాక్ లోన్లు ఎక్కువ మందికి ఇప్పించే విధంగా చర్యలు తీసుకున్నట్లయితే జిడిపి, తలసరి ఆదాయం పెరిగే అవకాశం ఉంటుందన్నారు.టిడ్ కో గృహాలను కూడా అని రకాల మౌలిక సదుపాయాలతో అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.తల్లికి వందనం కి సంబంధించి తల్లుల ఖాతాలో జమ అయిన డబ్బులను బ్యాంకు వారు సంబంధిత లబ్ధిదారులకు గతంలో ఉన్న లోన్ కి సంబంధించి ఎటువంటి కటింగ్ లు చేయకూడదన్నారు.కేంద్ర ప్రభుత్వ పథకాలైన స్టాండ్ అప్ ఇండియాలో ప్రతి బ్యాంక్ బ్రాంచ్ వారు నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ సూచించారు. విద్యా రుణాల మంజూరు లో బ్యాంకర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.రూరల్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ శిక్షణ కేంద్రం ద్వారా స్వయం ఉపాధి కార్యక్రమాల్లో భాగంగా శిక్షణతో పాటు ఉపాధి కల్పన కు కూడా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. దీని గురించి పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలన్నారు.సమావేశంలో డిఆర్ఓ సి. వెంకట నారాయణమ్మ, కెనరా బ్యాంక్ రీజినల్ మేనేజర్ సుశాంత్ కుమార్, ఎల్డీఎం రామచంద్ర రావు, నాబార్డ్ డిడిఎమ్ సుబ్బారెడ్డి, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లీడ్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్ రామకృష్ణ, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ మేనేజర్ నరసింహారావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వరలక్ష్మి, డి ఆర్ డి ఏ పిడి రమణ రెడ్డి, ఎస్సీ ఎస్టీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ రాజామహేంద్రనాథ్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్

జీఎస్టీ తగ్గింపు ఫలాలు జిల్లాలో ప్రతి గడపగడపకు తెలియజేసేలా ప్రణాళికతో విస్తృత ప్రచారం చేయాలి

జీఎస్టీ 2.0 ప్రయోజనాలపై సెప్టెంబర్ 25 నుంచి అక్టోబర్ 19 వరకు నెలరోజుల పాటు ప్రచార కార్యక్రమాలు చేపట్టాలి.

జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్




తిరుపతి(విజయసారథి):జీఎస్టీ 2.0 తగ్గింపు ఫలాలు ప్రతి గడపగడపకు తెలియజేసేలా ప్రణాళికతో నెల రోజుల పాటు సెప్టెంబర్ 25 నుంచి అక్టోబర్ 19 వరకు జీఎస్టీ సెలబ్రేషన్స్ జరపాలని, విస్తృత ప్రచార, అవగాహన కార్యక్రమాలను చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు..శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోనీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జీఎస్టీ 2.0 ( సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ ) ప్రయోజనాలపై అవగాహన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్, డిఆర్ఓ నరసింహులు, ఎస్ డి సి లీగల్ సెల్ డిప్యూటీ కలెక్టర్ రోజ్మాండ్ , జీఎస్టీ 2.0 జిల్లా నోడల్ అధికారి మరియు అడిషనల్ కమిషనర్ నాగేంద్ర, డిప్యూటీ కమిషనర్ విజయలక్ష్మి, అసిస్టెంట్ కమిషనర్ల తో కలిసి మున్సిపల్ కమిషనర్ లు, ఆర్డీవోలు, తాసిల్దార్ లు, ఎంపీడీవోలు, సచివాలయ సిబ్బందితో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వము ఈనెల 22 నుండి చాలా వస్తువులపై జీఎస్టీ పన్ను 12 శాతం నుంచి ఐదు శాతం వరకు తగ్గించిందని, 5 స్లాబ్ నుంచి 2 స్లాబ్ కు తగ్గించిందని, ఈ తగ్గించిన ధరలు జిల్లాలోని ప్రతి గడపగడపకు చేరాలని తెలిపారు. అందుకు తగిన కార్యచరణ ప్రణాళికల అమలుపై దృష్టి పెట్టాలని అన్నారు. ఈ గణనీయ తగ్గింపు వలన ప్రజలందరికీ సేవింగ్స్ అవుతుందని తెలిపారు. ప్రజలు రోజువారి కొనే ఉత్పత్తుల పైన, ఖర్చుల లో ఎంత తగ్గింపు జరిగిందని దాని వలన వారు ఎంత లాభం పొందుతున్నారు అనే విషయాలపై ప్రయోజనాల గురించి ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు నెలరోజుల పాటు జిల్లా వ్యాప్తంగా గడపగడపకు ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించాలని తెలిపారు. తగ్గిన రేట్ల ప్రకారం వస్తు సేవల ధరలు ఆరోగ్యం మరియు విద్యా సేవలు రంగం, కిరాణా సామాగ్రి, పాలు, చపాతి, రోటీ, పన్నీరు, పాలు, వెన్న, తదితర ఉత్పత్తులు తగినట్లుగా తెలిపారు. తగ్గిన ధరలు గ్రామ మరియు మండల స్థాయిలో గల వినియోగదారులకు తెలిసేలా అన్ని ప్రభుత్వ విభాగాలతో సమన్వయం చేసుకొని విస్తృత ప్రచారం చేయాలని తెలిపారు. తగ్గిన ధరలపై జిల్లాలోని నియోజకవర్గ, మండల గ్రామస్థాయి వరకు నోడల్ ఆఫీసర్ నియమించి వారి ద్వారా సూపర్ జివిస్టి సూపర్ సేవింగ్స్ జిల్లా స్థాయి ప్రచారాన్ని నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అన్ని రకాల అవగాహన కార్యక్రమాలను సెప్టెంబర్ 25 నుంచి అక్టోబర్ 19 తేదీ వరకు వస్తు సేవలకు సంబంధించిన ప్రభుత్వ విభాగాల అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఈ నోడల్ కమిటీలు పనిచేస్తాయని తెలిపారు. కావున వారి శాఖలకు సంబంధించి క్షేత్రస్థాయి వరకూ ఈ కార్యక్రమాన్ని తీసుకువెళ్ళి విజయవంతంగా నిర్వహించేందుకు వీలుగా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిఎస్టి 2.0 వల్ల రాష్ట్రానికి 8 వేల కోట్ల రూ.లు నష్టం వాటిల్లుతున్నప్పటికీ ప్రజలకు ఆమేరకు లబ్ది చేకూరుతున్న నేపథ్యంలో ప్రభుత్వం దీనిని స్వాగతించడం జరిగిందని అన్నారు .జిఎస్టి 2.0 ద్వారా ఏవిధంగా లబ్ది కలుగుతుందనే దానిపై ప్రజలకు విస్తృతంగా తెలియజేసి వారిలో పూర్తి అవగాహన కల్పించేందుకు నెలరోజుల పాటు ఈ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించాలని అన్నారు. ఈ ప్రచార కార్యక్రమం పర్యవేక్షణ విజయవంతంగా నిర్వహణకు జిఎస్టి చాంపియన్స్ పేరిట జిల్లా స్థాయిలో జెసి నోడలు అధికారిగా జిల్లా జిఎస్టి చాంపియన్ గా, సంబంధిత శాఖల జిల్లా అధికారి వారి శాఖ జిఎస్టి చాంపియన్ గాను, అసెంబ్లీ నియోజవర్గ స్థాయిలో ప్రత్యేక అధికారి,మండల స్థాయిలో ఎంపిడిఏ,మున్సిపల్ కమిషనర్,గ్రామ వార్డు సచివాలయాల స్థాయిలో పంచాయితీ సెక్రటరీ, వార్డు అడ్మిన్ సెక్రటరీ జిఎస్టి చాంపియన్ గా ఉంటారని తెలిపారు. నెల రోజుల ప్రచార కార్యక్రమాలలో భాగంగా నాలుగు వారాలలో వివిధ ప్రసార మాధ్యమాలు, సోషల్ మీడియా, డిజిటల్ మీడియా ఫ్లాట్ ఫారం, ఇతర హోర్డింగ్ లు , ఔట్ డోర్ ద్వారా ప్రచారం కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జీఎస్టీ 2.0 జిల్లా నోడల్ అధికారి మరియు అడిషనల్ కమిషనర్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గింపుతో ప్రజలకు ఏ మేరకు ఆదా అవుతుందో ప్రతి కుటుంబానికి తెలియజేసేలా జిల్లాలో వివిధ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో నాలుగు వారాలలో ప్రతి వారం కూడా వివిధ రకాల అంశాలతో నెలరోజులపాటు గడపగడపకు ప్రచారాలు చేయడం జరుగుతుంది తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కెసి కెనాల్ లో కొట్టుకుపోయి ఇద్దరు విద్యార్థులు గల్లంతు

ఒక విద్యార్థి మరణించగా, మరో విద్యార్థి కోసం గాలింపు

మరణించిన విద్యార్థి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసిన జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

గల్లంతయిన విద్యార్థి కుటుంబం ధైర్యంగా ఉండాలని కోరిన కలెక్టర్

కర్నూలు(విజయసారథి):సెప్టెంబర్ 25 వతేదీ సాయంత్రం, కర్నూలులోని దేవనగర్లోని కెసి కెనాల్ వద్ద హృదయ విదారక విషాదం సంభవించింది. కర్నూలులోని ఎస్ఏపీ లోని సి ఆర్ మునిసిపల్ కార్పొరేషన్ హైస్కూల్ లో 7 వ తరగతి చదువుతున్న ఇద్దరు విద్యార్థులు దసరా సెలవుల్లో ఈత కొట్టడానికి కేసి కెనాల్ కు వెళ్లి, దురదృష్టవశాత్తూ, వారు నీటి ప్రవాహం ఉధృతం కావడం వల్ల కొట్టుకు పోయారు. వెంటనే గాలింపు చర్యలు ప్రారంభించగా ఒక విద్యార్థి మాస్టర్ అశోక్ మృతదేహాన్ని గుర్తించారు. పోస్ట్మార్టం కూడా పూర్తయింది ఎఫ్ఐఆర్ కూడా జారీ చేయబడింది. అతనికి ఇద్దరు అక్కలు మరియు ఒక అన్నయ్య ఉన్నారు. మరొక అబ్బాయి మాస్టర్ ప్రశాంత్ ఇంకా కనిపించడం లేదు. అతని మృతదేహం కోసం వెదుకుతున్నారు..అబ్బాయి తల్లిదండ్రులు ప్రశాంత్ కోసం ఆశతో ఎదురుచూస్తున్నారు. ఇద్దరు పిల్లలు రోజువారీ కూలీ కార్మికుల కుటుంబాలకు చెందినవారు, వారు ఇప్పటికే క్లిష్ట పరిస్థితులలో నివసిస్తున్నారు. ఈ సంఘటనతో రెండు కుటుంబాలు భరించలేని బాధ, దుఃఖం తో ఉన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి మరణించిన విద్యార్థి అశోక్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.గల్లంతయిన విద్యార్థి ప్రశాంత్ కుటుంబం ధైర్యంగా ఉండాలని కోరారు.ఈ సంఘటన చాలా దురదృష్టకరం అని కలెక్టర్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు.ఇలాంటి ప్రమాదాలు జరుగకుండా తమ పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని కలెక్టర్ తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.

PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT UTTEJITHA PRINTERS, H.No.801, BUDHAWARPETA, KURNOO 518001,A.P,
PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com